

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD,, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-1-2024 శనివారం సంపుటి : 29 సంచిక : 357, పేజీలు : 12 వెల : 6.50


జోడోయాత్రలో రాహుల్ డూప్: అసోం సిఎం

3లో

విజయ్ పొలిటికల్ ఎంట్రీ: త్వరలో కొత్త పార్టీ

# రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం

## సంక్షేమ లబ్దిదారులకు రూ.1.82లక్షల కోట్లు

### అమ్మఒడి ఖాతాల్లో రూ.19,617కోట్లు

### సామాజిక న్యాయానికి ప్రతీక అంబేద్కర్ విగ్రహం

### రూ.25లక్షలు వరకు ఆరోగ్యశ్రీ ఉచిత సేవలు

### గణతంత్ర వేడుకలో గవర్నర్ అబ్దుల్ నజీర్



శుక్రవారం విజయవాడలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక న్యాయం,సాధికారత, పారదర్శకత,అవినీతిలేని పాలన అందించే దిశలో జాతీయ స్థాయిలో ఏపీ ప్రభుత్వం గుర్తింపును పొందిందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉద్ఘాటించారు. మన సర్వ స్వతంత్రదేశంలో ఏపీ అత్యంత అభివృద్ధిని సాధించిందన్నారు. ప్రజలందరికి గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు,భిన్నత్వంలో ఏకత్వం మనదేశ ప్రత్యేకత న్నారు.ప్రజాస్వామ్య నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉండాల న్నారు. ఐకమత్యం రాష్ట్రం అభివృద్ధికోసం అంతా పనిచేయాలన్నారు. ఎదురైన అడ్డంకుల్ని అధిగమిస్తూ మన లక్ష్యాల్ని చేరుకోవాలన్నారు.గత కొన్నేళ్ళుగా రాష్ట్రం ఒడిదుడుకులను ఎదుర్కొంది. ఆ సమయంలో ధైర్యంగా నిలిచిన అందరికి అభినందనలున్నారు.అన్ని పరిస్థితులను అధిగమించి ఏపీ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తుందన్నారు. సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందన్నారు.కులమత ప్రాంతాలకు అతీతంగా రాజకీయ వివక్షతకు తావులేకుండా తమ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమం అందుతుందన్నారు.రాష్ట్రంలో కేవలం 46 నెలల వ్యవధిలో గ్రామీణ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చామని స్పష్టం చేసారు.గ్రామాలన్ని అభ్యున్నతి బాటలో నడుస్తున్నాయన్నారు.తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి సాధించిదన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో భారత 75వ గణతంత్ర ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వేడుకగా నిర్వహించింది.ఈ కార్యక్రమాలకు ముందస్తుగా హాజరైన సీఎం జగన్‌కు అధికార యంత్రాంగం ఘనస్వాగతం పలికింది.తరువాత రాజ్‌భవన్ నుంచి నేరుగా ఉత్సవ ప్రాంగణానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కెవి రాజేంద్రనాథ్,ఇతర ఉన్నతాధికారులు జిల్లా కలెక్టరు ఢిల్లీరావు, విజయవాడ పోలీసు కమిషనర్ కాంతి రాణా తాతా, ప్రోటో కాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యరెడ్డి పలువురు మంత్రులు,ఇతర ప్రముఖులతో కలిసి ఘన స్వాగతం పలికి గణతంత్ర ఉత్సవ వేదికపైకి తీసుకుని వచ్చారు. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్ని భారత జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి,డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆయనకు సహకారంగా నిలిచారు.ముఖ్యమంత్రి జగన్‌తో సహా జాతీయపతకానికి వందనం తెలిపారు.జాతీయ గీతాలాపన చేసారు.అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఉత్సవాలు జరిగే మైదానంలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన శకటాల ప్రదర్శన జరిగింది.పత్యేక పుష్పాలంకృత వాహనంలో గవర్నర్ ప్రత్యేక వాహనంలో పోలీసు పెరేడ్‌ను పరిశీలించారు. ఇండియన్ ఆర్మీ,.ఎన్‌సీసీ, తమిళనాడు స్పెషల్‌ఫోర్సు, గిరిజన,ఇండియన్ రెడ్‌క్రాస్ నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు.సీఎం జగన్, ఆయన సతీమణ గ్యాలరీలో ఉండి ఈ కార్యక్రమాలను తిలికించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో నవరత్నాలు ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికి అందుతున్నాయన్నారు.పేద,మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను

≫2



శుక్రవారం ఢిల్లీలో జరిగిన 75వ గణతంత్రవేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, ప్రధాని మోడీ

# కర్తవ్యపథ్‌లో గణతంత్ర వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్

**న్యూఢిల్లీ,జనవరి 26:** భారత రిపబ్లిక్ డే వేడుకలు శుక్రవారం దేశమంతా ఘనంగా జరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర ఉత్సవం అంబరాన్నంటింది. కర్తవ్యపథ్‌లో దేశ ప్రథమ మహిళ ద్రౌపదీ ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ వేడుకలో ఫ్రాన్స్అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు తదితరులు హాజరయ్యారు. ఈ ఉదయం జాతీయ వార్ మెమోరియల్‌ను ప్రధాని మోడీ సందర్శించడంతో ఈ వేడుకలు ప్రారంభ మయ్యాయి. ఆ తరువాత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ సంప్రదాయ బగ్గీలో వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత గణతంత్ర వేడుకల్లో రాష్ట్రపతి మళ్లీ ఈ బగ్గీని వినియోగించారు.ఈ తర్వాత శకటాల ప్రదర్శన ప్రారంభమైంది.పరేడ్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈసారి జాతీయ మహిళాశక్తితోపాటు ప్రజాస్వామిక విలువలు ప్రతిబింబేంచేలా వేడుకలు నిర్వహించారు.'అవాహన్'తో పరేడ్‌ను మొదలు పెట్టారు.ఇందులో 100 మంది మహిళలు భారతీయ సం గీతాన్ని వినిపించారు.అందులో సంప్రదాయ బ్యాండ్‌కుబదులు శంఖ, నాదస్వరం,నగారాతో ప్రదర్శన ఇచ్చారు.



## అనర్హత పిటిషన్లపై సమాధానం 29లోగా ఇవ్వాలి స్పీకర్ తమ్మినేని

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** అనర్హత పిటిషన్లపై సమాధానం ఇవ్వడానికి వైకాంగ్రెస్ బహిష్కృత ఎంఎల్ఏలు అడిగిన 30 రోజులు గడువు ఇచ్చేందుకు ఏపీ శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారాం నిరాకరించారు.ఈ నెల 29న వారు కచ్చితంగా విచారణకు రావాలని ఆదేశించారు.ఆ మేరకు ఆయన ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖరరెడ్డిలకు నోటీసులు జారీ చేసారు. ఇప్పటికే ఈ ఎంఎల్ఏలు తమకు న్యాయసూత్రాలను అనుసరించి నెల నుంచి రెండునెలల గడువు ఇవ్వాలని లేఖ రూపంగా కోరారు. తమకు పంపిన

≫2

# ప్రత్యేక హోదా ఇవ్వని పార్టీలకు మద్దతు వద్దు

### వైఎస్ఆర్‌కు జగన్‌కు ఎంతో తేడా

### ఎన్ని రాజధానులున్నాయో తెలియని దుస్థితి

### గణతంత్రవేడుకల ప్రసంగంలో షర్మిల



శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న వైఎస్ షర్మిల

**విజయవాడ,జనవరి 26,ప్రభాతవార్త ప్రతినిధి:** అన్ని వర్గాల వారి కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.ఆయన భారీ విగ్రహాలు పెడితే పేదల ఆకలి తీరదని చెప్పారు.విజయవాడలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జాతీయ పతకాన్ని ఆమె ఆవిష్కరించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైకాపా నేతలు చేస్తున్న విమర్శల పై స్పందించారు.కపట ప్రేమ చూపేవారికి తగిన బుద్ది చెప్పాలన్నారు.రాష్ట్రంలో దళితులపై దాడులు వంద శాతం పెరిగి పోయాయి. దారుణంగా చంపి డోర్ డెలివరీ చేసినవారిని పక్కన పెట్టుకుంటున్నారు.అంబేద్కర్ గురించి గొప్పగా చెప్పడం కాదు..ఆయన ఆశయాలను అమలు చేయాలి. కొందరు నియంతల్లా మారి రాజ్యంగాన్ని కాలరాస్తున్నారు.ఎస్సీ,ఎస్టీ నిధులు దారి మళ్లించి సొంత అవసరాలకు వాడారు.దళితులపై కపట ప్రేమ చూపేవారికి తగిన బుద్ది చెప్పాలి.ప్రాంతీయ పార్టీలు బడుగు, బలహీ నవర్గాలను సమానంగా చూడటం లేదు.75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏపీకి

≫2

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

### అంబేద్కర్ స్ఫూర్తితో మరింతముందుకు

### సిఎంవో వద్ద జరిగిన రిపబ్లిక్‌డే వేడుకల్లో సిఎం జగన్



**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు నడిపిస్తున్నట్లు వివరించారు. స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ ఆయన 206అడుగుల విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేసుకున్నామన్నారు.ఆయన రాష్ట్ర ప్రజలకు భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'ఎక్స్'(ట్విటరు) వేదికగాను,ప్రత్యేక సమాచార పత్రంలోను అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పేదవారికి సొంత ఇంటిని కల్పిస్తున్నామన్నారు.మహిళా సాధికారత,ప్రతి ఒక్కరికి విద్య,ఉద్యోగ,ఉపాధిని కల్పించేందుకు పథకాలను అమలు చేస్తున్నామన్నారు.,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం ప్రాణవాయువులాంటిదని మహాత్మాగాంధీ గాంధీజీ తెలిపారన్నారు.అది ముమ్మాటికి నిజమన్నారు. మన స్వేచ్ఛను,రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగం చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు.రాష్ట్ర విభజన గాయాలు మానాలన్నా,అలాంటి గాయాలు మరల తగలకూడదన్నా, రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు సమన్యాయం జరగాలన్నారు. అందుకే వికేంద్రకరణే సరైనదని నిర్ణయించామన్నారు. పరిపాలనా వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని రావడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.కచ్చితంగా ప్రభుత వ్ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను ఏర్పాటు చేస్తామన్నారు.అనుహ్యంగా గ్రామీణ ప్రాంత స్వరూపం మారుతుందనా న్నరు.ప్రజల అవసరతలకు అనుగుణంగా అన్ని సేవలు,సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. పరిపాలనా వ్యవస్థను ప్రజలవద్దకే తీసుకుని వెళ్ళామన్నారు. ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు.ప్రభుత్వ పథకాలు,అన్ని రకాల సంక్షేమ సేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్ళామన్నారు. అవినీతి లేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు.అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు. మూడున్నరేళ్లకు

≫2

# వచ్చే 17న జిఎస్ఎల్వి-ఎఫ్14 ప్రయోగం



శ్రీహరికోటలో మాట్లాడుతున్న షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్

### ఈ యేడాది మొత్తం షార్‌లో గగన్‌యాన్ పరిశోధనలు

### రెండేళ్లలో కులశేఖరపట్టణం నుంచి ఎస్ఎస్ఎల్వి ప్రయోగం

### శ్రీహరికోటలో మూడవ ప్రయోగ వేదికకు ముమ్మర ప్రయత్నాలు

### షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్

**శ్రీహరికోట (తడ), జనవరి 26 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఫిబ్రవరి 17న జిఎస్ఎల్వి-ఎఫ్14 రాకెట్‌ను ప్రయోగిస్తున్నట్లు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన షార్‌లోని స్పేస్ సెంట్రల్ స్కూలు ఆవరణలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి సిఐఎస్ఎఫ్ దళాలచే గౌరవ వందనం అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీహరికోటలో జరుగుతున్న వివిధ అంతరిక్ష కార్యక్రమాల గురించి వివరించారు. ఆ తర్వాత మీడియాతోను మాట్లాడారు. ఫిబ్రవరిలో జరిగే జిఎస్ఎల్వి-ఎఫ్14 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. షార్‌లోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఈ ప్రయోగం ఉంటుందన్నారు. ఈ ఏడాది కనీసం 10 రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించడం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ గతంలో ప్రకటించినట్లుగా 2024లో గగన్‌యాన్ నామ సంవత్సరంగా వివిధ పరీక్షలు, పరిశోధనలు విరివిగా చేస్తున్నామన్నారు. ప్రైవేటుస్టార్టప్‌లను ఎక్కువగా ఆహ్వానిస్తున్నామని, అందులో భాగంగా షార్ నుంచి అగ్నికుల్ ప్రయోగం త్వరంలోనే ఉంటుందన్నారు. స్కై రూట్ సంస్థ ఇప్పటికే తొలి ప్రైవేటు ప్రయోగాన్ని శ్రీహరికోట నుంచి జరిపి ఉందని, ఆ సంస్థ మరో రాకెట్‌ను కూడా ఇక్కడి

≫2

# వచ్చేది 'జనసేన-టిడిపి' ప్రభుత్వమే

### పొత్తుల్లో ఒక మాట అటుఇటైనా ముందుకు వెళ్తాం

### రాజోలు, రాజానగరం అసెంబ్లీ స్థానాల్లో జనసేన అభ్యర్థులు

### దళితులపై దాష్టికాల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టిన సిఎం జగన్

### రిపబ్లిక్ డే వేడుకల్లో పవన్



**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న రోజుల్లో ఎంతటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సరే., సార్వత్రిక ఎన్నికల తర్వాత జగన్ నడిపించే ఈ ప్రభుత్వం కనబడకూడదని, జగన్ విధానాలు, ధోరణి ప్రజల్ని ఇబ్బందిపెడుతున్నాయని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ అన్నారు. సిఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, శాంతిభద్రతలకు విఘాతం కల్గించారన్నారు. కనీసం విమర్శను కూడా స్వీకరించలేని వ్యక్తి అని అన్నారు. రిపబ్లిక్ వేడుక పురస్కరించుకుని రాజోలు, రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేనపార్టీ అభ్యర్థులను బరిలో నిలుపుతున్నట్టు ఆయన ప్రకటించారు. శుక్రవారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో రిపబ్లిక్ వేడకల్లో పవన్ కళ్యాణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జనసేన నాయకులు, కార్యకర్తలనుద్దేశించి పవన్ ఆసక్తికర ప్రసంగం చేశారు.. ప్రజాస్వామ్యంలో అభిప్రాయం చెప్పే హక్కు ప్రతిఒక్కరికీ ఉంటుందన్నారు. జగన్ ప్రభుత్వంలో మాట్లాడకూడదు అంటారన్నారు. తిట్లు భరించటం, విమర్శలను స్వీకరించగలగటం నాయకుడి లక్షణం అన్నారు.ఇది రాజరికం కాదని ప్రజాస్వామ్యమన్నారు. జగన్ స్వామం అసలే కాదన్నారు. దాష్టీకం మితిమీరితే ప్రజలు ఎదురుతిరుగుతారని వినాలి, భరించాలి అని అన్నారు. పద్ధతులను మార్చుకోమని ప్రజలు చెబితే విని మార్చుకోవాలన్నారు.

**దళితుడిని చంపి డోర్‌డెలివరీ చేసిన వారిని ఊరేగిస్తారు:** ఒక్క ప్రెస్‌మీట్ పెట్టలేని వ్యక్తి ఈ ముఖ్యమంత్రి అని అన్నారు. సగటు మహిళ ఒకరు సిఎంను కలవటానికి వస్తే.. నిరసనకారులతో కలిపి అరెరస్టు చేసి హత్యాయత్నం కేసు పెటేశారన్నారు. ఈ ప్రభుత్వంలో జరిగే దాష్టీకాలు ఎలా ఉంటాయంటే.ఒకవైపు అంబేద్కర్ విగ్రహం పెడతారని, మరోవైపు దళిత వ్యక్తి చంపి ఇంటికి ప్యాక్ చేసిన వ్యక్తిని ఊరేగిస్తారన్నారు. చేతలకి మాటలకు పొంతనే ఉండదన్నారు.ఈ ప్రభుత్వంలో దళితులకు సంబంధించిన 23 పథకాలను తీసేశారని అన్నారు. అంబేద్కర్ విగ్రమం పెట్టి దళితుల పథకాలు తీసేయటం వల్ల ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు.. డాక్టర్ సుధాకర్ కోవిడ్ సమయంలో మాస్కులు లేవని చెప్పినందుకు పిచ్చోడిని చేసి చంపేశారన్నారు. దేశంలోనే దళితులపై అత్యధిక దాడులు జరిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. మద్యపాన నిషేధాన్ని విధిస్తామని అధికారంలోకి వచ్చిన వ్యక్తి మద్యం వ్యాపారి అయిపోయారన్నారు.

**ప్రత్యేక పరిస్థితులు ఉంటాయి.. అర్థం చేసుకోవాలి:** నిన్న మండపేట నియోజకవర్గం నుంచి కొంతమంది నాయకులు వచ్చి తనను కలిశారని, పొత్తు ధర్మ పాటించకుండా చంద్రబాబు మండపేట అసెంబ్లీసీటును ప్రకటించేశారని బాధపడ్డారన్నార. వారి మాటలతో నేనుఏకీభవించి, ఇలా జరిగి ఉండకూడదని క్షమాపణలు చెప్పానన్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం, మూడు సార్లుసిఎంగా చేసిననాయకుడు చంద్రబాబు అని అన్నారు.

≫2

# బిజెపితో మళ్లీ నితీష్ టైఅప్

### 28న ముఖ్యమంత్రిగా ప్రమాణం

### బిజెపికి ఇద్దరు డిప్యూటీ సిఎంలు



**పాట్నా, జనవరి 26:** బీహార్‌లో రాజకీయాలు మళ్లీ మారాయి. హటాత్తుగా బిజెపినుంచి వైదొలిగిన బీహార్ సీఎం నితీష్‌కుమార్‌మళ్లీ బిజెపితో చేతులు కలిపి ఏడోసారి ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణంచేయనున్నారు. ఈసారి ఇద్దరు డిప్యూటి సిఎంలకు ఛాన్స్ ఇస్తున్నారు. జెడియు రాజకీయాల పరంగాచూస్తే చిరత్ర విచిత్రంగా మారుతున్నాయి. బిజెపి తనను అవమానిస్తోందంటూ, ముఖ్యమంత్రిగా కేవలం బొమ్మగానే ఉన్నట్లు భావించిన నితీష్ హటాత్తుగా ఆర్జెడితో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసారు. ఈసారి కూడా అలాగే ఎలాంటి ఓటింగ్ ఉండదు, ఎలాంటిఎన్నికలు ఉండవు నేరుగా ప్రమాణ స్వీకారంచేయడం మాత్రమేమిగిలి ఉంది. ఈపరిణామాలు ఇండియా కూటమికి భారీ షాక్‌నిచ్చాయి. అసలు కూటమి ఏర్పాటుకు మూల కారకుడు కూడా నితీష్‌కుమార్, ఆయనే స్వయంగా అందరు నాయకులతో కలిసి పర్యటనలుచేసి మంతనాలు జరిపారు. చివరకు ఇండియా కూటమి ఏర్పాటయి సీట్ల పంపకాలవద్దనే ఎవరికివారుగా వ్యవహరించారు. ఈలోపే హటాత్తుగా నితీష్‌కుమార్ నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఓవైపు బెంగాల్ దీదీ మమతా బెనర్జీ ఒంటరిగానే వెళతామని చెప్పింది. అలాగే పంజాబ్‌లో ఆప్‌కూడా అదే తీరును ప్రకటించింది. కానీ బీహార్‌లో నితీష్‌కుమార్ మాత్రం ఒక్కసారిగా రాజకీయాలనే తిప్పేసారు. ఆదివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ జెడియు సీఎంగా ప్రమాణం చేయించనున్నారు. అలాగే బిజెపికి ఈసారి ఇద్దరు డిపూనయటి ముఖ్యమంత్రులను కేటాయించారు. అసెంబ్లీ రద్దుకాకుండా, వచ్చే ఏడాది బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగుతున్నప్పటికీ హటాత్తుగా ఈపరిణామాలు ఎవ్వరికీ అంతుబట్టకుండా జరిగిపోయాయి.ఎంపి ఎమ్మెల్యేలు ఉభయులు సమావేశం అయి డీల్‌ను ముగించేసారు. నితీష్‌కుమార్ గవర్నర్ అర్లేకర్‌ను ఈ సాయంత్రమే కలుస్తారు. ఎట్‌హోం ప్రాతిపదికన గవర్నర్ అర్లేకర్ రాజ్‌భవన్‌లో

≫2

27-01Pg2exHMNWJQE:Layout 1 1/1/02 7:24 AM Page 1







శుక్రవారం గణతంత్ర వేడుకల్లో సాయుధ దళాల వందనం స్వీకరిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, చిత్రంలో సిఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, పెరేడ్‌ను తిలకిస్తున్న సిఎం జగన్ , అధికారులు

# రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం

నెరవేరుస్తున్నామన్నారు.డీబీటీ ద్వారా ఇప్పటి వరకు రూ.1.82లక్షల కోట్లుకు ప్రభుత్వం పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. రూ.3,177 కోట్ల వ్యయంతో నాలుగు ఫిషింగ్ హార ్బర్ల నిర్మాణం చేపట్టిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు. విద్యా,వైద్య, ఆరోగ్యం,వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31లక్షల మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేసామన్నారు. మొదటి విడుతలో1 5లక్షలకుపైగా ఇళ్ళు నిర్మించి ఇస్తామన్నారు.రెండో దశలో పేదలకు ఇళ్ళు అందించే కార్యక్రమాలు పూర్తి చేస్తామనా ్నరు.ప్రతి నెలా ఒకటో తేదినే అరు ్ళందరికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు.పేదలకు ఇళ్ళపథకంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ళ నిర్మాణం కోసం వెచ్చించామన్నారు,రూ.23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు.వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.లక్ష కోట్లకుపైగా 7కోట్ల మందికి పైగా అందించామర్నారు.విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.విద్యను భవిష్యత్తుకు పాస్‌పోర్టుగా ప్రభుత్వం భావిస్తోందన్నారు.ఇప్పటి వరకు రూ.34,619 కోట్లు వ్యయం చేసిందన్నారు.మనబడి నాడు,నేడు కింద కొత్తగా పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించామన్నారు.రాష్ట్రం పెట్టుబడిదారులకు,పర్యాటకులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా ఉండబోతుందన్నారు.భారత రాజ్యాంగకర్త డా.బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం విజయవాడ నగరం నడిబొడ్డున ఏర్పాటు చేశామన్నారు. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా సుమారు 46లక్షమందికిపైగా తల్లులకు ప్రయోజనం కలిగించామన్నారు. ఈ పథకం ద్వారా1వ తరగతి నుంచి ఇంటరు చదువుకునే విద్యార్థులున్న తల్లులకు ఏడాది రూ.15వేల చొప్పున రూ.19,617కోట్లు నేరుగా అమ ్మఒడి ఖాతాల్లో వేసామన్నారు. మనబడి.,నాడు,నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు,471 జూనియర్ కళాశాలలు,151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లువివరించారు.సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి,55607 అంగన్‌వాడీల అభివృద్ధికి మూడు విడుతల్లో రూ.17,805 కోట్లు కేటాయించామన్నారు. కొత్తగా 17వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇప్పటికి అయిదు వైద్యకళాశాలల్లో తరగతులు జరుగుతున్నాయన్నారు.వచ్చే విద్యా సంవత్సరం మరో అయిదు కళాశాలల్లో తరగతులు ఆరంభమవుతాయన్నారు. సంక్షేమం అందరికి అందాలన్న ఉద్దేశంతో గడప,గడపకు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.జగనన్న విద్యాకానుక ద్వారా విద్యారు ్ధలకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాకిట్‌ను ఇస్తున్నామన్నారు.రైతు భరోసా కార్యక్రమం కింద గతంలో ఎన్నడులేని రీతిలో రైతులకు ఏడాదికి రూ.13,500లు పెట్టుబడి సహాయంగా అందజేయడంతో పాటుగా,ఈ వసతిని కౌలు రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.జలయజ్ఞం కార్యక్రమంలో ద్వారా పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామన్నారు.7.2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామన్నారు.మూలలంక, మచిలీపట్టణం,రామయపట్టణం పోర్టుల నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానున్నదని తెలిపారు.స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంచలనాత్మక దిశ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.ఈ చట్టపరిధిలో చోటు చేసుకునే నేరాలను 21రోజుల లోపు విచారించి,దర్యాప్తు చేసి,శిక్షను విధించడం జరుగుతుందన్నారు.ఇక సామాజిక మాధ్యమాల్లో వచ్చే అశ్లీంశాలపైన కేసుల నమోదవుతాయన్నారు.బాలికలపై జరిగే నేరాల విషయంలోనో పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు.విభిన్నజాతులు,భాషలు సంస్కృతులు కలిగిన 1.3బిలియనుల మందిని ఐక్యంగా నిలిపిందన్నారు.పటిష్టమైన రాజ్యాంగం,తనదనుగుణంగా సార్వభౌమం ఏర్పడ్డాయన్నారు.ఇంతటి ఆదర్శనీయ ప్రజాస్వామిక దేశమైనందునే భారత్ ప్రపంచదేశాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు.ప్రతిమనిషి రాజ్యాంగం కల్పించిన పౌరవిధులను,హక్కులను,స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు.పాలనా,అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి ప్రభుత ్వం నిర్మాణాతక చర్యలు తీసుకుంటుందన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు.ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రా ష్ట్రం నిలుస్తోందన్నారు.వైఎస్సా ఆర్ నవశకం ద్వారా వలంటీర్లతో నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.దేశచరిత్రలోనే ఎక్కడా లేని విధంగా విద్యారంగ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత ్వం మాతృభాషకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.తెలుగుకు పాఠశాల విద్యలో గుణాత్మకంగా మంచి గుర్తింపును ఇస్తున్నట్లు తెలిపారు.ఆరోగ్య పరిరక్షణకు గ్రామ స్థాయిలో 10,032 వైఎస్సా ఆర్ క్లినిక్‌లు ఏర్పాటు చేసిందన్నారు.హైదారాబాద్,బెంగుళూరు, చెన్నయిలోని 138 ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ పథకాన్ని అందిస్తున్నామన్నారు,ప్యామిలీ డాక్టర్,జగనన్న ఆకోగ్యసురక్ష,ఆరోగ్యఆసరా కార్యక్రమాలతో అనుహ్యాఫలితాలను సాధించిందన్నారు. వ్యవసాయరంగంలో అనుహ్య అభివృద్ధి చేసామని,ధాన్యం కొనుగోళ్ళు చేపట్టామని తెలిపారు.భారీగా వైద్య ఆరోగ్య సిబ్బందిని నియమించమన్నారు.104,108 సంచార వాహనాలను అధికంగా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.పెన్షనుర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు.దాదాపు 66లక్షల మందికి పెన్షన్ కానుకను ఇస్తున్నామన్నారు.గణతంత్ర దినోత్స వాల్లో భాగంగా పలు రంగాల్లో ప్రతిభావంతులకు,ఉద్యోగులకు,పోలీసులకు,ఇతర శాఖ అధికారులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సత్కరించారు.ఈ ఉత్స వాల్లో శాసనమండలి స్పీకరు మోసేరాజు,శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ పాల్గొన్నారు,రిపబ్లిక్ దినోత్స వాల సందర్భంగా ప్రదర్శించిన శకటాల్లో పాఠశాల విద్యాశాఖ, వైద్యఆరోగ్యశాఖ(ఆరోగ్యశ్రీ) సచివాలయశాఖ శకటాలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి,ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అజయ్‌జైన్, వైశ్రీలక్ష్మి, ప్రవీణ్ ప్రకాశ్‌లు ఈ బహుమతులు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

పైగా పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.ఏడాది తిరుగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు.బ్రిటిష్ సామ్రాజ్య వాద శక్తులకు వ్యతిరేకంగా భారతదేశం చేసిన అద్భుతమైన పోరాటంలో నాయకత్వం వహిం చిన మన పూర్వీకులు,నాయకులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్మరించు కోవాల్సి న అవసరం ఉందన్నారు.దేశాన్ని ఏడు దశాబ్దాల కుపైగా ప్రగతిపథంలో ముందుకు నడిపే దిశలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉపకరిస్తోం దన్నారు.ఇప్పటికి రాజ్యాంగం మనకు మార్గ నిర్దేశనం చేస్తుందన్నారు.పేదరికం లేని ఒక వ్యవస్థను నిర్మించే క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.పేదలకు నాణ్యమైన ఆహారంతో పాటు వారికి మంచి ఆర్థిక చేయూతతో పాటుగా సొంత ఇంటి సదుపాయాన్ని కల్పిస్తోందన్నారు.పేదల విద్యార్థులకు అత్యున్నత విద్యను అందిస్తోం దన్నారు.వైద్యరంగంలో వినూత ్న మార్పులు చేస్తోందన్నారు.పేదవారికి ఖరీదైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ఆరోగ్యశ్రీ సేవలను విస్తరించిం దన్నారు.ఆరోగ్యఆసరా ద్వారా దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు అండగా నిలుస్తోందన్నారు.గ్రామ సచివాలయాల్లో 560లకుపైగా కీలక సేవలు అందుతున్నాయన్నారు.ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యోగులను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి 50 ఇళ్ళకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు.ప్రతి చివరి లబ్ధిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్ధిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు.తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిసు ్తన్నామన్నారు.అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు.ఎన్నికల ప్రణాళిక(మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు.మేనిఫెస్టో ్‌ను తాము బైబిల్,ఖురాన్,గీతగా గౌరవిస్తామన్నారు. కరోనా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామ వాలంటీర్లు.ఆశా వర్కర్లు,ఎఎన్ఎంలు కృషి అపూర్వమన్నారు.ఆరోగ్యశ్రీ నెట్ వర్కు ఆస్పత్రులకు గత ప్రభుత్వం చెల్లించాల్సి బకాయిలన్నింటిని చెల్లించామన్నారు.సేవలను విస్తృతం చేసామన్నారు.రూ.1000నుంచి ఆరోగ్యశ్రీ సేవలు వర్తించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.పొరుగు రాష్ట్రాల ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ సేవలను రూ.25లక్షల వరకు అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. జగనన్నఆరోగ్య సురక్ష మంచి ఫలితాలను సాధిస్తున్నాయన్నారు.ఒక అడుగు ముందుకు వేసి,దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య ఆసరా కార్యక్రమం ద్వారా ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా చికిత్స పొంది ఇళ్ళకు వెళ్ళిన రోగులకు రూ.అయిదువేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. దీర్ఘకాలిక రోగులకు రూ.10వేలు ఇస్తున్నామన్నారు.దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పద్మ పురస్కారాలను అందుకున్న రాష్ట్రంలో వివిధరంగాల్లో నిష్ణాతులైన వారికి సీఎం జగన్ అభినందనలు తెలిపారు.విజయవాడలో జరిగిన గణతంత్ర దినోత్స వాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాల్గొన్న సందర్భంలో రాష్ట్రాభివృద్ధిని వివరించే ప్రత్యేక శకటాలను తిలకించారు.ఉత్స వాలు ఆద్యంతం ఆయన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకుంటున్న అధికారులను అభినందించారు.

# ప్రత్యేక హోదా ఇవ్వని పార్టీలకు మద్దతు వద్దు

ప్రత్యేకహోదా ఇవ ్వని పార్టీలకు మద్దతు తెలపబోమని ప్రజలు ప్రమాణం చేయాలి.ఎవరూ కితాబు ఇవ్వకపోతే నా విలువ ఎక్కువ కాదు..తక్కువా కాదు.నేను వైఎస్ఆర్ కుమార్తెను అయినప్పుడు వైఎస్ షర్మిల కాకుండా ఎలా ఉంటాను.నా కుమారుడికి వైఎస్ షర్మిల కాకుండా ఎలా ఉంటాను.నాకుమారుడికి వైఎస్ రాజా రెడ్డి అను పేరు పెట్టుకున్నా నాకు చాలా దగ్గర మనిషి కొండా రాఘవరెడ్డి కూడా నేను అడిగి పాదయాత్ర చేశానని మాట్లాడారు.మీ ఆరోపణలు నిజం కాదని నేను ప్రమాణం చేయగలను.మీరు చేయగలరా..అక్రమంగా సంపాదించు కోవడానికి నాభర్తతో జగన్ వద్దకు వెళ్లానని అభాండాలు వేస్తున్నారు.ఇవాళ్టి వరకూ ఏదీ ఆశించి నా అన్న వద్దకు వెళ్లలేదు.దానికి సాక్ష్యం మా అమ్మే.మీకు దమ్ముంటే మా అమ్మను అడగండి అని షర్మిల వ్యాఖ్యానించారు.వైఎస్సా ర్ కి జగన్ కి ఆకాశం, భూమికి ఉన్నత తేడా ఉంది.వైఎస్సా ర్ హయాంలో రైతు రారాజు ఎన్నో పథకాలు పెట్టాడు.ఇప్పుడు జగన్ అన్న హయాంలో వ్యవసాయం అంటే దండుగ.పంట వేసుకోవడం దండుగ అన్నట్లు తయారయ్యింది.ప్రభుత్వం ఉచితంగా చదివిస్తుంది అని వైఎస్సా ర్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం పెట్టారు.ఇపునపడు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం పత్తాకు లేదు. ఆంధ్రలో 19 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ఉద్యోగాలు లేక రోడ్లపై తిరుగుతున్నారు. ఇక ప్రత్యేక హోదాపై బాబు, జగన్ అన్న మాట్లాడింది లేదు.బీజేపి తో దోస్తీ కోసం బాబు, జగన్ అన్న ఆంధ్ర రాష్ట్ర ప్రజలను తాకట్టుపెట్టారు. హోదా గురించి రాగం పాడి, నిరాహార దీక్షలు చేసినా వాళ్ళు బీజేపీ కి బానిసగా మారారు.25 మంది ఎంపీలు ఇస్తే హోదా తెస్తా అన్నారు. నిజమే అనుకొని అధికారం ఇస్తే ఒక్కరోజు హోదా పై మాట్లాడింది లేదు.హోదా కాదు కదా కనీసం ప్రత్యేక ప్యాకేజీ కూడా లేదు. ఒకరు ఒక రాజధాని, మరొకరు మూడు రాజధానులు. ఇప్పుడు మనకు ఎన్ని రాజధానులు ఉన్నాయో అర్థం కాని పరిస్థితి .పోలవరం లేదు హోదా లేదు రాజధాని లేదు ఉన్న వన్నీ అప్పులు కనీసం విజయవాడ కో విశాఖ కో మెట్రో రైల్ కూడా లేదు ఇక్కడ 25 మంది ఎంపీలు ఉన్నారు. ఈ 5 ఏళ్లలో రాష్ట్రానికి ఏం సాధించారు అంటే గుండు సున్నా.స్వలాభం కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు. బీజేపీ కి బి టీమ్ లా మారారు ఒక్క సీట్ లేని బీజేపీ రాష్ట్రాన్ని శాసిస్తుంది.వీళ్ళు బానిసలు కాదు కట్టు బానిసలు. వీళ్ళు బానిసలు అయ్యింది చాలక రాష్ట్ర ప్రజలను బానిసలు చేయాలని చూస్తున్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే వీళ్ళతో కాదు.రాష్ట్రంలో కేంద్రం కాంగ్రెస్ అధికారంలో వస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది.పోలవరం పూర్తి చేయాలి అంటే కాంగ్రెస్ రావాలి హోదా కోసం ఇప్పటికే రాహుల్ గాంధీ తొలి సంతకం హామీ ఇచ్చారు.కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అని ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్దాం.పులి కడుపున పులే పుడుతుంది. నేను వైఎస్సా ర్ రక్తం, ఎవరు అవునన్నా, కాదన్నా నేను వైఎస్ షర్మిలా రెడ్డి, వైఎస్సా ర్‌ను అభిమానించే వాళ్ళు ఆయన ఆశయాలను కూడా కాపాడాలి. విమర్శ చేయడం నా ఉద్దేశ్యం కాదు. వైఎస్సా ర్ పాలనకు, జగన్ అన్న గారి పాలనకు చాలా వ్యత్యాసం ఉంది. వైఎస్సా ర్ జలయజ్ఞం పై ఎంతో దృష్టి పెట్టారు. వైఎస్సా ర్ కాలంలో బడ్జెట్‌లో దాదాపు 15 శాతం నిధులు కేటాయించారు. అందుకే ఆనాడు ప్రాజెక్ట్ లు నిజ రూపం దాల్చాయి వైఎస్సా ర్ హయాంలో పోలవరం పనులు 32 శాతం పనులు పూరినత చేశారు.రైట్ కెనాల్ మొత్తం పూర్తి చేశారు. 5 వేలకోట్లు ఖర్చు చేశారు.వైఎస్సా ర్ మరణం తర్వాత ప్రాజెక్ట్ పక్కన పడింది. చంద్రబాబు వచ్చినా జగన్ అన్న గారు వచ్చినా ప్రాజెక్ట్ ముందుకు కదలలేదు .వైఎస్సా ర్ 17శాతం నిధులు కేటాయిస్తే జగన్ అన్న గారు కేవలం 2.5శాతం ఖర్చు పెట్టారు. వైఎస్సా ర్ పాలనకు, జగన్ అన్న పాలనకు పొంతనా లేదు. పోలికా లేదు కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఏపీయస్‌యస్ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డిఈ ఘుసమావేశంలో పాల్గొన్న పార్టీ సీనియర్ నేతలు, గిడుగు రుద్ర రాజు, పల్లం రాజు, కొప్పుల రాజు, ఆళ్ళ రామకృష్ణారెడ్డి, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# వచ్చేది 'జనసేన-టిడిపి' ప్రభుత్వమే

ఆయనకు ప్రత్యేక పరిస్థితులు ఉండి ఉంటాయన్నారు. గటుక్కున ఒక మాట అనేలా చేస్తుందన్నారు. అది మనం అర్థం చేసుకోవాలన్నారు.. అయితే క్షేత్రస్థాయి పరిస్థిఉతలు ఉండి ఉంటాయన్నారు.. మొన్నటికి మొన్న లోకేష్ మా నాన్నగారే సిఎం అని మాట్లాడారని, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకుని నేను పెద్ద మనసుతో స్పందించలేదన్నారు. వాళ్ల పొత్తు ధర్మం మర్చిపోయి మాట్లాడుతున్నారు.. మీరుకూడ మాట్లాడొచ్చు కదా.. అని కొంతమంది మాట్లాడుతున్నారని, పొత్తును ఇబ్బందికి గురిచేసేలా మాట్లాడటం చాలా తేలిక అని.. నిలబెట్టటం చాలా కష్టం అని అన్నారు.

**జగన్ సొంత చెల్లినే వదల్లేదు:** జనసే ఎందుకు సింగిల్‌గా వెళ్లకూడదు అన్న ప్రశ్న కొంతమంది నుంచి తలెత్తిందని, మనం బలాన్ని ఇచ్చేవాళ్లమవుతున్నాం.. తీసుకునేవాళ్లు అవటం లేదని, 53 స్థానాలు తీసుకోవాలి.,70 స్థానాలు తీసుకోవాలని కొంత మంది చెప్పారన్నారు.. ఇవాళ నాకు సలహాలు చెప్పేవారు 2019 సార్వత్రి ఎనినకల్లో 153 స్థానాల్లో జనసేన అభ్యర్థులను బరిలో నిలిపితే కనీసం 30-40 స్థానాల్లో గెలిపించలేకపోయారన్నారు. కనీసం నన్ను కూడ గెలిపించలేకపోయారన్నారు. ఆ రోజు గెలిపించి ఉంటే ఈరోజు మాట్లాడటానికి సంపూర్ణంగా హక్కు ఉండేదన్నారు.. మనం ఒంటరిగా వెళ్తే కచ్చితంగా కొన్ని సీట్లు సాధిస్తామని, ప్రభుత్వంలో అడుగుపెడతామో లేదో తెలియదు.. జగన్ అనే వ్యక్తి సొంత చెల్లినే వదలని వారని, మనల్ని ఎలా వదులుతారని అనాననరు. ఈ సందర్భంగా వైకాపా నాయకులకు కూడ నా సలహా ఇస్తున్నానని, ఊరంతా శత్రువుల్ని పెట్టుకున్న నాయకుడి వెంట మీరు నడుస్తున్నారని, వైకాపా నాయకులు జాగ్రత్త పడాలన్నారు. రేపుమీకు కష్టం వసేనత మళ్లీ పవన్‌కళ్యాణ్ దగ్గరకేరావాలని గుర్తుపెట్టుకోండి అని అన్నారు. కక్షపూరితంగా ఉంటే సమాజం విడిపోతుదని, అందుకే నన్ను తిట్టినా భరించి ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రజలు బాగుండాలని, కక్షలు పెట్టుకుంటే విధ్వంసం తప్ప నిర్మాణం ఉండదన్న ఉద్దేశ్యంతోనే అన్నింటినీ భరిస్తానని అన్నారు.

**రాష్ట్ర భవిష్యత్తే ఇరు పార్టీల ఉమ్మడి కార్యాచరణ:**

టిడిపితో పొత్తు విషయానికొస్తే ఒక్క మాట ఎక్కువ , తక్కువ ఉండవచ్చన్నారు. పైస్థాయి నాయకులు మాట్లాడే మాటల వల్ల కిందిస్థాయిలో కొంచెం ఇబ్బందికర పరిస్థితులు ఉండొచ్చన్నారు.. పొత్తులో కొన్ని ఆటుపోట్లు తప్పవన్నారు. భరించాలని అన్నారు. మనందరికీ కావాల్సి ంది ప్రజా సంక్షేమం అన్నారు. ప్రజలకు ఎలాంటి భవిషనయత్ చూపాలన్నదే ఉమ్మడి కార్యాచరణగా ఉంటుందన్నారు.. ఉమ్మడి రాజకీయ కార్యాచర;ణలో స్థానిక సంస్థల నుంచి కార్పొరేషన్ల వరకు జనసేన మూడో వంతఉ సీట్లు తీసుకుంటుందన్నారు.. కనీసం మూడోవంతు మనం వార్డు మెంబర్లుగా ఉండాలనానరు. అన్నింటినీ ముందుకు తీసుకువెళ్తామన్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో వారు రెండు సీట్లు ప్రకటించారు. రిపబ్లిక్ డే రోజున ప్రత్యేక పరిస్థితుల్లో నేను కూడా రెండు సీట్లు ప్రకటిస్తున్నానని అన్నారు. రిపబ్లిక్ డే రోజు 'ఆర్' బాగుంది అన్పించిందని, అందుకే రాజోలు, రాజానగరం సీట్లు నేను ప్రకటిస్తున్నానని పవన్ కరతాళ ధ్వనుల మధ్య అన్నారు.. జనసేన-టిడిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్ ఇస్తాయని నమ్ముతున్నానని, ఈ పర్యాయం నన్ను నమ్మండి.. వ్యూహం నాకు వదిలేయండి అని పేర్కొన్నారు.

# వచ్చే 17న జిఎస్ఎల్‌వి-ఎఫ్14 ప్రయోగం

నుంచి ప్రయోగిస్తోందన్నారు. షార్‌లో వివిధ అంతరిక్ష పరిశోధన కేంద్రాలు ఏర్పాటవుతున్నాయని, దీనిద్వారా ఈ ప్రాంతం అభివృద్ధితో పాటు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతున్నట్లు చెప్పారు.

**రెండేళ్లలో కులశేఖరపట్టణం నుంచి..** శ్రీహరికోటకు ప్రత్యామ్నాయంగా భావిస్తున్న తమిళనాడుకు చెందిన కులశేఖర పట్టణంలో మరో రాకెట్ ప్రయోగ వేదికను రెండేళ్లకు అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు షార్ డైరెక్టర్ రాజరాజన్ చెప్పారు. అక్కడి నుంచి స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మొదటిగా ప్రయోగిస్తామన్నారు. ఇప్పటికే ప్రయోగ వేదిక పనులు జరుగుతున్నట్లు ఆయన చెబుతూ భవిష్యత్‌లో కేవలం ఎస్ఎస్ఎల్‌వి వంటి చిన్నతరహా రాకెట్లు మాత్రమే కాకుండా భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలను కూడా కులశేఖరపట్టణం నుంచి ప్రయోగిస్తామని తేల్చారు. శ్రీహరికోటలోను ఎక్కువ రాకెట్ ప్రయోగాలు జరపడానికి మూడవ ప్రయోగ వేదికను సిద్ధం చేస్తున్నామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే స్థల సేకరణ పూర్తయిందని ఆయన అన్నారు. చంద్రయాన్-4 ఉపగ్రహాన్ని కూడా ఇస్రో షార్ నుంచి ప్రయోగించనుందని రాజరాజన్ చెప్పారు. అయితే బెంగళూరు శాటిలైట్ సెంటర్‌లో ఈ ఉపగ్రహ తయారీపూర్తయిన తర్వాత ప్రయోగ సమయం నిర్ధారణ అవుతుందన్నారు. గగన్‌యాన్‌కు సంబంధించి క్రూ మాడ్యూల్ తరహా ప్రయోగాలు, టెస్ట్ వెహికల్ ప్రయోగాలు శ్రీహరికోట నుంచి ముందస్తుగా జరిపి మానవ రహిత ప్రయోగం విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత మానవ సహిత గగన్‌యాన్ ఉంటుందని చెప్పారు.ఈలోగానే అంతరిక్షంలో ఇస్రోకు సంబంధించిన స్పేస్ స్టేషన్ ఏర్పాటు వంటివి పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్ఐ గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణ తదితరులు ఉన్నారు.

# బిజెపితో మళ్లీ నితీష్ టైఅప్

తేనీటి విందును ఏర్పాటుచేస్తారు. ఈపరిణామాల్లో కీలక మిత్రపక్షం అయిన ఆర్జేడినుంచి ఏ ఒక్కరు కూడా నితీష్‌కుమార్‌తో లేరు. ఈనెల 28వ తేదీ జనతాదళ్‌యునైటెడ్ బాస్ నితీష్‌కుమార్ తన అన్ని కార్యనరకమాలను రద్దుచేసుకున్నారు. 2022లో బిజెపినుంచి ఆర్జేడికి వెళ్లడంద్వారా ఆయనకు పల్టూ కుమార్ అన్న నిక్‌నేమ్‌కూడాపెట్టారు. 2017నాటి విధేయతకు చెక్‌పెట్టి ఆర్జేడితో చేతులు కలిపి 2022లో ముఖ్యమంత్రిగా వచ్చారు. అందరూ అనుకున్నట్లుగానే మళ్లీ ఎన్డీయేలోకి నితీష్‌కుమార్ వచ్చేస్తారన్నది నిజమయింది. ఇపుడు అసెంబ్లీ స్పీకర్‌ను నామినేట్‌చేయడం, కేబినెట్ పునర్వ్యవస్థీకరణ, ప్రతి నలుగురు ఎమ్మెల్యేల్లో ఒకరికి మంత్రిపదవి వారిలో కొందరు బిజెపి ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని నిర్ణయించారు. నితీష్‌కుమార్‌రాకపై బిజెపి వర్గీయులు నితీష్ ఘర్‌వాపసీ అని సంభోదిస్తున్నారు. అలాగే లోక్‌సభ స్థానాల్లో తగ్గింపు లేకుండాచూస్తారు. 2019 లో పార్టీ 17 స్థానాల్లో పోటీ చేసి 16స్థానాలు గెలిచింది. ఈసారి 12నుంచి 15 స్థానాలే ఇస్తారని అంచనా. మిగిలినస్థానాల్లో ఎన్డీయే మిత్రపక్షాలకు స్థానం కల్పిస్తారు. ఇటీవలే గత ప్రభుత్వంలోని మాజీ డిప్యూటీ సిఎం సుశీల్‌కుమార్ మోడీ ఇప్పటికీ తలుపులు మూసుకోలేదన్న వ్యాఖ్యలు నేటి పరిణామాలకు సంకేతాలిచ్చాయి. సాధ్యాసాధ్యాలకు రాజకీయాలు ఒకక్రీడలు వంటవిని ఏదైనా జరగవచ్చని మోడీ అన్నారు. గడచిని 11 ఏళ్లలో నితీష్‌కుమార్ బిజెపితో తిరిగి సమన్వయం చేసుకోవడం వెనుక ఆయన పార్టీ పరంగా విఫలం కావడమేనని తెలుస్తోంది. బిజెపికి సానుకూలంగా ఇపుడు రాష్ట్రాన్ని మారుస్తున్నారని ఇండియా మిత్రులు చేస్తున్న వ్యాఖ్యలకు నితీష్ ధోరణులు బలాన్ని చేకూర్చాయి. మాజీ సిఎం జితన్‌రామ్ మాంఝీ ఆయన పార్టీ హిందూస్థాన్ ఆవామ్ మోర్చా జెడియు మిత్రపక్షమే. ఇపుడు రాష్ట్రప్రభుత్వంలో భాగం అవుతోంది. అధ్యక్షుడు మాంఝి మాట్లాడుతూ ఇండియా కూటమినుంచి నితీష్ వచ్చేస్తారని తానెప్పుడో చెప్పానని ప్రకటించారు. ఈ ఆకస్మిక టైఅప్‌పై ఆర్జేడి అధినేత డిప్యూటి సిఎం తేజస్వియాదవ్‌మాట్లాడుతూ బిజెపి భయాందోళనలు తెలుస్తున్నాయని అన్నారు. దీనికితోడు ఇటీవలికాలంలో జెడియు ఎమ్మెల్యేల్లో అత్యధికభాగం తరచూ తేజస్విని కలుస్తుండటంపై నితీష్‌కు భయం పట్టుకుందని ఆర్జేడీ వర్గాలుచెపతున్నాయి. అందువల్లనే అధ్యక్షుడిని హఠాత్తుగా తొలగించి తానే అధ్యక్షుడుగా ప్రకటించుకున్నారని, ఇపుడు అధికార మార్పిడి కూడా ఇందులోభాగమేనని ఆర్జేడి సీనియర్లు వాదిస్తున్నారు. ఇప్పటికే నితీష్‌కుమార్‌పై జెడియునేతలు సంజయ్‌ఝా, అశోక్‌చౌదరిలు బిజెపితో టైఅప్ చేసుకోవాలని ఒత్తిడి పెంచారు. జూనియర్ హోంమంత్రి నిత్యానంద్ రాయ్‌కూడా మాంఝితో సంప్రదింపులు జరిపి ఆయన్ను సర్దుబాటుచేసారు. అయితే ఇండియా కూటమిలోని నాయకులు మాత్రం ఇప్పటికీ నితీష్‌పట్ల ఆశావహధృక్పథంతోనే ఉన్నారు. నితీష్ కూటమిలో భాగస్వామిగానే ఉంటారని బిజెపిని బయటకు పంపించేయాలని చెప్పిన ఆయనపై మాకు నమ్మకం ఉందని ప్రకటించారు. ఆర్జేడి ప్రతినిధి శక్తియాదవ్‌మాట్లాడుతూ ఈ టైఅప్ బిజెపి భయాన్ని తెలియచేస్తోందని చెప్పారు. ముందు రాహుల్‌చేపట్టిన జోడోయ ఆత్రలో పాల్గొనేది లేనిదీ కూడా స్పష్టంచేయలేదు. ఈ ఆకస్మికపరిణామాలకు ముఖ్యకారణం ఆర్జేడీతో వచ్చిన భేదాలేనని తెలుస్తోంది. లాలూ యాదవ్‌కుమార్తె రోహిణి ఆచార్య సోషల్‌మీడియా పోస్టులు, ఇండియా కూటమితో తెగతెంపులుచేసుకోవాలనుకకుంటున్నట్లు వచ్చిన ప్రచారం, పైగా నితీష్‌పేరును గవర్నర్; పిఎం అభ్యర్థిగా కూడా నరపకటించకపోవడం వంటి అంశాలే నితీష్‌కుమార్ అధికార మార్పిడికి దారితీసాయని చెపుతున్నారు.



తేనీటి విందులో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్,సీఎం జగన్, చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాగూర్

# రాజ్‌భవన్‌లో తేనీటి విందునిచ్చిన గవర్నర్

**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏపీ గవర ్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సీఎం జగన్‌తో సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు అల్పాహార,తేనీటి విందును ఇచ్చారు.శుక్రవారం సాయంత్రం రాజభవన్‌లో ఎట్‌హోమ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజయ్యారు.సతీమణి భారతీరెడ్డితో కలిసి వచ ్చిన సీఎం దంపతులకు గవర్నం జస్టిస్ అబ్దుల్ నజీర్ దంపతులు సాధారంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్,మంత్రి,జోగిరమేష్,,మంత్రి రోజా ,ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎంపీ కేశినేని నాని,ఎంఎల్‌ఏలు మల్లాది విష్ణు మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, సమాచారశాఖ జాయింట్ డైరెక్టర్ కస్తూరి బాయ్,డీడీ స్వర్ణలత,ప్రెస్ అకాడమీ కార్యదర్శి తిలక్,తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి,అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయ బాబు.రాష్ట్ర జాతీయ మీడియా సలహాదారులు దేవులపల్లి అమర్,హైకోర్టు న్యాయమూర్తులు,వివిధ హోదాల పోలీసు అధికారులు పలువురు అధికార,అనాధికార ప్రతినిధులు, క్రీడాకారులు ం.ఈ కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి .సీఎం జగన్ దంపతులను,చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్‌లతో కొద్ది సేపు ముచ్చటించారు.

# అనర్హత పిటిషన్లపై సమాధానం 29లోగా ఇవ్వాలి: స్పీకర్ తమ్మినేని

నోటీసుతో జత పర్చిన న్యూస్ క్లిపింగ్స్‌లు నిజమైనవో,మార్ఫింగ్ చేసినవో నిర్ధారించుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. 30 రోజుల సమయం కుదరదని స్పీకరు స్పష్టం చేసారు.

నోటీసులతో పాటు పేపర్,మీడియా క్లిప్పింగ్‌లను ఎమ్మెల్యేల వాట్సా ప్ కు పంపామని స్పీకరు కార్యాలయం తెలిపింది. మొత్తం టీడీపీ, జనసేన ఎంఎంఎల్‌తో కలిపి 9 మందికి స్పీకరు అనర్హత పిటిషన్లపై విచారణకు రావాలని ఆదేశించారు.అయితే పై నలుగురు రోజు లు గడువు కోరగా స్పీకరు అంగీకరించలేదు.

## వారం - వర్జ్యం

తేది : 27-01-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
విదియ రా.3.37, ఆశ్లేష మ.1.00
వ.రా.2.26-4.13
దు.ఉ.6.49-8.22, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.40-8.25
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు చేస్తారు.

**వృషభం :** వాక్చాతుర్యంతో ఎన్నో పనులను సానుకూల పరచుకుంటారు. దైవదర్శనం.

**మిథునం :** శారీరక రుగ్మత మానసిక కష్టానికి కారణం అవుతుంది. సెల్ఫ్‌డ్రైవింగ్ వద్దు.

**కర్కాటకం :** మీ శక్తికి మించి ఒకానొక వ్యక్తిని ఆదుకుంటారు. ఊరట చెందుతారు.

**సింహం :** అకారణ కలహాలను ఆదిలోనే తుంచి వేయండి. మంచి రోజులు వచ్చినట్లుగా తోస్తుంది.

**కన్య :** జీవితభాగస్వామి సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. వస్తు కొనుగోలు

**తుల :** ఎంతోకాలంగా మీలో ఉన్న ఒక కోరిక ఈ రోజు నెరవేరుతుంది. రుణాలు చేస్తారు.

**వృశ్చికం :** సాంకేతిక విద్యను ఆధారంగా చేసే ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. స్వల్పల ధనలాభం

**ధనుస్సు :** ఆర్థిక పురోగతి సాధించడానికి చేసే శ్రమ ఫలిస్తుంది. మధ్యవర్తిత్వం వద్దు.

**మకరం :** నిష్కారణమైన విమర్శలు, అపవాదులు తప్పక పోవచ్చు. వాహన సౌఖ్యం పొందుతారు.

**కుంభం :** ఉచిత సలహాలు ఇచ్చేవారు తారసపడతారు. స్థాయి తక్కువ వ్యక్తులతోటి పోరాడవలసి వస్తుంది.

**మీనం :** శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువగా ఉన్నట్లు తోస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-01Pg3exHMNWJQEPR:Layout 1 1/1/02 7:41 AM Page 1





విజయవాడ, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి :ప్రపంచంలోనే అత్యంత ప్రమాణాలతో కూడిన

# మహిళలు, అణగారిన వర్గాలకు న్యాయ సేవల్లో ప్రాధాన్యం

## హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్

న్యాయవ్యవస్థ మనదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ పేర్కొన్నారు.రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ప్రజలకు వేగవంతంగా న్యాయాన్ని అందించేందుకు కృషి చేయడం జరుగుతోందన్నారు.రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం(హైకోర్టు)లో జరిగిన 75వ గణత ంత్ర దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కనించారు.. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ పికె మిశ్రా మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలు, చిన్నారులు వంటి వారికి న్యాయ సేవలు అందించడం ప్రాధాన్యతగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సామాన్యునికి న్యాయ సేవలను సకాలంలో అందించేందుకు వీలుగా న్యాయ స్థానాలు విశేష చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు.న్యాయవ్యవస్థ పేదలకు అండగా ఉంటుందన్నారు.రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులన్నిటి రూల్ ఆఫ్‌లా పరిరక్షిస్తోందని గుర్తు చేసారు.రాజ్యాంగం ద్వారా అందించిన హక్కుల్లో అతివి ముఖ్యమైంది ఓటు హక్కు అన్నారు.విద్యాహక్కు కనీసవేతన హక్కు వంటి వివిధ హక్కులను రాజ్యాంగం కల్పించిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.హైకోర్టు అడ్వోకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్,హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షుడు ఘంటా రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వర్ల రామయ్యను కలిసిన ఎమ్మార్పీఎస్ నేతలు

**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక మందకృష్ణ మాదిగకు చంద్రబాబు నాయుడికి కలిసి కొన్ని అంశాలపై చర్చించేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నేతల టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్యను టిడిపి జాతీయ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మందకృష్ణ పంపిన లేఖను వర్ల రామయ్యకు అందజేశారు. ఈవిషయాన్ని చంద్రబాబు దృష్టికి తప్పక తీసుకెళ్తానని వర్ల రామయ్య ఎమ్మార్పీఎస్ ప్రతినిధులకు తెలిపారు.

# ప్రజాతంత్ర భారతావనికి వందనం

## - రైల్వేలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



రైల్వేలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా డివిజన్ సాధించిన అభివృద్ధిని వివరిస్తున్న డిఆర్ఎం వినీత్ సింగ్

**గుంతకల్లు రైల్వే, జనవరి 26 ప్రభాతవార్త** భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలో ఘనంగా జరిగాయి. డిఆర్ఎం వినీత్ సింగ్ త్రివర్ణ పతాక ఆవిష్కరణ గావించి, జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సిబ్బందికి పంపిన సందేశాన్ని, డివిజన్ సాధజంచిన పురోగతిని వివరించారు. అనంతరం రైల్వే రక్షక దళం, భారత స్కాట్స్, గైడ్స్, రైల్వే ఉన్నత పాఠశాల విద్యార్థులు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమాండెంట్ టి.మురళీకృష్ణ, డాక్టర్ ప్రభాతవతి గజలక్ష్మి , ఎఎస్‌సి బిఎన్ మిశ్రా, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, కుందా ప్రదీప్‌బాబు అక్కిరెడ్డి, గంగరాజు, సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, మంగాచార్యులు, మనోజ్, శ్రావణ్ కుమార్, వైపి సింగ్, చంద్రశేఖర్, రైల్వేలోని అన్ని విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులతో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానిక రైల్వే జంక్షన్ కేంద్రంలో స్టేషన్ మేనేజర్ జార్జ్ డానియల్, డీ జిల్ షెడ్‌లో జరిగిన కార్యక్రమంలో సీనియర్ డిఎంఇ మంగాచార్యులు, డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతీ గజలక్ష్మి, రైల్వే ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ మధుసూధన్‌రావు, విద్యుత్ లోకోషెడ్‌లో సీనియర్ డిఇఇ సుదర్శన్‌రెడ్డి, రైల్వే ఇన్స్టిట్యూట్‌లో కార్యదర్శి మల్లిఖార్జున, రైల్వే కార్మిక సంఘాల కార్యాలయాల్లో విజయ్‌కుమార్, ప్రభాకర్, సాయిబాబా రైల్వేలోని గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు పోలీసు జిల్లా కేంద్రంలోని రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో రైల్వే ఎస్పీ చౌడేశ్వరి పతాక ఆవిష్కరణ గావించి పోలీసు సమర్పించిన గౌరవ వందనంఅన్ని స్వీకరించారు. నేరాల కట్టడికి పోలీసులు కనబరుస్తున్న నిబద్ధతను ప్రశం సించారు. ఈసందర్భంగా నేర పరిశోధనలో, నేరా లను కట్టడి చేయడంలో తన ప్రతిభా సామర్థ్యాలను కనబర్చిన రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ సేవా పతకం సాధించిన గుంతకల్లు ఐఆర్‌పి నా గేష్‌బాబుతోపాటు, పలువురికి ఎస్పీ చౌడేశ్వరి ఉత్తమ సేవా పతకాలను, నగదు బహుమతులను ప్రధానం చేశారు.

## జనసేన కేంద్ర కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుక



**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం జనసేన పార్టీకేంద్రకార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ జాతీయ జెండాను ఆవిష్కరంచి వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. రాష్ట్రప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీచైర్మన్ నాదెండ్ల మనోహర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షుడు పాల్గొన్నారు.



## సమస్యను జటిలం చేసి పేదలను బలిచేయొద్దు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేతపై సర్కారుకు లోకేష్ విజ్ఞప్తి

**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అస్తవ్యస్థ పాలనతో ఖజానా ఖాళీచేసిన జగన్‌మోహన్‌రెడ్డి 'ఆరోగ్యశ్రీ' నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు దాదాపు రూ.1200 కోట్ల బకాయిలు పెట్టటంతోరాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. సిఎం సొంత జిల్లా కడపలో సైతం ఆసుపత్రుల యాజమాన్యాలు ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయటంతో పేదోళ్ల వైద్యం గాలిలో దీపంలా మారిందన్నారు. బకాయిలు విడుదల చేసి సమసనయను పరిష్కరించటంలో చొరవచూపని ప్రభుత్వం.. ఆసుపత్రులను డీలిస్టు చేస్తూ బెదిరింపులకు దిగటందారుణమన్నారు.. అత్యవసర వైద్యసేవల విషయంలోప్రభుత్వ నిర్లక్ష్యానికి అమాయకులను బలిపశువులుగా మార్చొదన్నారు. లక్షలాది పేదల ప్రాణాలతో కూడుకున్న ఆరోగ్య సేవల విషయంలో మొండివైఖరి విడనాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.



## వెంకయ్యనాయుడు, చిరంజీవిలకు సిఎం జగన్ అభినందనలు

### - రాష్ట్రానికి గర్వకారణమన్న సమాచార మంత్రి వేణు

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త :** మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడుగారికి, సినీ నటుడు శ్రీ చిరంజీవి గారికి దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డుల్లో ఒకటైన పద్మవిభూషణ్ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు. వారికి తన అభినందనలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల్లో పద్మ అవార్డులను దక్కించుకున్న వారికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. మెగాస్టార్ చిరంజీవి గారికి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారికి శుభాకాంక్షలు తెలియచేసిన మంనరతి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ. మన తెలుగు జాతి ఔనత్వాని దేశమంతటా తెలియచేసిన మన దేశ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు, మన తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అక్కినేని నాగేశ్వర రావు గారి తరువాత చిరంజీవి గారు అత్యున్నతమైన పద్మవిభూషణ్ అవార్డులను దక్కించుకోండం చాలా సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ బిసీ సంక్షేమశాఖ, సమాచార మరియు సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ తెలియచేసారు. సినీపరిశ్రమకు మూడు దశాబ్దాలకు పైగా సేవలందిస్తున్న చిరంజీవ గారు, స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్నారు.

## భారత్ జోడో యాత్రలో రాహుల్‌కు డూప్‌ను ఉపయోగిస్తున్నారు

### అసోం సిఎం సంచలన ఆరోపణలు



**దిస్పూర్, జనవరి 26:** కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర ఈశాన్య రాష్ట్రాల్లో కొనసాగుతోంది. అయితే అసోంలో యాత్ర సందర్భంగా అక్కడి బిజెపి ప్రభుత్వానికి, రాహుల్ గాంధీకి మధ్య ఉద్రిక్త పూరిత వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సంచలన ఆరోపణలు చేశారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీకి డూప్‌ని వినియోగిస్తున్నారన్నారు. రాహుల్ చాలా వరకు తన బస్సులోనే ఉంటాడని కొందరు కాంగ్రెస్ నేతలు నాతో చెప్పారు. మరి యాత్రలో రాహుల్‌లా కనిపించే వ్యక్తి ఎవరు? అని సిఎం హిమంత బిశ్వశర్మ ప్రశ్నించారు. బస్సులో కూర్చుని రాహుల్, టీ ఇతర చిరుతిండ్లను ఆస్వాదిస్తున్నట్లుంది అని వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నగరానికి చెందిన రాకేశ్ కుశ్వాలా కాస్త రాహుల్ గాంధీని తలపించేలా ఉంటారు. రాకేశ్‌కుశ్వాలా కూడా రాహుల్ చేపట్టిన భారత్ జోడోన్యాయ్ యాత్రలో పాల్గొంటున్నారు. కుశ్వాలా స్పందిస్తూ దేశ ప్రజలు తనను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాం ధీతో పోల్చడం సంతోషం కలిగిస్తోందని అన్నారు.

# నాలుగున్నరేళ్లలో విస్తృతంగా ధార్మిక కార్యక్రమాలు

### - ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు,
### - గణతంత్రదినోత్సవ వేడుకల్లో టిటిడి ఛైర్మన్, ఇఒ

**తిరుపతి.జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిచెందిన హిందూ ధార్మికసంస్థ టిటిడి ఆధ్వర్యంలో నాలుగున్నరేళ్ళలో విస్తృతంగా ధార్మిక కార్యక్రమాలు నిర్వహించామని, ఆలయాల నిర్మాణం చేపట్టామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. టిటిడి ఆధ్వర్యంలో తొలిసారిగా దక్షిణభారతదేశంలోనే అత్యాధునిక వైద్యసదుపాయాలతో ప్రారంభించిన పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో చిన్నపిల్లలకు గుండె శస్త్రచికిత్సలు ఉచితంగా చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా గుండె శస్త్రచికిత్సలు,గుండె మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించామన్నారు. 75వ గణతంత్రదినోత్సవ వేడుకల్లో భాగంగా



శుక్రవారం ఉదయం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం పెరేడ్ మైదానంలో జరిగిన కార్యక్రమానికి టిటిడిఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ముఖ్యఅతిధిగా, అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సమావేశాన్నుద్దేశించి ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్రదినోత్సవంగా 1950 జనవరి 26నుండి జరుపుకుంటున్నామన్నారు. దేశస్వాతంత్ర్యం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన మహనీయులందరినీ ఈ పర్వదినాన స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అనంతరం టిటిడి అందిస్తున్న సేవలు, భక్తులకు సౌకర్యాల కల్పన, ఆలయంలో విశేష ఉత్సవాలు, భక్తులకు దర్శనం,వసతి, కోటి హనుమాన్‌చాలీసా పారాయణం, గోవిందకోటి, అఖండపారాయణాలు, శ్రీనివాసదివ్యానుగ్రహహోమం, భక్తుల భద్రత, భక్తులకు పేలింక్ ఎస్ఎంఎస్ సేవలు, గదుల కాషన్‌డిపాజిట్ రీఫండ్, శ్రీవాణి ట్రస్ట్ సేవలు, ఆలయాల నిర్మాణం తదితర వాటిపై వివరించారు. విద్యాసంస్థలు, గోసంరక్షణకు పెద్దపీట, టిటిడి ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు ఫిబ్రవరి నెలాఖరులోపు ఇళ్ళస్థలాలు తదితర విషయాలను ఇఒ వెల్లడించారు. అనంతరం చక్కటి పరేడ్ ఏర్పాటుచేసిన భద్రత విభాగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జెఇఒలు సదాబార్గవి, వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒ బాలిరెడ్డి, ఏవిఎస్ఒ సతీష్‌కుమార్ ,ఉద్యోగులు పాల్గొన్నారు. అంతకుముందు జాతీయజెండాను ఆవిష్కరించి, భద్రత సిబ్బంది నుండి గౌరవవందనం స్వీకరించారు.

# భారత రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథం

### - చట్టబద్ధంగా సవరణలు చేసుకుంటూ భావితరాలను అందించాలి
### - గణతంత్ర వేడుకల్లో విజయసాయిరెడ్డి



**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా మార్పులు, చేర్పులు చేసుకోవటం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవటానికి ఆస్కారం ఏర్పడిందని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైకాపా పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.. విజయసాయిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం ఆయనమాట్లాడారు.స్వాతంత్ర్య సమరయోధులు, మేధావులు అంబేద్కర్ లాంటి మహనీయుల మార్గదర్శకత్వంలో రూపొందిన రాజ్యాంగం మన భారత రాజ్యాంగమని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత నాటి నుంచి ఇప్పటికీ మార్గదర్శకంగా నిలబడి ఉందన్నారు.. తర్వాత కాలక్రమేణా రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా మార్పులు, చేర్పులు సవరణలు చేసుకోవటం ద్వారా ప్రజాస్వామ్యాన్ని వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవటానికి ఆస్కారం ఏర్పడిందన్నారు.. భారత రాజ్యాంగం ఒక పవిత్రమైన గ్రంథం అని, దాన్ని అంత పటిష్టంగా రూపొందించారని అన్నారు. అందుకే ఈరోజుకూడా దేశ సమగ్రతకు భంగం ఏమాత్రం కలగకుండా కొనసాగుతోందని తెలిపారు.. దేశంలో ఏ రాజకీయ పార్టీ, ఏ కూటమి అధికారంలోకి వచ్చినా ఎటువంటి దుష్టశక్తులు, శత్రువులు ఎవరూ ఏమీ చేయలేని విధంగా మన రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు జరుగుతోందని అన్నారు. ఎన్నికల ద్వారా మాత్రమే ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఏర్పడాలన్న విధానానికి ప్రతిపదికగా ఈ రాజ్యాంగాన్ని రూపొందించటం జరిగిందని పేర్కొన్నారు.. మన రాజ్యాంగం వల్ల స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్యలు లేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతూ ప్రభుత్వాలు మారుతున్నాయని అన్నారు. ఎంతటి కుటుంబాలైనా, ఎంతటి కుటుంబమనా ఏకపక్షానికి అవకాశం లేకుండా ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారా చట్టసభలకు వెళ్లేవిధంఆ రాజ్యాంగ వ్యవస్థ రూపొందించటం అభిలషనీయమని పేర్కొన్నారు.. మన పక్కదేశం పాకిస్థాన్‌తో పోల్చిచూస్తే మన రాజ్యాంగం గొప్పదనం ఎటువంటిదో అర్థమవుతుందని అన్నారు.రాజ్యాంగాన్ని రూపొందించిన స్వాతంత్ర్య సమరమోధులు,నాయకులు, మేధావులు, బిఆర్ అంబేద్కర్ లాంటివారు మనకి మార్గదర్శకులుగా వీరంతా, చరిత్రలో నిలిచిపోయారని చెప్పారు... ఈ రాజ్యాంగాన్ని అవసరమైన విధంగా మార్పులు, చేరువలు చేసుకుంటూ దాన్నిచట్టబద్ధంగా సవరణలు చేసుకుంటూ భావితరాలకు ఈ రాజ్యాంగానిన అందించాలన్న అంశాన్ని గుర్తుపెట్టుకుని అన్ని రాజకీయపార్టీలు కూడ నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, రామచంద్రారెడ్డి, పార్టీ అధికార ప్రతినిధులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, రవిచంద్రరెడ్డి, అంకంరెడ్డి నారాయణమూర్తి, కాకుమాను రాజశేఖర్, పలువురుకార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనకు పునరంకితం కావాలి

### -ఉండవల్లిలో గణతంత్ర వేడుకలో చంద్రబాబు పిలుపు

**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** అంబేద్కర్ వంటి మహనీయుల ఆదర్శాల నుంచి, ఆకాంక్షల నుంచి ఊపిరి పోసుకున్న రాజ్యాంగం అమలు ద్వారా మనం సాధించిన సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక పురోగతిని దేశ ప్రజలు ఇవాళ సగర్వంగా గుర్తుచేసుకుంటున్నారని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. దేశ ప్రజలందికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు అని తెలిపారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉండవల్లి లోని ఆయన నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళలర్పించారు. గణతంత్ర శుభవేళ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకు, సమసమాజ నిర్మాణానికి, పేదరిక వ్యవస్థ నిర్మూలనకు పునరంకితమవుదామని చంద్రబాబు పిలుపునిచ్చారు. రిపబ్లిక్ డే సందర్భంగా చంద్రబాబు మిఠాయిలు పంచి భద్రతా సిబ్బందికి రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబుతో భద్రతాసిబ్బంది కలిసి గ్రూప్‌ఫొటోలు దిగారు.



బిల్డింగ్ ఇనస్పెక్టర్ వసీం బేగ్‌కు ప్రశంసాపత్రాన్ని అందచేస్తున్న దృశ్యం

## మున్సిపల్ ఉద్యోగుల కృషి వల్లే బెజవాడకు అవార్డు

### కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 26,ప్రభాతవార్త** ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిల్డింగ్ ఇనస్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వసీం బేగ్‌కు మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తన చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసాపత్రాన్ని అందచేశారు. శక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులను ఆయన ప్రతిభా పురస్కారాలతో సన్మానించారు. ఈయనతో పాటు చీఫ్ సిటీ ప్లానర్ జి.వరప్రసాద్,టిపిఒ రమణారెడ్డిలకు కూడ ఈ పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు నిబద్ధతతో చేస్తే ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలందుతాయన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగులు చేసిన కృషి వల్లే దేశంలో బెజవాడ మున్సిపాలిటీకి మంచి గౌరవం దక్కిందని, దీనికి పాటుపడిన ప్రతి ఉద్యోగికి శుభాకాంక్షలు తెలియచేస్తున్నామన్నారు. కార్య క్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,డిసిపి జుబిన్ రాయ్,ఎసిపి మోహన్‌బాబు, జగదీష్, సూపరింటెండెంట్ జాన్ ప్రసాద్,ఉద్యోగులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భారతపౌరులకు అత్యంత ప్రాధాన్యమైన రోజు

### - టిడిపి కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో అచ్చెన్నాయుడు



**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం టిడిపి జాతీయ కేంద్ర కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. పార్టీ నేతలు అశోక్‌బాబు, టిడి జనార్ధన్, వర్ల రామయ్య, మొహమ్మద్ నసీర్, పీతలసుజాత, గురజాల మాల్యాద్రి, కోవెలమూడి నాని, గురుమూర్తి, ఏవీ రమణ, బుచ్చిరామ్ ప్రసాద్, నసీర్, దారపనేని నరేంద్ర, అఃల్, హాసన్ బాషా, శంకర్‌నాయుడు,పేరయ్య, వల్లూరి చిన్ని కిరణ్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడారు.భారత దేశానికి భారత పౌరులకు అత్యంత ప్రాధాన్యమైన రోజని అన్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చాక మనకు మనం స్వయం పరిపాలనను ప్రారంభించుకున్న రోజని అన్నారు. నాడు ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన వ్యక్తి అత్యంత పేదరికం అనుభవించిన వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ రచన చేపట్టాల్సిందిగా అభ్యర్థించారని అన్నారు.. నాడు దేశంలో ఉన్న నాటి పరిస్థితులతోపాటు అన్నివర్గాలు, కులాలు, మతాలు, ప్రాంతాలతోపాటు భిన్నభాషలు,విభిన్న సంస్కృతులన్ని ప్రతిబింబించేలా, దేశంలో సుపరిపాలన సాగేలా రాజ్యాంగాన్ని లిఃంచాలని కోరారని చాలా మంది పెద్దలు అనేక సందర్భాల్లోచెప్పారని అన్నారు. రాజ్యాంగం చెడ్డదైనా దాన్ని అమలుచేసే వ్యక్తి మంచివాడయితే రాజ్యాంగం, పరిపాలన చక్కగాముందుకు సాగుతాయని, రాజ్యాంగం ఎంత మంచిదైనా పాలించేవాడు దుర్మార్గుడు అయితే దానికి ఏమాత్రం విలువ ఉండదని కూడ చెప్పారన్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో రెండో విధానమే అమలవుతోందని అనానరు.. రాష్ట్రంలో ఎక్కడా అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావటం లేదన్నారు. తనకు తాను తయారుచేసుకున్న రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్ అమలు చేస్తున్నారన్నారు.. దీంతో రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు పడుతున్నాని చెప్పారు. ప్రజలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామని, రాష్ట్రంలో మరలా అంబేద్కర్ రాజ్యాంగం ఎలాంటి అరమరికలు లేకుండా అమలు కావాలన్నా, స్వేఛ్ఛా స్వాతంత్ర్యంతోపాటు పౌరులు వాక్‌స్వాతంత్ర్యం పొందాలన్నా , ప్రజలంతా దుర్మార్గుడైన జగన్‌మోహన్‌రెడ్డిని, ఆయన నియంతృత్వ ప్రభుత్వాన్ని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలన్నారు.. ఈ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపితేనే రాష్ట్రప్రజలకు నిజమైన స్వేఛ్ఛా,స్వాతంత్ర్యం అన్నారు. అపుడే ప్రజలు సుఖసంతోషాలతో జీవించలేరనేది కాదనలేని వాస్తవమని అన్నారు.

## విజయ్ పొలిటికల్ ఎంట్రీకి రంగం సిద్ధం

### అతి త్వరలో కొత్త పార్టీ ప్రకటన



**చెన్నై, జనవరి 26:** తమిళ నటుడు, ఇళయ దళ పతి విజయ్ రాజకీయాల్లోకి వస్తున్నారంటూ, కొత్త పార్టీకి ఏర్పాటు చేయబోతున్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. దీనిపై ఆయన కూడా ఎప్పుడూ నోరు మెదపలేదు. అయితే తాజాగా మరోసారి ఈ అంశం చర్చనీయాం శమవుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు విజయ్ రాజకీయ రంగ ప్రవేశానికి రంగం సిద్ధమైనట్లు టాక్ వినిపిస్తోంది. ఇందులో భాగంగానే త్వరలో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నట్లు సమాచారం. ఈ మేరకు చెన్నైలోని పనయూర్‌లో గల కార్యాలయంలో విజయ్ మక్కల్ ఇయక్కం నిర్వాహకులతో విజయ్ సమావేశం నిర్వహించారు. చెన్నై, కోవై, తిరుచ్చి, మధురై సహా అన్ని జిల్లాల నుంచి 150 మంది నిర్వాహకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో గతానికి భిన్నంగా రాజకీయాలపై చర్చించిన విజయ్ కొత్త పార్టీపై తుది నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విజయ్ నిర్ణయంతో సభ్యులు రాజకీయ పార్టీ కోసం దరఖాస్తు కూడా చేసుకున్నట్లు తమిళ రాజకీయాల్లో టాక్ వినిపిస్తోంది. మరో నెల రోజుల్లోనే విజయ్ కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నట్లు తెలిసింది. ప్రకటన తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలా? లేకపోతే ఏ పార్టీకైనా మద్దతు ఇవ్వాలా? అన్నది అప్పుడు నిర్ణయి స్తారని టాక్. ప్రస్తుతం ఈ వార్త తమిళనాట హాట్ టాపిక్‌గా మారింది.

## నరక ప్రాయంగా గాజా: డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్!

**జెనీవా,జనవరి 26:** గాజాలో ప్రస్తుత పరిస్థితులను గుర్తుచేసుకుంటూ డబ్ల్యూ హెచ్‌వో డైరెక్టర్ జనరల్‌డెడ్రోస్ అథనామ్ భావోద్వేగానిక గురయ్యారు. ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదానికి శాశ్వత పరిపరిష్కారాన్ని వెతకాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనామ్ అన్నారు.

## మండల అధికారులకు ఉత్తమ పురస్కారాలు



గొలుగొండ, జనవరి 26, ప్రభాతవార్త

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలో పలువురు అధికారులు ఉత్తమ పురస్కార ప్రశంసాపత్రాలను జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి చేతుల మీదుగా అందుకున్నారు. మండల తహశీల్దార్ గారపాటి ఆనంద రావు, చీడిగుమ్మల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ధనుంజయ్, ఇన్చార్జ్ ఈవోపీఆర్డిగా పనిచేసిన రఘురాం, మండల సర్వే చినబాబు చిన్నబాబుతోపాటు పాకలపాడు పంచాయతీ కార్యదర్శి కృష్ణ కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాలను అందుకున్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరించి ఉత్తమ సేవలందించి తమ ప్రతిభను కనబరిచిన సందర్భంగా ఉత్తమ పురస్కారాలను జిల్లా కేంద్రం అనకాపల్లిలో జరిగిన గణతంత్ర వేడుకల్లో అందుకున్నారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు సహాయ ఉద్యోగులు అధికారులకు అభినందనలు తెలియజేశారు.

## 75 ఏళ్ల స్వేచ్ఛపై నేటి యువతరానికి వివరించాలి

### గణతంత్ర వేడుకల్లో పలువురు వక్తలు ప్రసంగం

గొలుగొండ, జనవరి 26, ప్రభాతవార్త



75 ఏళ్ల స్వేచ్ఛ స్వతంత్రంపై నేటి యువతరానికి ప్రతి ఒక్కరూ వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వేడుకల్లో పలువురు అన్నారు. నేడు ఇంత స్వేచ్ఛగా స్వతంత్రంగా బ్రతుకుతున్న భారతీయుల ఆత్మ గౌరవానికి గణతంత్ర దినోత్సవం ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. ఈ విషయాన్ని అప్పటి త్యాగాలను భావితరాలకు అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత నాటి తరంలో ఉన్న ప్రముఖుల అందరి పైన ఉందని అన్నారు. గొలుగొండ తహసిల్దార్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ జి.ఆనందరావు, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఏవో బొంతు వెంకట సత్యనారాయణ, గొలుగొండ పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్సై ఎం.నారాయణరావు, కృష్ణాదేవి పేట పోలీస్ స్టేషన్ ఎదుట, ఏఎల్ పురం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, జోగంపేట హైస్కూల్లో హెచ్ఎం సరోజినీ, కృష్ణాదేవి పేట రేంజర్ కార్యాలయం ఎదుట రేంజర్ వెంకట్రావుతో పాటు అన్ని హైస్కూళ్ళు, పాఠశాలలు, గ్రామ సచివాలయాల ఎదు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణతో పాటు అన్ని శాఖల అధికారులు, సహాయ సిబ్బంది, స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పలువురు గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

## ఇంటర్ సి.ఈ.సి 2001-2001బ్యాచ్ పూర్వం విద్యార్థుల సమ్మేళనం



చోడవరం, జనవరి 26, ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాల చోడవరంలో 20సం.లు, గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలతో 2001-2003 ఇంటర్ సి.ఈ.సి పూర్వ విద్యార్థులు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.ఉమారాణి, రిటైర్డ్ లెక్చరర్ ఎన్.దేముడు మాస్టర్, లెక్చరర్స్ ఎ.మురళీధర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జి.రాంబాబు, తెలుగు టిచర్ గుడిమెట్ల సత్యనారాయణ, మాలియాద్రిలు, జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, కోచ్, పూర్వ విద్యార్థి పల్లం మురళీకృష్ణ, పూర్వ విద్యార్థులు పైడిపాల నాగరాజు, వంశీ, స్వాతి, శేఖర్, సతీష్, అలీష,హైమ, శ్రీదేవి, మహాలక్ష్మి, కోమాలి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా 76వ రిపబ్లిక్ దినోత్సవం

చోడవరం, జనవరి 26, ప్రభాతవార్త



కళాశాల ప్రిన్సిపాల్ డా.టి.రాధాకృష్ణ రిపబ్లిక్ దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి విద్యార్థి భారత రాజ్యాంగాన్ని తప్పనిసరిగా తెలుసుకోవాలని, ప్రతి విద్యార్థి ఆగస్టు 15, జనవరి 26న విధిగా హాజరుకావాలని ఇది వారి జీవితానికి తార్కాణము అని గుర్తు చేశారు. సీనియర్ అధ్యాపకులు జి.సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగం అమల్లో వాటి ప్రాధాన్యతను గుర్తు చేశారు. అనంతరం రాష్ట్ర ఎన్ఎస్ఎస్ యూనిట్, ఆంధ్ర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి ఆదేశాల మేరకు పరీక్రమ దేవస్ భాగంగా విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి రెండు మూడు ఆధ్వర్యంలో అనేక పోటీ పరీక్షలు నిర్వహించి వారికి బహుమతులు ఇవ్వడం జరిగినది. ప్రిన్సిపాల్ డా.పి.రాధాకృష్ణ ఎన్‌ఎస్సిసి విద్యార్థులకు సర్టిఫికేట్, బెల్టు బహుమానం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఈ కిరణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్ కో-ఆర్డినేటర్స్ డా.రత్న భారతి, డి.మాల్యాద్రి బి.పిచ్చమ్మ, సీనియర్ అధ్యాపకులు సత్యనారాయణ, ఎస్ఎమ్ రఫుద్దీన్, సిహెచ్ సుధీర్, వి.అప్పలనాయుడు, రాధాకృష్ణ, ఏ.కృష్ణారావు, నారాయణమూర్తి, జి.వెంకటేశు లక్ష్మీ మంగమ్మా, సూర్యవతి, జ్యోతి, ఐవివీ సత్యవతి, కోమల, రామలక్ష్మి, సరస్వతి, పిడి మూర్తి, కామర్స్ శ్రీనివాసు, బోటనీ తాతారావు, ఇతర ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంకితభావంతో పని చేసిన వైద్యాధికారికి డీకే హిమబిందుకి ఉత్తమ పురస్కారం

### గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా విశిష్ట సేవా పురస్కారం అందజేత



గూడెంకొత్తవీధి, జనవరి 26, ప్రభాతవార్త

వృత్తి దైవంగా, ఆదివాసీల ఆరోగ్యం కోసం అనునిత్యం పరితపిస్తూ, అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందిస్తున్న దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందుకి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రం పాడేరులో కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్యాధికారికి విశిష్ట సేవ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళితే 2022 అక్టోబర్లో మహిళ వైద్యాధికారిగా దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల్లోకి చేరిన డీకే హిమబిందు అతి తక్కువ కాలంలోనే ఆదివాసులకు దగ్గరయ్యారు. స్థానికంగా నివాసం ఉంటూ, 24 గంటల్లో ఏ సమయంలో ఆసుపత్రికి వచ్చిన వైద్య సేవలు అందిస్తూ ఆదివాసీలలో మన్ననలను అందుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు రక్తహీనత కలిగిన మహిళలు, బాలికలు, గర్భిణులకు మెరుగైన చికిత్స అందిస్తున్నారు. మైదాన ప్రాంతాలకు పంపించిన రోగులు ఆసుపత్రి వైద్యులకు చెప్పి పెట్టకుండా స్వగ్రామాలకు వచ్చేస్తే విషయం తెలుసుకొని రోగుల వద్దకు వెళ్లి హిమబిందు ప్రత్యేక కౌన్సిలింగ్ చేసి తిరిగి వైద్యం పొందేందుకు ఎనలేని కృషి చేస్తున్నారు. ఆమె ఆదివాసులకు అందిస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ గత ఏడాది రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమ సేవ పురస్కారాన్ని అందజేశారు. తాజా గా జిల్లాస్థాయిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ విశిష్ట సేవ పురస్కారాన్ని అందజేశారు. ఆదివాసుల పట్ల అంకిత భావంతో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ ప్రాంతీయుల మన్ననలతో పాటు, జిల్లాస్థాయి అధికారుల గుర్తింపు లభించడం శుభ పరిణామమని వైద్యాధికారిని స్థానికులు అభినందనలతో ముంచెత్తుతున్నారు. వైద్యాధికారి విలేకరులతో మాట్లాడుతూ అత్యుత్తమ సేవా పురస్కారం అందుకోవడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో గిరిజన ప్రజలకు మరింతగా సేవలందించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ కార్తీక్ పాల్గొన్నారు.

## మురళీనగర్‌లో వరుణ్ బజాజ్ సరికొత్త 3 వీలర్ షోరూం, వర్క్‌షాప్ ప్రారంభం

### సరికొత్త ఎలక్ట్రిక్ 3-వీలర్ ఆవిష్కరణ


మాధవధార, జనవరి 26, ప్రభాతవార్త



ఆటో ట్రాన్స్ పోర్ట్ రంగంలో ప్రసిద్ధి చెందిన బజాజ్ 3 వీలర్స్ వారి అధీకృత డీలర్ వరుణ్ బజాజ్ సరికొత్త షోరూం, వర్క్ షాప్ గురువారం విశాఖపట్నంలోని మురళీనగర్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖపట్నం డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ జి.సి.రాజారత్నం షోరూంని ప్రారంభించారు. గౌరవ అతిథులుగా బజాజ్ ఆటో లిమిటెడ్, ఐబియు బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ రాథోర్, వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభు కిషోర్ మాట్లాడుతూ మురళీనగర్ పరిసర ప్రాంతాలలోని వరుణ్ ఆటో కస్టమర్లకు చేరువలో ఆధునిక హంగులతో సరికొత్త బజాజ్ 3-వీలర్ షోరూం, వర్క్‌షాప్‌ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, అంతేకాక బజాజ్ 3- వీలర్ రంగంలో మొట్టమొదటిసారిగా ఎలక్ట్రిక్ ఆటోలని ఆవిష్కరించడం ఆనందదాయకంగా ఉందని తెలిపారు. బజాజ్ వారి సరికొత్త మ్యాక్సిమా ఎక్స్‌ప్రెస్ఎల్ కార్గో ఇ-టెక్ 9.0, ఎక్స్‌ఎల్ కార్గో ఇ-టెక్ 12.0, ఎలక్ట్రిక్ 3 వీలర్లను నేడు విశాఖపట్నంలో ఆవిష్కరించారు. సరికొత్త ఎలక్ట్రిక్ ఆటోలలో ఐపి67 రేటెడ్ అడ్వాన్స్‌డ్ లై-అయాన్ బ్యాటరీ, టూ స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, అత్యంత సమర్థవంతమైన పర్మినెంట్ మ్యాగ్నెట్ సిక్రోనస్ (పిఎంఎస్) మోటార్లను పొందుపరిచారు. బజాజ్ మ్యాక్సిమా ఎక్స్‌ఎల్ కార్గో ఇ-టెక్ 9.0, ఎక్స్‌ప్రెస్ఎల్ కార్గో ఇ-టెక్ 12.0లలో 11.8 కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ, 149 కి.మీ. రేంజ్, 183 కి.మీ రేంజ్ మైలేజ్ (అరాయ్ సర్టిఫికేషన్ ప్రకారం) ఇస్తుంది. ఎక్స్‌షోరూం ధర రూ.3,58,426 నుండి రూ.3,97,833గా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వరుణ్ బజాజ్ సీఈఓ శ్రీనివాస్ ఆదారి, వరుణ్ బజాజ్ శ్రీ వీలర్స్ జనరల్ మేనేజర్ వంశీ, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

మాధవధార, జనవరి 26, ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప రవాణా కమీషనర్ వారి కార్యాలయంలో డిటిసి రాజారత్నం జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఓ ఆర్‌సిహెచ్ శ్రీనివాస్, మోటారు వాహన తనిఖీదారులు, సహాయక, మోటారు వాహన తనిఖీదారులు, కార్యాలయసిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.

## సత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు




మాధవధార, జనవరి 26, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశభక్తి గేయాలు, నృత్య ప్రదర్శనతో వందమంది ఎన్.సి.సి. క్యాడెట్లు కవాతు నిర్వహించారు. అలాగే వారు పిరమిడ్లతో దేశభక్తిని చాటుకున్నారు. మువ్వన్నెల పతాక ఆవిష్కరణ డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా విచ్చేసిన కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ రాజ్యాంగ ఆవిష్కరణలో వివిధ ఘట్టాలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. అలాగే విద్యార్థులందరూ భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని పిలుపునిచ్చారు. డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు మాట్లాడుతూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలను, నియమావళిని క్షుణ్ణంగా వివరించారు. అతిథిగా విచ్చేసిన డా.ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ దేశరక్షణ, పరిరక్షణ, విధివిధానాలు, రూపకల్పనను మన అందరం ఒక బాధ్యతగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. పోలీస్ కానిస్టేబుల్స్ ఐ.సంతోషి, జి.రాజు మాట్లాడుతూ నేటి యువత దేశానికి ముందడుగులా ఉంటూ, ప్రతి పౌరుడు తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని కోరారు. అలాగే ఎం.రామ జయలక్ష్మి మాట్లాడుతూ రాజ్యాంగం సంపూర్ణంగా లిఖితపూర్వకంగా ఉంది కాబట్టి అందరూ దానిని ఆచరించడం తమ బాధ్యతగా చేపట్టాలని అన్నారు. సత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సాయి దేవమణి, ఎన్.సి.సి ఆఫీసర్స్ కెప్టెన్ ఎం. సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, లెఫ్టినెంట్ ప్రశాంత్, ఉదయ్‌కుమార్, సి.ఎస్.ఓ కె.సత్యనారాయణ, పి.డి మహేష్, ఎన్సిసి క్యాడేట్స్, అధ్యాపకులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ఆకట్టుకున్న విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు -ప్రభుత్వ శకటాల ప్రదర్శన



పాడేరు, జనవరి26,ప్రభాతవార్త

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా అధికార యంత్రాంగం స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో రిపబ్లిక్డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పోలీసులు, 10 పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ముందుగా మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఎమ్మెల్యే భాగ్యాలక్ష్మి, పీఓ అభిషేక్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ప్రగతి నివేధికపై ప్రసంగించారు.

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. 12 పాఠశాల నుండి బాల, బాలికలు దేశ భక్తి గీతాలకు నృత్య ప్రదర్శన చేసారు. జి.మాడుగుల మండలం కె.కొడాపల్లి గ్రామానికి చెందిన స్వయం సహాక సంఘం సభ్యులు కోలాటం నిర్వహించారు. సాంస్కృతిక విభాగంలో పాడేరు బివికె పాఠశాల విద్యార్థినులు ప్రధమ స్థానం, పాడేరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆంగ్ల పాఠశాల ద్యార్థినులు ద్వితీయ స్థానం, పాడేరు శ్రీకృష్ణాపురం బాలికల ఆశ్రమ పాఠశాల, శ్రీగౌతిమి పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. కొయ్యూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన మలకం, తలారిసింగి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన...

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై వివిద శాఖలు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన అకట్టుకుంది. వైఎస్సార్ పెన్షన్ కానుక, విద్యాశాఖ, పౌర సరఫరాల శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, వ్యవసాయశాఖ, వైద్య ఆరోగ్య శాఖలు శకటాలను ప్రదర్శించాయి. వ్యవసాయ శాఖ ప్రధమ బహుమతి, విద్యాశాఖ ద్వితీయ బహుమతి, వైద్య ఆరోగ్యశాఖ తృతీక బహుమతులు పొందాయి. విజేతలకు బహుమతులు అందజేశారు.

### స్టాల్స్ ఏర్పాటు... రూ.130 కోట్లు చెక్ పంపిణీ..

కాఫీ బోర్డు, వ్యవసాయశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, గిరిజన సహకార సంస్థ, ఐసిడి ఎస్, విడివికె ఉత్పత్తులపై స్టాల్స్ ఏర్పాటు చేశారు. 2896 స్వయం సహాయక సంఘాలకు సెప్టెంబర్ నుండి డిసెంబర్ వరకు రూ.130 కోట్ల 40లక్షల బ్యాంకు లింకేజీ నమూనా చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. డిసిసిబి బ్యాంక్ మొబైల్ ఎటిఎంను ప్రారంభించారు. అనంతరం వివిధ శాఖల ఏర్పాటు చేసిన స్టాల్సును సందర్శించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఎమ్మెల్యే భాగ్యాలక్ష్మి, పీఓ అభిషేక్, పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డిడి కొండలరావు, ఈఈడివిఆర్ఎం రాజు, ఎపీఓలు ప్రభాకర్, వెంకటేశ్వరరావు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐటిడిఏలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

పాడేరు, జనవరి26, ప్రభాతవార్త



సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలో 75వ రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ముందుగా స్వాతంత్ర్య సమరయోధులు మన్యం వీరులు అల్లూరి సీతారామరాజు, గాం మల్లుదొర, భగవాన్ బిర్సాముండా విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఐటిడిఏ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పాఠ శాల విద్యార్థులకు, చిన్నారులకు మిఠాయిలను పంచిపెట్టారు. ముందుగా జి.మాడుగుల మండలం కె.కోడాపల్లి గ్రామం శ్రీ ఆంజనేయ స్వయం సహాయక సంఘం మహిళలు కోలాటంతో స్వాగతం పలికారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకరరావు, ఎం.వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్. ఎం.రాజు, డి.ఇ అనుదీప్, ఎస్‌డిసి వి.వి.ఎస్.శర్మ, పరిపాలనాధికారి ఎం.హేమలత, పి.హెచ్.ఓ ఎన్.అశోక్, ఎఎఓ శ్రీనివాస కుమార్, డి.ఆర్.డి.ఏ. పి.డి. వి.మురళి, ఎపిఓ, పబ్లిసిటీ, పి.రాములు పాల్గొన్నారు.

## సంపూర్ణ స్వరాజ్యం మనందరికీ వరం : జెసి కార్తీక్


పాడేరు,జనవరి26, ప్రభాతవార్త



సంపూర్ణ స్వరాజ్యం సాధించడం మనందరికీ గొప్ప వరం అని సంయుక్త కలెక్టర్ కె.కార్తీక్ పేర్కొన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెసి కలెక్టరేట్ ఆవరణలో జండా వందనం గావించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ, 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని రచించుకున్నామని, 1950 నవంబర్ 26 నుంచి రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకువచ్చామని ఆ రోజు నుంచి ప్రతి ఏడాది గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని జెసి వివరించారు. కుల మత వర్గ, పేద ధనిక బేధాలు లేకుండా రాజ్యాంగం ముందు అందరూ సమానులేనని తెలిపారు. మన ప్రజాస్వామ్య దేశంలో అందరికీ సమాన హక్కులు బాధ్యతలు ఉన్నాయని వాటిని గుర్తెరిగి మనందరం బాధ్యతతో విధులు నిర్వర్తించాలని జేసీ కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వివి రమణ, ప్రత్యేక ఉప కలెక్టర్లు పి.అంబేద్కర్, వివిఎస్ శర్మ, పి.మురలీకృష్ణ, డిటిఓ ప్రసాద్ బాబు, డిపిఆర్ఓ గోవిందరాజు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

హుకుంపేట, జనవరి 26, ప్రభాతవార్త



చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉందని, గిరిజన యువత ఉన్నత చదువులపై ఆశక్తి చూపిస్తూ ముందుకు సాగాలని రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ సతక బుల్లిబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక ఎంపిడీవో కార్యాలయం వద్ద సమావేశపు మందిరంలో గిరి జాగృతి అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని 35మంది. పేద గిరిజన విద్యార్థులకు, నిరుద్యోగ యువతి, యువకులకు గ్రూప్-1,2 డీఎస్సీ, టెట్ స్టడీమెటిరియల్ పం పిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యా రంగంలో గిరిజన యువత ఆశక్తి చూపించాలని అన్నారు. గిరిజన ప్రాంతంలో అనేక మంది పేద విద్యార్థులు మంచి నైపుణ్యం కలిగి ఉన్న సరే చదువుకోవడా నికి ఆర్థిక స్తోమత లేక ఇళ్ళ వద్ద పరిమితం అవుతున్న నిరుద్యోగులకు స్వచ్ఛంద సంసల ద్వారా సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. గిరిజన యువతకు విద్యా రంగంలో ప్రోత్సహిస్తు స్టడిమెటిరియల్ అందించడంపై గిరిజాగృతి సంస్థ సిబ్బందికి అభినందించారు. భవిష్యత్‌లో ఇంకా మంచి సేవలు అందించాలను వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూడా రాజుబాబు, ఎంపిడీవో వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి అశోక్, గిరి జాగృతీ సంస్థ అధ్యాక్షుడు మోరి సింహాచలం,కంబ అప్పలకొండ, మోరి నూకరాజు, మండల యువ నాయకులు బొడ్డ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట నగర్ కాలనీలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ..

నక్కపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా గురువారం నక్కపల్లిపట్నంలోని మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పట్టణ అధ్యక్షుడు అద్దూరి లోవరాజు వెంకట నగర్ కాలనీలో బూత్ బాధ్యులు పెదిరెడ్డి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇంటింటికి భవిష్యత్తు కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మీసాలు ఉమామహేశ్వరావు, అల్లాడ తాతారావు, సకురు సత్తిబాబు, మొండి నానాజీ, సకురి స్వామి, సకూరు శ్రీను సకూరు భాస్కర్, అప్పలనరస, మణి, కృష్ణ వేణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## పెన్సిల్ ముల్లుతో హ్యాపీ రిపబ్లిక్ డే...



నక్కపల్లి, జనవరి 26, ప్రభాతవార్త

మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామానికి చెందిన చైతన్య టెక్నో స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థి నాయుడు వినయ్‌కుమార్ గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా హ్యాపీ రిపబ్లిక్ డే అనే పదాన్ని పెన్సిల్ ముల్లుపై రెండు గంటలు శ్రమించి తయారు చేశాడు. ఈ అద్భుతాన్ని చూసిన ప్రతి ఒక్కరు విద్యార్థిని అభినందించారు.

## డిప్యూటీ డిఈఓకి సత్కారం...



నక్కపల్లి, జనవరి 26, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ ఎంఈఓగా అనంతరం ఉప విద్యాశాఖ అధికారిగా పదోన్నత లభించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యమంగా ఆధ్వర్యంలో గురువారం అప్పారావును ఘనంగా సత్కరించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కర్రి సత్యనారాయణ, ఎంపీటీసీ దివానం, ఆదర్శ విద్యాసంస్థల అధినేత నల్లపు రాజు రామరాజు తదితరులు సత్కరించి పదోన్నతి పొందిన అప్పారావు మాస్టారు యలమంచిలి ఉపవిద్య శాఖ అధికారిగా మా ప్రాంతంలో ఉండడం ఎంత అదృష్టంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెల్వ రాజు, నానాజీ, పాఠశాల కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరావు, బివి రత్నం ఉన్నారు.

## తల్లిదండ్రులు ఆశయాలను నెరవేరుద్దాం :విద్యార్థులకు డిప్యూటీ డిఇఓ పిలుపు...



నక్కపల్లి,జనవరి 26, ప్రభాతవార్త

బిడ్డలపై తల్లిదండ్రులు ఎటువంటి ఆశలు పెట్టుకుంటారు వారి ఆశలు నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడి చదవాలని, అప్పుడే తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా గౌరవిస్తాదని అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్య విధానంలో అనేకమైన సంస్కరణలను తీసుకొస్తున్నారని యలమంచిలి ఉపవిద్యా శాఖ అధికారి బి.అప్పారావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండలం తిమ్మాపురం ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థులకు గురువారం సాయంత్రం ప్రధానోపాధ్యాయు రాలు సూర్యమంగా ఆధ్వర్యంలో ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, విద్యామంత్రి బొత్స సత్యనారాయణ సారధ్యంలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నతంగా తీర్చిదిద్దడం జరిగిందని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని ఆశ కలిగేటట్లు తీర్చిదిద్దారని అన్నారు. సర్పంచ్ కర్రి సత్యనారాయణ ఎంపీటీసీ దివానం, ఆదర్శ విద్యా సంస్థల అధినేత నల్లపురాజు రామరాజు, స్కూల్ కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరావు, నానాజీ ఉపాధ్యాయులు రత్నం, సెల్వరాజు తదితరులు ఉన్నారు.

## నేడు ఉత్తరాంధ్రా పార్టీ కేడర్ సభ...

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

175/175 లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులను ఎన్నికలకు సన్నద్ధం చేస్తూ ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేసే ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిసిద్ధం అనే నినాదంతో ఉత్తరాంధ్రా పార్టీ కేడర్ సభ ద్వారా నేరుగా కార్యకర్తలతో, అభిమానులతో మాట్లాడనున్నారు. రేపు మధ్యాహ్నం 2గం.కు విశాఖపట్నం, భీమిలి, సంగివలస, అనిట్స్ కాలేజి దగ్గర ఈ సభప్రాంగణం నిర్వహించడం జరుగుతుందని కాయల వెంకటరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రచారమే లక్ష్యంగా సాగనున్న ఈ సభకు లక్షలాదిగా జనం తరలి వస్తారని ఎవ్వరికీ ఎటువంటి ఆటంకం కలగకుండా సభప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చేస్తుంది వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం, ఉత్తరాంధ్ర నుంచి 34 నియోజక వర్గాల కేడర్‌కు సీఎం జగన్ దిశానిర్దేశం చేయనున్నారని వెంకట రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా సులువుగా తీసుకెళ్లటం సీఎం జగన్ నాయకులకు, కార్యకర్తలకు తెలియజేస్తారు. ప్రతిపక్షాలు కుటుంబాలను విడదీసి, ప్రాంతాలను విడదీసి, కులాలను విడదీసి, మతాలను విడదీసి కుట్ర రాజకీయాలు చేస్తున్నారని వెంకట రెడ్డి అన్నారు. విడివిడిగా అయితే జగన్ మోహన్ రెడ్డికి ఉన్న ప్రజా బలాన్ని ఏమీ చేయలేం, రాష్ట్రంలో ప్రజలు 70% పైనా జగన్ మోహన్ రెడ్డితో ఉన్నారని, మిగిలిన 30% మందితో కక్ష పూరిత రాజకీయాలు చేస్తున్నారని, సీఎం జగన్ ఒక్కడినే వస్తానని ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన రండని నా స్టార్ క్యాంపెయిన్‌లు ప్రజలే, నేను నమ్ముకున్నదని ఆ భగవంతుణ్ణి, ప్రజల్ని అని ఒకే ఒక్క నినాదంతో రేపు ప్రజల ముందుకు సీఎం జగన్ రాబోతున్నారని, వైసీపీ పార్టీ రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించి, జగన్ మోహన్ రెడ్డినీ సీఎం చేసే దిశగా అడుగులు వేస్తామని కాయల వెంకట రెడ్డి మాట్లాడారు.

## ఉత్తమ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పేట రిటర్నింగ్ అధికారిని రామలక్ష్మికి ప్రశంసలు...

నక్కపల్లి, జనవరి 26, ప్రభాతవార్త




జాతీయ 14వ ఓటరు దినోత్సవం సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి డిప్యూటీ కలెక్టర్ రామలక్ష్మి ఉత్తమ అధికారిగా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా విజయవాడలో ప్రశంసలు అందుకున్నారు. నూతన ఓటరుల చేర్పింపు తదితర కార్యక్రమాలకు సంబంధించి ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. పాయకరావుపేటకు చెందిన తహశీల్దార్లు రెవెన్యూ సిబ్బంది ఉత్తమ అధికారిగా అవార్డు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం గొప్ప చరిత్రని తహశీల్దార్ అంబేద్కర్ అన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవం

నక్కపల్లి, జనవరి26, ప్రభాతవార్త

మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ నాయకుల చిత్రపటాలకు తహశీల్దార్ అంబేద్కర్, ఎండిఓ వి.శ్రీనివాసరావు, ఉప తహశీల్దార్ ఎం.వి.నీరజ, ఎంఈఓ నరేష్‌లు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ గీతాలను ఆలపించి తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్దార్ అంబేద్కర్, ఎండిఓ కార్యాలయం ఎదుట ఎండిఓ వి.శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై ఏ.విభీషణ రావు, సబరిజిస్టర్ కార్యాలయం వద్ద గౌషా బేగం, నక్కపల్లి సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ అప్పన్న, నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి వద్ద సూపర్నెంట్, నీటిపారుదల శాఖ కార్యాలయం వద్ద డిఈ, నక్కపల్లి సచివాలయం వద్ద కార్యదర్శి పివిపి రాజశేఖర్‌లతో పాటు అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని ఉన్నత ఎలిమెంటరీ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల పలు ప్రాంతాల్లో ఆయా బాధ్యులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఉపమాక సబ్‌స్టేషన్ వద్ద ఏఈ కృష్ణ, నక్కపల్లి కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపాల్ సలీం జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, పొడగట్ల పాపారావు, ఎంపీటీసీ సభ్యులు ఎల్.చంద్రరావు మెరుగు నాగేశ్వరరావు, గంటా తిరుపతిరావు, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, సభ్యులు గొడుగుల బంగార్రాజు, సురేష్ లతోపాటు ప్రధానోపాధ్యాయులు ఆర్‌ఐ కన్నబాబు, గణాంక శాఖ అధికారి రమణి, వీఆర్వో సంఘ నాయకులు కామరాజు, వసంతరావు, రాజబాబు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, మూర్తి, ఎలక్షన్ డిటి తాతాచార్యులు, ఈవోపిఆర్‌డి బి.సత్యనారాయణ తదితరులు ఉన్నారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తహశీల్దార్ అంబేద్కర్, ఎండిఓ వి.శ్రీనివాసరావులు వివరించారు. గణం అనగా ప్రజలని, తంత్రం అనగా పాలన అని ప్రజల చేత ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నుకోబడిన రాష్ట్రపతిని కలిగియుండడమే గణతంత్రమని అన్నారు. పెద్ద బోదిగలం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ జండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఫల్గుణరావు, రమేష్ బాబు, హెడ్ కానిస్టేబుల్ కిషోర్, వెంకట్రావు, బంగారి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ పతాకావిష్కరణ చేసిన కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

### పోలీసు వందనం స్వీకరణ -75సం.ల క్రితం ఇదే రోజు రాజ్యాంగం అమలులోనికి వచ్చింది -అనకాపల్లి జిల్లాలో వైభవంగా గణతంత్ర దినోత్సవం -అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాలు

అనకాపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన 75 గణతంత్ర దినోత్సవ సభలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జాతీయ పతాకను ఎగురవేశారు. అనంతరం ఆయన పోలీసు వందనం స్వీకరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన సందేశం ఇస్తూ 75 సం.ల క్రితం ఇదే రోజున మన రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చుకున్నామని తెలిపారు. జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తరువాత జిల్లా ప్రగతిని గురించి వివరించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన శకటాల ద్వారా ఆయా శాఖల ఉద్దేశాన్ని, నిర్వహిస్తున్న సంక్షేమం, అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు గూర్చి తెలిపే శకటాలను ప్రదర్శించారు. అనంతరం అనకాపల్లి డిఏవి హైస్కూల్, పినమడక ఏబిఎస్ స్కూల్, కసింకోట సెయింట్ జాన్స్ హైస్కూల్, సబ్బవరం, వడ్డాది కేజీబీవీ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. వ్యవసాయ, పశుసంవర్ధక, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ) జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) విద్యాశాఖ, ఎన్నికల నిర్వహణపై రెవిన్యూ శాఖ మత్స్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గృహ నిర్మాణ శాఖ, వైద్య శాఖ, దిశ, మొదలగు శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను శకటాల ద్వారా ప్రదర్శించారు. వివిధ శాఖలు ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందించే సహాయ సహకారాలను గూర్చి ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను సందర్శించారు. అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాలను నివారించే విధానాన్ని గూర్చి అద్భుతంగా ప్రదర్శించారు. తరువాత వివిధ శాఖల జిల్లా అధికారులకు, ఆయా శాఖల ద్వారా ఉత్తమ సేవా ప్రతిభ కనబరిచిన అధికారులు ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.వి మురళీకృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, ఏఎస్‌పిలు అధిరాజ్ సింగ్ రాణా, విజయభాస్కర్ అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్‌రాజ్, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి ఆర్డీవో ఏ.చిన్నికృష్ణ డి.ఎస్.పి. సుబ్బరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డిజైర్ సొసైటీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



గాజువాక, జనవరి 26,ప్రభాతవార్త

గాజువాక అఫీషియల్ కోలనీ డిజైర్ సొసైటీలో గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జెండా ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1950 సం.లో జనవరి 26న అమలులోకి వచ్చిన శుభ దినం అని అన్నారు. దేశ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో డిజైర్ సొసైటీ మేనేజర్ లక్ష్మణ్,రజిని తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలి



గాజువాక, జనవరి 26,ప్రభాతవార్త

యువత ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని, నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని ఆంధ్రప్రదేశ్ విశ్రాంత డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ నండూరి సాంబశివరావు అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో శుక్రవారం జరిగిన 75వ, గణతంత్ర దినోత్సవ సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ యువత దేశ సౌభాగ్యానికి పాటుపడాలని, స్ఫూర్తినిచ్చే వారి జీవితాలను గురించి తెలుసుకోవాలని అన్నారు. భారత రాజ్యాంగ ఆదర్శాలను సాధించడానికి అంతా చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన అన్నారు. అంతకుముందు ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డా.సిస్టర్ ప్రేమకుమారి, కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, ఇతర సిస్టర్స్, అధ్యాపకులు, విద్యార్థినులు, జాతీయ సేవా పథకం వాలంటీర్లు, ఎన్. సి.సి. క్యాడెట్స్ పాల్గొన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో జాతీయస్థాయిలో ప్రతిభ చూపిన వారిని ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలతో సాంబశివరావు సత్కరించారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## పెదగంట్యాడలో ఘనంగా గణతంత్ర వేడుకలు



గాజువాక, జనవరి 26,ప్రభాతవార్త

పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్ వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారిటిపూడి పరదేశి ఆధ్వర్యంలో దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పొందుపరిచి రోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గాజువాక నియోజవర్గ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి చేతుల మీదగా పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని పొందుపరిచిన సందర్భంగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని పొందుపరచడానికి ఎంతోమంది మేధావులు జాతీయ నాయకులు సలహాలు సూచనలు మేరకు రెండు సంవత్సరాల 11నెల 18 రోజులు కాల వ్యవధిలో రాజ్యాంగాన్ని రచించి దానిని పార్లమెంట్లో అమ్ములు పరిచారని, ఆ రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు ఎస్సీ బీసీ మైనార్టీ సామాజిక వర్గాల వారందరు లబ్ధి పొందుతున్నారని అన్నారు.మారిటిపూడి పరదేశి, గంట్యాడ గురుమూర్తి, కార్పొరేటర్లు రాజన్ రామారావు, భూపతిరాజు సుజాత, బొడ్డు నరసింహ పాత్రుడు, మహమ్మద్ ఇమ్రాన్, మాజీ డిసిఎం చైర్ పర్సన్ పల్లా చిన్న తల్లి, ధర్మాలశ్రీనివాసరెడ్డి, నాయకులు భూపతి రాజు శ్రీనివాస్, గొందేసి శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఘనంగా 75వ భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలు



గాజువాక, జనవరి 26, ప్రభాతవార్త

నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు ఆధ్వర్యంలో 60వ వార్డు ఇందిరా కాలనీలో గల అంగన్వాడి పాఠశాల నందు శుక్రవారం 75వ భారతదేశ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భారతదేశ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనాలు స్వీకరించి అనంతరం అంగన్వాడి విద్యార్థులకు పండ్లను మిఠాయిలను పంచిపెట్టి గణతంత్ర వేడుకల విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాజిమ్ శ్రీను (బిల్డర్ శ్రీను) మదక శ్రీనివాసరావు, బత్తిన దుర్గాప్రసాద్, ఆర్ శ్రీను, కె మణి, గోవిందరాజు పలువురు అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించటమే యూకో బ్యాంక్ లక్ష్యం




గాజువాక,జనవరి 26, ప్రభాతవార్త

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని యూకో బ్యాంకు రిజినరల్ డిప్యూటీ సర్కిల్ హెడ్ ఆంధ్ర, తెలంగాణ బి.మోతీలాల్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ శాఖ 40వ ఏళ్ల ఆవిర్భవ దినోత్సవ వేడుకలు స్టీల్‌ప్లాంట్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తమ ఖాతాదారులకు అందిస్తున్న సేవలను వివరిస్తూ, అందరి మన్ననలు పొందామన్నారు. ఇళ్లు, విద్య, పర్సనల్, వాహనాల లోన్లను తక్క వతే ఇచ్చి ఖాతాదారుల మన్ననలు పొందుతున్నామని, ఈ సేవలను మరింత విస్తృతం చేస్తామన్నారు. మేనేజర్ బి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ అఫ్లూడ్ ప్రాజెక్టు హోం లోన్ ఒక్కరోజులోనే చేస్తామన్నారు. ఖాతాదారుల సహాయార్థం తమ సిబ్బంది నీతి, నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. ఒక్కు ఖాతాదారుడు కూడా ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత యూకో బ్యాంకుదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఖాతాదారులను సత్కరించారు. కార్యక్ర మంలో బ్యాంకు అధికారులు, ఉక్కు అధికారులు ఆర్సీ. శర్మ, కె.సంజీవరావు, సేగల్, స్టీల్‌ప్లాంట్ సీఐ వి.శ్రీనివాసరావు, కార్మిక నాయకులు మంత్రి రాజశేఖర్, డి.ఆదినారాయణ, జె.అయోధ్యరాం, నీరుకొండ రామచంద్రరావు పాల్గొన్నారు.

## కోరమండల్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



గాజువాక,జనవరి 26,ప్రభాతవార్త

వైజాగ్ కోరమండల్‌లో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ప్రెసిడెంట్ ఎం.జ్ఞానసుందరం హాజరై జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించారు. కంపెనీలోని అన్ని విభాగాల నుంచి శకటాలు కవాతు నిర్వహించడం జరిగింది. పరిసర ప్రాంతాలనుండి ప్రభుత్వ పాఠశాల పిల్లలు దేశభక్తి పాటలు, నృత్యాలు నిర్వహించారు.సెక్యూరిటీ పరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ కోరమండల్ సెక్యూరిటీ టీం నిర్వహించారు. ఉద్యోగులకు రివార్డులు, సెక్యూరిటీ వారికి శౌర్య పురస్కారాలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎం హెచ్ఆర్అండ్ఏ శ్రీనివాసరావు, హెచ్ఓడిఎస్ఎస్ఈ నారాయణ పాత్రుడు, 250 మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు.


## గాజువాక తెదేపా కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



గాజువాక,జనవరి 26,ప్రభాతవార్త

పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత మహానుభావుల ప్రాణ త్యాగాలు, అలాగే ఎందరో మహానుభావుల జీవితాలు కారాగారాలకు అంకితమై వారి వారి త్యాగ ఫలాలే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛాయుత జీవితాలు అని అన్నారు. మనకు స్వాతంత్ర్యం 1947 లో వచ్చిన అప్పుడు మనకి సొంత రాజ్యాంగం లేదు బాబా సాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో అప్పటి జాతీయ నేతలతో ఒక కమిటీ ఏర్పాటు చేసి భారతదేశానికి ఒక సొంత రాజ్యాంగాన్ని రచించి 1950 జనవరి 26న అమలులోకి తీసుకు రావడం జరిగింది. అందుకే మనం ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా మాజీ సైనికుల విందుల రాజు, కాసుల సింహాద్రి, మరికొండదాసు సన్మానించారు. వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు

## అంబేద్కర్ స్ఫూర్తిని పాఠ్యపుస్తకాలలో ముద్రించాలి



నర్సీపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

అంబేద్కర్ స్ఫూర్తిని పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలని దళిత ఐక్యవేదిక నాయకులు కోరారు. శుక్రవారం నర్సీపట్నం అబీద్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి రిపబ్లిక్ డే రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ హక్కులను చట్టాలని రాయితీలను ఓటు హక్కు మహిళలకు సమానత్వం, అలాగే రాజ్యాంగంలో అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సమన్యాయం జరగాలనే ఉద్దేశంతో రాజ్యాంగాన్ని పొందుపరిచిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఆయన ఆశయాలను ఆలోచన విధానాన్ని అణగారిన వర్గాలకు మేలు జరగాలనే ఉద్దేశంతో రాజ్యాంగాన్ని రచించిన రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించడం సరికాదన్నారు. రాజ్యాంగ హక్కులను రాజకీయ పార్టీలకు అనుకూలంగా మలుచుకోవడం రాజ్యాంగ వ్యతిరేకమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాజ్యాంగ స్ఫూర్తిని చరిత్రను పాఠ్యపుస్తకాలలో ముద్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు, సీనియర్ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మాతాడ సహదేవుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు కోడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ



నర్సీపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలో పారిశుద్య కార్మికులకు రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని చీరలు, తువ్వాలు, కొబ్బరినూనె, సబ్బులు, పంపిణీ చేశారు. 90 మంది కాంట్రాక్ట్ పారిశుద్య కార్మికులకు, 18 మంది రెగ్యులర్ కార్మికులకు, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వీటిని పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కమిషనర్ రవిబాబు, వైస్ చైర్మన్ కొనేటి రామకృష్ణ కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, మాక్రెడ్డి బుల్లిదొర, కో ఆప్షన్ కౌన్సిలర్లు ఎండి భాష, షేక్ రోజా, సానిటరీ ఇన్‌స్పెక్టర్ వి.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా తిరుగుబాటును ఊహించే జగన్ దిగిపోవడానికి సిద్ధమంటున్నారు

### తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సివేరి దొన్నుదొర



అరకులోయ, జనవరి 26, ప్రభాతవార్త

రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటమైతే తప్పదని, దానికంటే ముందు ప్రజా తిరుగుబాటును ఊహించి ముందే దిగిపోతానని జగన్ చెబుతున్నట్టు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి సివేరి దొన్నుదొర అన్నారు. శుక్రవారం సీఎం జగన్ కృత్రిమంగా ఏర్పాటు చేసుకున్న మీడియా చర్చా గోష్టిలో ఆడిన మాటలపై దొన్నుదొర విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్నే నమ్మండని, మిమ్మల్ని నమ్ముకున్నానని నాడు చెప్పిన జగన్, నేడు సంతోషంగా దిగిపోతానని డ్రామాలు, కట్టుకథలు అల్లుతున్నారని ఆయన మండిపడ్డారు. ఓటమిని ఒప్పుకుంటూనే ప్రజల్లో వచ్చినటువంటి తిరుగుబాటుని ఊహించే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని ఆయన అన్నారు. ఇప్పటిదాకా ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 10 లక్షల కోట్లు పైగా అప్పులు చేసి ప్రజలపై భారం మోపారన్నారని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రానికైనా రాజధాని ప్రధానంగా ఉంటుందని, జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు ఆలోచన వలన రాజధాని లేనటువంటి రాష్ట్రంగా ఏపీని మార్చేసారన్నారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి అధికారం ఇచ్చినందుకు రాష్ట్ర ప్రజలంతా మోసపోయారని ఆయన చెప్పారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ప్రతిదీ కూడా అవినీతితో కూడుకున్నదని, తప్పుడు ఆలోచన విధానాలని అందుకే పాత్రికేయు లు వీటిపై ప్రశ్నిస్తారన్న ఉద్దేశంతోనే ప్రెస్ సమావేశం పెట్టలేకపోతున్నారన్నారు. విద్య గురించి గొప్పగా మాట్లాడే సీఎం, ఆంధ్రప్రదేశ్‌లో విద్యావ్యవస్థ 2018 నాటికి మూడో స్థానంలో ఉంటే నేడు 19వ స్థానానికి ఎందుకు పడిపోయిందో చెప్పగలరా? అని ఆయన ప్రశ్నించారు. 2022-23 గాను కేంద్రం విడుదల చేసిన ఫౌండేషన్ లర్నింగ్ మరియు న్యూమరస్ నివేదిక ప్రకారం దేశంలోనే ఏపీ 29వ స్థానంలోకి దిగజారిందన్నది నిజమా? కాదా? అని ఆయన అన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేటర్ విద్య అందించే బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని రద్దుచేసి సుప్రీంకోర్టు వరకు వెళ్లి, విద్య వ్యవస్థను ఉద్ధరించిందేమిటన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ఉంటే గిరిజన బిడ్డలకి ఎంతో ఉపయోగకరంగా ఉండేదని నేడు గిరిజన ద్రోహిగా దాన్ని రద్దుచేసారన్నారు. ఈ సమావేశంలో అరకు మాజీ సర్పంచ్ పాంగి సుబ్బారావు, వార్డు సభ్యులు త్రినాథ్, మాజీ ఎంపీటీసీ వెంకట్రావు, టిడిపి సీనియర్ నాయకులు రాజారావు, చందు పాడి, కొర్ర భీమన్న, సుబ్బారావు, చిరంజీవి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### వాడ వాడలో రెప రెప లాడిన మువ్వెన్నెల జెండా



వి.ఆర్.పురం, జనవరి 26, ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం 75.వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడలో మువ్వెన్నెల జండా రెప రెప లాడింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీధర్, ఎం.పి.డి.ఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఫణీంద్ర, వెలుగు కార్యాలయంలో ఎపిం కిషోర్, అటవిశాఖ కార్యాలయంలో అటవిశాఖ అధికారి శ్రీనివాస్ రావు, ఎ.ఎస్.డి.ఎస్ కార్యాలయంలో డైరెక్టర్ వి.గాంధీ బాబు, వి.ఆర్.పురం రాజీవ్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు అండిమేలి లీలా కృష్ణలు మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి, మువ్వెన్నెల జెండాలను ఎగురవేశారు.వీటితోపాటు వివిధ ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని మువ్వెన్నెల జెండాలను ఎగురవేశారు. ఎంపిపి కారం లక్ష్మీ, జడ్.పిటిసి వాళ్ళ రంగారెడ్డి, స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, పుర ప్రముఖులు ముత్యాల రామారావు, పూనెం సత్యనారాయణ, ములకాల సాయికృష్ణ, మామిడి రాజు, మాచర్ల గంగయ్య, చిక్కాల బాలు, బొడ్డు సత్యనారాయణ, మాదిరెడ్డి సత్తిబాబు, పంకు సత్తిబాబు, బురకా కాన్నారావు, పాయం రామారావు, బొర్రా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పి.ఎం స్వామికి ఉత్తమ ప్రతిభా పురస్కారం




ఎటపాక, జనవరి 26, ప్రభాతవార్త

ఎటపాక మండల వైఎస్సార్ క్రాంతి పథం ఏ.పి.ఎం జి.ఆర్.కె స్వామికి స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాల అమలులో మెరుగైన సేవలు అందించినందుకు గాను 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం చింతూరు ఆర్డీఓ చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభా పురస్కారం అందించారు. అనంతరం ఏ.పి.యం స్వామి అభినందనలు తెలియజేశారు.

## వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..



ఎటపాక, జనవరి 26, ప్రభాతవార్త

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా వాడవాడలా మువ్వెన్నాల జెండా రెపరెపలాడింది. పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రవేట్, స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ గొప్పతనం దేశ స్వాతంత్ర్యం గురించి విద్యార్థులకు వివరించారు. మహాత్ముల త్యాలగ ఫలితమే ఈ దేశ స్వాతంత్రం అని అటువంటి వారి గొప్పతనం గురించి ఎప్పుడు గుర్తుంచుకోవాలని అన్నారు. అలాగే భావిభారత పౌరులుగా మీరు దేశానికి కీర్తి ప్రతిష్టలతో పాటు దేశానికి గొప్ప సేవలు అందించాలి అని అన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. యువత సన్మార్గంలో నడవాలని చెడు మార్గాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు,గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పీఎం పాలెం, జనవరి 26, ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పౌర సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఆదిత్య నగర్‌లో గల బయపల్లి రెసిడెన్సీ ఆవరణలో పతాకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగోతి సూర్యప్రకాష్ పతాకావిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవ విశిష్టత గురించి ప్రసంగించారు. తదుపరి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.బ్రహ్మాజీ, గౌరవ అధ్యక్షులు యల్లపు ఈశ్వరరావు ఉపాధ్యక్షులు బెల్లపు పాపారావు, కార్యదర్శి శ్రీపాద వెంకట రమణ, కోశాధికారి జగన్ మోహన్ చౌదరి, ఆర్గనైజింగ్ కార్యదర్శి వంటాకుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పోలిశెట్టి నాగేశ్వర రావు, నూకవరపు బాబ్జీ, బయపల్లి సతీష్ కుమార్, టి.మోహనరావు, డాక్టర్ ఎస్.రమేష్, డాక్టర్ బి యన్ రావు, టి. ఆశాస్వరూప్, మామిడి సతీష్, ఆశాజ్యోతి, యమ్ వరలక్ష్మి, దువ్వి శ్రీనివాస్, దువ్వి కావ్య, యస్ కె కరీమ్, పి అప్పన్న, కె. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్‌లో గణతంత్ర దినోత్సవాలు



పీఎం పాలెం, జనవరి 26, ప్రభాతవార్త

విశాఖపట్నం, నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి దేశభక్తితో భారత గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొన్నది. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి జనరల్ మేనేజర్ కె రాధాకృష్ణన్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. రాధాకృష్ణన్ ఉద్యోగులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నివారించగల అంధత్వాన్ని తొలగించడంలో, నేత్ర సంరక్షణ నిర్వహణలో సమాజానికి శంకర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను వివరించారు. ఆసుపత్రి పురోభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వాములై, నిబద్ధతతో ఆసుపత్రి ఎదుగుదలకు ఎనలేని సహకారం అందిస్తున్నారని, సమాజానికి సేవ చేసే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ టి రవీంద్ర, డాక్టర్ శిరీష, డాక్టర్ సుపర్ణ, డాక్టర్ సీత, కె బంగారు రాజు, డిజిఎం (పిఆర్), రమేష్ కుమార్, డిజిఎం, ఎస్కెఎల్ రావు, ఎన్ఎల్కె శాస్త్రి, పద్మావతి, అధిక సంఖ్యలో ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున -అభివృద్ధి, సంక్షేమంలో అన్ని వర్గాలకు సమున్నత స్థానం కల్పించామని ఉద్ఘాటన -జిల్లా ప్రగతి నివేదికను, అభివృద్ధి అంశాలను వివరించిన జిల్లా కలెక్టర్ -ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన.. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీసు బ్యారెక్స్ మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పోలీసు రక్షక దళాలు, ఎన్.సి.సి. క్యాడెట్లు చేసిన విన్యాసాలు, మార్చ్ ఫాస్టు, గౌరవ వందన తదితర అధికారిక ప్రక్రియల నడుమ గణతంత్ర వేడుకలు ఆద్యంతం ఉత్సాహ భరితంగా సాగాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, జిల్లా యంత్రాంగం సాధించిన ప్రగతి అంశాలను తెలుపుతూ సాగిన శకటాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. విశాఖపట్టణం జిల్లా నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు, అధికారులు, స్వాతంత్ర్య పోరాట సమరయోధులు, త్రివిధ దళాల అధికారులు, న్యాయ వ్యవస్థ ప్రముఖులు, పోలీసు అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం, వివిధ సంస్థల ప్రతినిధులు, సామాజిక సేవా కార్యకర్తలు, పాత్రికేయులు, విద్యార్థులు ఉత్సాహంగా భాగస్వామ్యమయ్యారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక పోలీసు బ్యారెక్స్ మైదానంలో వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలోని పోలీసు దళం కలెక్టర్‌కు సెల్యూట్ సమర్పించగా బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించింది. పరేడ్ కమాండర్ స్వాగతం మేరకు జిల్లా కలెక్టర్ పరేడ్ మైదానాన్ని సందర్శించి పోలీలు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అతిథి సభా వేదిక వద్దకు చేరుకోగా పోలీసు దళాలు కవాతు నిర్వహించాయి.

### అభివృద్ధి.. సంక్షేమంలో అన్ని వర్గాల ప్రజలకు సమున్నత స్థానం...

కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రగతి నివేదికను కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున సభా వేదిక నుంచి చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టామని, అర్హులైన వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందజేశామని పేర్కొన్నారు. అటు అభివృద్ధిలోనూ, ఇటు సంక్షేమంలోనూ అన్ని వర్గాలకు సమున్నత స్థానం కల్పించామని వివరించారు. సమ్మిళిత విధానాలతో అన్ని వర్గాల ప్రయోనాలకు పెద్దపీట వేశామని, ఎన్నో అంశాల్లో విశేషమైన ప్రగతి సాధించామని ఉద్ఘాటించారు. బలహీన వర్గాల వారికి అండగా ఉన్నామని, మహిళలకు అన్ని విధాలా తోడుగా నిలిచామని కలెక్టర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ప్రగతి నివేదికలో విపులంగా వివరించారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధులు, పద్మ అవార్డుల గ్రహీతలు, వివిధ రంగాల్లో విజేతలు, వివిధ వర్గాల ప్రముఖులను, జిల్లా అధికారుల వద్దకు కలెక్టర్ వెళ్లి చిరునవ్వుతో పలకరించి పరిచయం చేసుకున్నారు.

### ప్రతిభా పురస్కారాలు ప్రదానం..

వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన సేవకులకు, అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రతిభా పురస్కారాలను అందజేశారు. జిల్లాలో వివిధ శాఖల్లో పని చేస్తున్న 513 మంది అధికారులు, సిబ్బంది ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు.

### స్టాళ్ల సందర్శన.. అభివృద్ధి అంశాలపై కలెక్టర్ ఆరా..

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. డిఆర్డిఏ, డ్వామా, మహిళా శిశు సంక్షేమం, సాంఘిక సంక్షేమం, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలు, ఔషద నియంత్రణ, పరిపాలన, సమగ్ర శిక్ష, ఎస్.సి.కార్పొరేషన్, అటవీ, వ్యవసాయం, పశు సంవర్ధక, జిల్లా వైద్య ఆరోగ్య తదితర శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేయగా ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.

### 9,281 మంది లబ్ధిదారులకు రూ.45.20 కోట్ల పంపిణీ..

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా స్త్రీనిధి కింద 5,002మంది లబ్ధిదారులకు రూ.25.06 కోట్లు, బ్యాంకు లింకేజీ కింద 2,215 మంది లబ్ధిదారులకు రూ.15.63 కోట్లు, ఆసరా కింద 1,630 లబ్ధిదారులకు రూ.2.20 కోట్ల విలువ గల నమూన చెక్కులను కలెక్టర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే ఉన్నతి పథకం ద్వారా 123 మంది లబ్ధిదారులకు రూ.61 లక్షలు, పిఎంఇజిపి కింద 30 మంది లబ్ధిదారులకు రూ.1.26 కోట్లు, పిఎంఎఫ్ఎంఇ కింద 8 మంది లబ్ధిదారులకు రూ.14 లక్షలు, మహిళాశక్తి పథకం ద్వారా రూ.30వేల విలువ గల ఆటోను వెరశి 9,009 మందికి రూ.44.93 కోట్లను కలెక్టర్ ఈ సందర్భంగా లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా ఎస్.సి.కార్పొరేషన్ ద్వారా 272 మంది లబ్ధిదారులకు రూ.27 లక్షలు విలువ గల విత్తనాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

### సాంఘిక సంక్షేమ ఆధ్వర్యంలో...

సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగనన్న వసతి దీవెన కింద 43,938 మంది లబ్ధిదారులకు రూ.41.17 లక్షలు, విద్యా దీవెన కింద 44,712 మంది తల్లుల ఖాతాల్లో రూ.128 కోట్లు, విదేశీ విద్యా దీవెన కింద 21 మందికి రూ.4.45 కోట్లు అన్ని విడతల్లో కలిపి సమకూర్చిన చెక్కులను కలెక్టర్ సంబంధిత లబ్ధిదారులకు అందజేశారు.ఈ వేడుకల్లో శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, పోలీసు కమిషనర్ ఎ.రవి శంకర్, జాయింట్ కలెక్టర్ కెఎస్. విశ్వనాథన్, డీసీపీ కె.శ్రీనివాసరావు, జీవిఎంసి కమిషనర్ సీఎం.సాయి కాంత్ వర్మ, జిఎస్టీ కమిషనర్ ఓ.ఆనంద్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్,జిల్లా పరిషత్ సిఈఓ ఎం. పోలినాయుడు, డిఈఓ కె.చంద్రకళ, సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు కె.రామారావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె.అప్పలస్వామి, డిఎంహెచ్ఓ డా.పి.జగదీశ్వరరావు, ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం, జాతీయ పర్యాటక దినోత్సవం




విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ జాతీయ ఓటర్ల దినోత్సవం, నేషనల్ టూరిజం డే అనే రెండు ముఖ్యమైన జాతీయ కార్యక్రమాలను జరుపుకోవడం ద్వారా ఒక ముఖ్యమైన సందర్భాన్ని గుర్తించింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలకు కట్టుబడి, ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లోని అంకితభావంతో పనిచేసే సిబ్బంది, ఔత్సాహిక విద్యార్థులు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పాటించారు. ప్రిన్సిపల్ డా.కె. వెంకటరమణ ఆధ్వర్యంలో విద్యాసంస్థ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞను ఘనంగా నిర్వహించారు. డా.వెంకటరమణ ప్రజాస్వామ్య భూభాగాన్ని రూపొందించడంలో ఓటర్ల కీలక పాత్రను నొక్కిచెప్పారు మరియు ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనడం, ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. భారత ఎన్నికల సంఘం 2011 నుండి జనవరి 25ని జాతీయ ఓటరు దినోత్సవంగా తన వ్యవస్థాపక దినోత్సవంతో పాటిస్తోంది. సార్వత్రిక పెద్దల ఫ్రాంచైజీని సాధించడం అనే అంతిమ లక్ష్యంతో ముఖ్యంగా యువతలో ఓటరు నమోదును పెంపొందించడం విస్తృత లక్ష్యం. అవగాహన పెంపొందించడం మరియు ఎన్నికల ప్రక్రియలో ప్రభావవంతమైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా భారత ప్రజాస్వామ్య నాణ్యతను పెంచేందుకు కూడా ఈ చొరవ ఉపయోగపడుతుంది. ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు రోజు చివరి భాగాన్ని జాతీయ పర్యాటక దినోత్సవానికి అంకితం చేస్తూ వేడుకను కొనసాగించారు. గౌరవనీయులైన ఉపాధ్యాయులు ఆర్.రవి, ఎన్. పార్థసారథి, బి.కుముదిని, జాషువా, మన సమాజంలో పర్యాటకం పోషిస్తున్న కీలక పాత్ర గురించి ప్రేక్షకులకు అవగాహన కల్పించడం ద్వారా రోజు ప్రాముఖ్యతపై అంతర్దృష్టులను పంచుకున్నారు. కృతజ్ఞతలు తెలుపుతూ కంప్యూటర్ లెక్చరర్ దివ్య కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు. ఐక్యత, అహంకారానికి ప్రతీకగా జాతీయ గీతం, ప్రతిధ్వనించే గమనికలతో వేడుక ముగిసింది.ఫుడ్ క్రాఫ్ట్ ఇన్నిట్యూట్, ఈ వేడుకల ద్వారా, విద్య పట్ల తన నిబద్ధతను ప్రదర్శించడమే కాకుండా పౌర బాధ్యతను పెంపొందించడంలో, మన సమాజంలో పర్యాటకం, సాంస్కృతిక, ఆర్థిక ప్రాముఖ్యతను ప్రోత్సహించడంలో దాని పాత్రను హైలైట్ చేసింది.

## వైసీపీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుక...



నక్కపల్లి, జనవరి 26, ప్రభాతవార్త

నక్కపల్లి వైసిపి కార్యాలయం వద్ద 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఎగురవేశారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు గంట తిరుపతిరావు, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, మాజీ సర్పంచ్ ఎల్ఏటి సత్యనారాయణ, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, సురేష్,కర్రి బాబ్జి, పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, ముద్ద శ్రీనుఉన్నారు.

## సీఎం సభను జయప్రదం చేద్దాయి వీసం..



నక్కపలి, జనవరి 26, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల వైకాపాశ్రేణులతో ముఖాముఖిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడేందుకు 27న భీమిలికి సమీపంలో ఏర్పాటు చేసే ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ కార్యకర్తలకు నాయకులకు శుక్రవారం పిలుపు నిచ్చారు. పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు ప్రస్తుతం పాయకరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు కంబాల జోగులు ఇరువురి నాయకత్వంలో ఈ సభకు తరలి వెళ్లాలని కోరారు. నక్కపల్లి మండలం నుంచి 11 బస్సులు 30 కార్లు తోపాటు ప్రత్యేక వాహనాల్లో తరలివెలను ఉన్నామని రామకృష్ణ చెప్పారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, జిల్లా పార్టీ కార్యదర్శి లొడగల చంద్రరావు, పిఏసి ఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, పొడగట్ల పాపారావు, ఎంపిటిసి గంట తిరుపతిరావు, వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు, సురేష్, ప్రకాష్, జిల్లా పార్టీ సభ్యులు తుమ్మకల్పన, ఎల్ఏటి సత్యనారాయణ ఉన్నారు.

# ఉద్యోగులు తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలి

## ఎన్‌విబిడిసిపి డిప్యూటీ డైరెక్టర్ రామనాధం



విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

ఉద్యోగులు తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని ఎన్‌విబిడిసిపి డిప్యూటీ డైరెక్టర్ రామనాధం అన్నారు. జిల్లా మలేరియా అధికారి కార్యాలయంలో శుక్రవారం ఉదయం జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్త్ డిపార్ట్మెంట్ పూర్తిగా సేవారంగం లోని వస్తుందని ప్రతి ఉద్యోగి తన విధులను పూర్తిస్థాయిలో నిర్వర్తించి దేశ పురోభివృద్ధిలో భాగంగా కావాలన్నారు. ఈసందర్భంగా వివిధ హోదాల్లో పనిచేస్తున్న సిబ్బందికి మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. సబ్ యూనిట్ ఆఫీసర్ నాగ శ్రీను, సూపర్వైజర్ జి రామినాయుడు, హెల్త్ అసిస్టెంట్ బి రాజేష్ ల్యాబ్ టెక్నీషియన్ గోవింద్, ఎంటిఎస్ భవాని, ఏఎల్ఓ స్టాఫ్ రాంబాబులకు మెరిట్ సర్టిఫికెట్లు డిప్యూటీ డైరెక్టర రామనాధవం చేతుల మీదుగా అందజేశారు. సబ్ యూనిట్ ఆఫీసర్ నగేష్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఎం తులసి, ఫైలేరియా సెంట్రల్ కన్సల్టెంట్ లక్ష్మణ్ మలేరియా స్టేట కన్సల్టెంట్ కొండారెడ్డి, పలువురు అధికారులు హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# జ్యువెలరీ ప్రదర్శన ప్రారంభించిన ఎంపీ ఎంవీవీ

ఆరిలోవ, జనవరి 26, ప్రభాతవార్త



పీఎంజే జ్యువెల్స్ శుక్రవారం వైజాగ్‌లో హాఫ్ సారీ అండ్ వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్‌ను ఆవిష్కరించారు. వైజాగ్ లోని వరుణ్ బీచ్ వేదికగా హెూటల్ నోవాటెల్‌లో ఈ నెల 26 నుంచి 28వ తేది వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అత్యుత్తమ ఆభరణాలు శ్రేణితో 10వేలకు పైగా హ్యాండ్‌క్రాఫ్ట్ డిజైన్లను ప్రదర్శిస్తుందని ఈ ఆవిష్కరణకు విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ, మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరు కాగా, వారితో పాటు పీఎంజే జ్యువెల్స్ ఏపీ స్టేట్ హెడ్ హైదర్ ఆలీ, ఆనంద్ జిలగం తదితరులు పాల్గొన్నారు. 3 రోజుల ప్రదర్శనలో భాగంగా సంప్రదాయం, సమకాలీన డిజైన్‌లతో ఆకర్షణీయమైన హస్తకళా ఆభరణాలు కొలువుదీరాయని, ఈ ప్రదర్శన ఆభరణ ప్రియులకు, వధువులకు ఒక ప్రత్యేకమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని ఎగ్జిబిషన్లో ప్రతి తరానికి, అన్ని వేడుకలకు సంబంధించిన ఆభరణాలను ప్రదర్శిస్తుందని బంగారం - వజ్రాలతో కూడిన ఈ వివాహ ఆభరణాల శ్రేణి రోజువారీ దుస్తులు, పండుగల డిజైలతో ఆకట్టుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.

# ఎంపీ ఎంవీవీ చేతుల మీదుగా మసీదు మొదటి అంతస్తుకు శంకుస్థాపన

ఆరిలోవ, జనవరి 26, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవ ఆఖరిబస్టాండ్ వద్ద ఉన్న మసీదు మొదటి అంతస్తుకు వార్డు ఇంచార్జ కెల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ఆయన చేతులు మీదుగా మసీదు మొదటి అంతస్తు 25 లక్షల రూపాయలతో మైనార్టీ నిధులతో శంకుస్థాపన చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముస్లీం రాష్ట్ర నాయకులు ఫరుకీ, కార్పొరేటర్ బర్కత్ ఆలీ, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు అసెంబ్లీ స్థానాన్ని యాదవులకు కేటాయించాలి

## ఉత్తరాంధ్ర యాదవ సంఘాల ఐత్యవేదిక డిమాండ్

ఆరిలోవ, జనవరి 26, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 12శాతం మంది యాదవులు ఉండగా రాజకీయ పార్టీలు యాదవుల్ని ఓటర్లుగా మాత్రమే చూస్తున్నారని.. నాయకులగా ఎదిగే అవకాశం ఉన్న కొన్ని నియోజకవర్గంలో నాయకత్వాన్ని తగ్గించే దిశగా పనిచేస్తున్నారని ఉత్తరాంధ్ర యాదవ సంఘాల ఐక్యవేదిక నాయకులు అవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రతి జిల్లా నుంచి రెండు అసెంబ్లీ స్థానాలను యాదవులకు కేటాయించాలని, ఉత్తరాంధ్రలో ఉన్న పార్లమెంట్ స్థానంలో ఒక పార్లమెంట్ స్థానాన్ని ఖచ్చితంగా యాదవులకి ప్రకటించాలని డిమాండ్ చేశారు. విశాఖ తూర్పులో 75వేల యాదవులు ఓటర్లు, నగరంలో మొత్తం సుమారు రెండు లక్షల 50వేల మంది యాదవ సామాజిక వర్గం ప్రజలు ఉన్నారని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తూర్పు లో అసెంబ్లీ స్థానాన్ని యాదవులకు ఖచ్చితంగా కేటాయించాలని లేని యెడల రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి సభ్యులు కోడిబోయిన బాబ్జి, ప్రసాదాల భాగ్యానంద్, బమ్మిడి ఎల్లాజీ, ఒమ్మి శ్రీను, ఒమ్మి చిన్నారావు, ఈగల సత్యం, బొట్టా గణేష్, సర్వసిద్ది వెంకటరమణ, ముద్దాడ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గొలగాని జన్మదిన వేడుకలు



నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ చేసిన గొలగాని

ఆరిలోవ, జనవరి 26, ప్రభాతవార్త

స్థానిక 11వ వార్డు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు పెదగదిలి వీకేఆర్ క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం ఆయన బర్త్ డే కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పెదగదిలి గ్రామంలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో నిరుపేదలకు ఆయన చేతులు మీదుగా వస్త్రాలు పంపిణీ, అన్నదాన కార్యక్రమం చేశారు.

# విశాఖ పోర్టు అథారిటీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## 2023-24లో 80మిలియన్ టన్నులు-2027నాటికి 100మిలియన్ టన్నుల సరుకు రవాణా లక్ష్యం-పోర్టు చైర్‌పర్సన్ డా.ఎం అంగముత్తు వెల్లడి

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవ వేడుకలను విశాఖ పోర్టు అథారిటీ ఘనంగా నిర్వహించింది అత్యుపాలెం పోర్టు స్టేడియంలో జరిగిన ఈ వేడుకలకు పోర్టు చైర్‌పర్సన్ డా. ఎం అంగముత్తు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీఐఎస్ ఎఫ్ గౌరవవందనాన్ని స్వీకరించి పరేడ్ లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహుతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఏడాది పోర్టు ఎంతో ప్రత్యేకమైనదని దేశం 75వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న వేళ విశాఖ పోర్టు అథారిటీ 90వ ఆవిర్భావ దినోత్సవం ఏడాది జరుపుకుంటోందని అన్నారు. పోర్టు కార్యకలాపాలలో విశాఖ వాసులను కూడా మమేకం చేసే దిశగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. 2023-24ఆర్థిక సంవత్సరంలో పోర్టు 80మెట్రిక్ టన్నుల సరుకు రవాణా కు చేరుకుంటుందని అన్నారు. 2027 నాటికి 100మిలియన్ టన్నుల సరుకు రవాణా చేస్తామని స్పష్టం చేశారు. విశాఖ పోర్టు ఆథారిటీ ఎన్ హెచ్ ఏ ఐ, రైల్వే తో కలిసి మౌలిక వసతుల అభివృద్ధి కోసం 300కోట్లకు పైగా వెచ్చిస్తోందని ఇది కేవలం పోర్టు అభివృద్ధి కోసం మాత్రమే కాక విశాఖ వాసుల అవసరాలకు తగిన విధంగా ఉంటాయని పేర్కొన్నారు. విశాఖ వివిధ ప్రాజెక్టులకు సామాజిక బాధ్యతలో భాగంగా అవసరమైన నిధులను కేటాయిస్తూ ప్రభుత్వంతో సమన్వయంతో పని చేస్తోందని వెల్లడించారు. విశాఖ పోర్టు కీలకమైన విభాగాలలో ప్రగతి సూచీలను పాటిస్తూ దేశంలోనే అత్యుత్తమైన పోర్టుగా ఎదిగేందుకు కృషి చేస్తోందని అన్నారు. పర్యవరణ పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలను నాటడంతో పాటు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం కార్బన ఉద్గారాలను సమూలంగా తొలగించేందుకు కేంద్రం రూపొందించిన అమృతకాల్ 2047 లో భాగంగా సీఎన్జీ బస్సులు, ఈవీ యంత్రాలను సమకూర్చుకోవడం వంటి కార్యకలాపాలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈసందర్భంగా దేశభక్తి థీమ్‌తో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఐయితే పోర్టు సీఐఎస్ఎఫ్ విభాగం ధైర్య సాహసాలను ప్రతిబింబించే లా పలు యుద్ధ రీతులను ప్రదర్శించారు. సీఐఎస్ ఎఫ్ స్నిఫ్ఫింగ్ డాగ్ షో నిర్వహించారు స్వచ్ఛ భారత్ కాంపెయిన్ 3.0లో భాగంగా వివిధ విభాగాలలో స్వచ్ఛ భారత్ ను సమర్థవంతంగా అమలు చేసినందుకు అవార్డులను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా నిర్వహించిన డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేష్ కుమార్ దూబే, చీఫ్ విజిలెన్స్ అధికారి కార్యదర్శిని చైర్‌పర్సన్ అభినందించారు. అంతేకాక పోర్టు అభివృద్ధి లో సహకరిస్తున్న భాగస్వాములను వాణిజ్య వేత్తలు భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారం అందించాలని చైర్‌పర్సన్ ఆకాంక్షించారు.

# మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్లో గణతంత్ర వేడుకలు



విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

రక్తదానంతో నిండు ప్రాణాలను సులభంగా కాపాడ వచ్చని మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు ఏపీ ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విశాఖపట్నంలోని ద్వారకానగర బ్రాంచ్‌లో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. స్వాతంత్ర్య బహుమతికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతతో ఉండాలని, బలమైన ప్రగతిశీల భారతదేశాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉండాలి ఆయన అన్నారు. దేశసేవలో తమ ప్రాణాలను అర్పించిన ధైర్యవంతులైన స్త్రీ పురుషులకు మనం ఎల్లవేళలా కృతజ్ఞతలమై ఉండాలన్నారు. అనంతరం రక్తదాన శిబిరం ప్రారంభించి ఒక్క రక్తపు బొట్టు ఎంతో మార్పుని కలిగిస్తుందని రక్తదానం చేసి ఎవరి ఉనికికైనా కారణమవుతుందని అన్నారు. రక్తదాతలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. రక్తదానం ప్రాణదానం అని సెంట్రల్ మేనేజర్ పంపిణీ చేశారు. రక్తదానం ప్రాణదానం అని సెంట్రల్ మేనేజర్ వరద రవికుమార్ అన్నారు. గణతంత్ర దినోత్సవం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరం వంటి సామాజిక సంక్షేమ కార్యక్రమాల ను నిర్వహించడం మిలీనియం సాఫ్టవేర్ సొల్యూషన్లో ఆనవాయితీగా వస్తోందన్నారు. మిలీనియం సాఫ్ట్వేర్ సోల్యూషన్స్లో 225మందికి పైగా ఉద్యోగులు విద్యార్థులు రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతలనుచాటు కున్నారని ఆయన అన్నారు. దాతలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజర్ రాజేష్, మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనతా కాలనీ పరస మహోత్సవంలో పాల్గొన్న ఆడారి



విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

జనతా కాలనీ పరస మహోత్సవంలో శుక్రవారం ఉదయం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన 61, 62వ వార్డులలో జనతా కాలనీలో నిర్వహించిన తెన్నేటి విశ్వనాధం పరస మహోత్సవంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెన్నేటి విశ్వనాధం చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాఅన్నదాన సేవకు లక్షరూపాయలు బ్రాండిక్స్ దొరస్వామి విరాళం

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త



అన్నదానం కోటి గోవుల దానంతో సమానమని బ్రాండిక్స్ ఇండియా భారతీయ భాగాస్వామి దొరస్వామి అన్నారు. అచ్చుతాపురంలో శ్రీనివాస పద్మావతి కళ్యాణ మహోత్సవంలో భాగంగా మహా అన్నధాన సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి దొరస్వామి తన సొంత నిధుల నుంచి రూ.1లక్ష రూపాయలను విరాళంగా అందించారు. ఈసందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ అన్నదానాసేవ కార్యక్రమం నిర్వహణ ఎందరో దాతలకు స్ఫూర్తి ఇస్తుందని అన్నారు. 40భోజనం కౌంటర్లతో 50వేల మందికి అచ్చుతాపురంలో అన్నదానాన్ని గొప్ప యాజ్ఞం మాదిరి నిర్వాహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఇటువంటి పవిత్ర కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించడం ద్వారా పరోపకరా సేవలో తరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని దొరస్వామి వివరించారు.

# మహాత్ముల సేవలు మహనీయం

## దేశ రక్షణ లో రక్షణ రంగ ఉద్యోగులు పాత్ర ప్రసంసనీయం-డాక్‌యార్డ్ కళాక్షేత్రములో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎంతో మంది మహాత్ములందించిన సేవలు మహనీయమని నేవల్ డాక్ యార్డ్ కేటీబి అసోసియేషన్ అధ్యక్షులు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. శుక్రవారం ఇక్కడ ఎన్ఏడి జంక్షన్ కాకానినగర్‌లో ఉన్న డాక్‌యార్డ్ కేటీబీ కళాక్షేత్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో తొలుత భారత జాతీయ పతాకాన్ని గంట్ల శ్రీనుబాబు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది దేశ రక్షణలో నిరంతరం భాగస్వాములవుతున్నారని వారందరికి ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారన్నారు. అంబేద్కర్ రపకల్పన చేసిన రాజ్యాంగం ఎనోన దేశాలకు ఆదర్శంగా నిలించిందన్నారు రక్షణ రంగంలో సేవలందించే అవకాశం రావడం పూర్వ జన్మ సుకృతంగా డాక్ యార్డ్ ద్యోగులంతా భావించాలన్నారు. అంతేకాకుండా అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదానంతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. తొలుత అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అసోసియేషన్ అద్యక్షులు బత్తుల చిరంజీవి అధ్యక్షతన నిర్వహోంచిన ఈకార్యక్రమంలో కార్యదర్శి విజనగిరి భ్యాస్కరరావు ప్రతినిధులు దాసరి తేజ సన్యాసిరావు రమణ, జి శ్రీనివాసరావు, బి ఎస్ నాయుడు పంపా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అంబాజీపేట మ్యారెజ్ బ్యాండ్-హీరో సుహాస్

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త



అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ చిత్ర యూనిట్ శుక్రవారం నగరంలో సందడి చేసింది. గీతా ఆర్ట్స్ 2, మహాయణ మోషన్ పిక్చర్స్ ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లో టాలీవుడ్ యువ నటుడు కలర్‌ఫోటో ఫేమ్ సుహాస్ హీరోగా నటిస్తున్న చిత్రం అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ చిత్రానికి దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమా ప్రమోషన్‌లో భాగంగా చిత్ర యూనిట్ నగరంలో ఒక హోటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా హీరో సుహాస్ మాట్లాడుతూ సినిమా వచ్చేనెల రెండో తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతుందని టీజర్ ట్రైలర్‌కి మంచి స్పందన వచ్చిందన్నారు. పలువురు దర్శకులు ఫోన్ల ద్వారా అభినందనలు తెలిపారు. ప్రేమ భావోద్వేగాలుతో కూడిన ఈ సనిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్నారు. ఇందులో తన అక్కగా శరణ్య నటించారు. ఇద్దరు కవలలు పుట్టిన రోజు నాడు జరిగిన సంఘటనలతో సినిమా కథ కధనం సాగుతోందన్నారు. యుట్యూబర్ గా కెరీర్ ప్రారంభించిన తాను ఇప్పుడు సినీ నటుడుగా ప్రయాణం చేయడం ఆనందంగా ఉందన్నారు. 2007లో జరిగిన కథలో భాగంగా తాను మల్లిగాడు పాత్రలో నటించాను అని, దుష్యంత్ చెప్పిన కథ బాగా తెరకెక్కించారు. నిర్మాత దిల్‌రాజు చిత్రం తో కలిపి మూడు సినిమాల్లో నటిస్తున్నాను మరో ఐదు చిత్రాలకు కమిట్ అయ్యాను అన్నారు. ఈసినిమాతో హ్యాట్రిక్ విజయం అందుకుంటాను అని తెలిపారు. హీరోయిన్ శివాని నగరం మాట్లాడుతూ చిత్ర టీజర్, ట్రైలర్ కి మంచి స్పందన వచ్చిందన్నారు. చిత్రంలో వినోదం, ఎమోషన్ సన్నివేశాలు ఎంజాయ్ చేస్తూ నటించాను అని అన్నారు. ఈ చిత్ర షూటింగ్ సమయంలో దర్శకుడు దుశ్యంత్ కటికినేని, నిర్మాతలు బన్నీవాస్, ధీరజ్ మొగలినేని సహకారం మరవులేనని అన్నారు.

# స్వాతంత్ర్య పోరాటాయోధులు స్మరించుకోవడం భారతీయుని కర్తవ్యం

## పోలీస్ కంప్లైంట్ ఆదరిటీ చైర్మన్ జడ్జి వరప్రసాద్



విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు నగరంలో రాంనాగర్లో గల హ్యూమన్ రైట్ కౌన్సిల్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జాతీయ కార్యదర్శి మంత్రి శ్యామ్‌ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో పోలీస్ కంప్లైంట్ ఆదరిటీ చైర్మన్ జడ్జి వరప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కౌన్సిల్ సభ్యులు జాతీయ గీతాలు ఆలపించి గౌరవ వందనం చేశారు ఈసందర్భంగా వరప్రసాద్, మంత్రి శ్యామ్‌ప్రసాద్‌లు మాట్లాడుతూ మనల్ని మనమే పరిపాలించుకుంచునేందుకు ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగాన్ని అందించిన మహనీయులు స్వాతంత్ర్య పోరాటాయోధులు స్మరించుకోవడం మనకర్తవ్యం అన్నారు. రాజ్యా ఫలాలతోనే సమానత్వం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. వచ్చే నెల 11న మానవ హకుకల అవగహన కార్యక్రమం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హక్కుల ఉల్లంఘన పై ఎలా పోరాడాలి అంశాలపై అవగాహన కార్యక్రమంలో ఉంటుందని దీనిపై అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్వీ రమణ తీర్మాణం చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జర్జ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





జగదాంబ, జనవరి 26, ప్రభాతవార్త

వాసవిక్లబ్ వనిత అనకాపల్లి ఆధ్వర్యంలో చిన్నవీధి జర్జ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ వనిత అనకాపల్లి శాఖ ప్రెసిడెంట్ జంగాల ఫణి జెండా వందనం చేసారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆమె రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులు అన్ని రంగాల్లోను ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి 30 మంది విజేతలకు బహుమతులు అందచేసారు. కబడ్డీ, పరుగుల పందెం, మ్యూజికల్ చైర్స్ వంటి ఆటలను పిల్లలతో ఆడించారు. అనంతరం బిస్కట్లు, చాక్లెట్లు పిల్లలకుపంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వాసవి సెక్రటరీ జ.సువర్ణ, ట్రెజరర్ డి.సునీత, వాసవి సభ్యుఉ , పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, నుంచి ఉత్తమ ఉద్యోగ ప్రతిభ అవార్డును స్వీకరిస్తున్న అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ వల్లెం శ్రీనివాసరావు విశాఖపట్నం, ప్రభాతవార్త

# కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంక్ అక్కయ్యపాలెం కేంద్రకార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బ్యాంక్ చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు, వైస్ చైర్మన్ జి రామకృష్ణ డైరెక్టర్లు బి నాగేశ్వరరావు, ఎం శ్రీరామకృష్ణ సత యనారాయణలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ యువత స్వాతంత్ర సమరయోధులు అడుగుజాడల్లో ముందుకు సాగాలని బ్యాంకు పురోగాభివృద్ధికి ప్రతిన పూనారు. బ్యాంక్ రజతోత్సవాల సంవత్సరంలో నిర్వహించుకుంటున్న ప్రత్యేక కార్యక్రమాల్లో కార్యక్రమాల్లో సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలని కోరారు. బ్యాంకు ముఖ్యకార్యనిర్వాహణాధికారి కె శ్యామ్‌కిషోర్ ఇతర అధికారులు బ్యాంకు 28శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతునేస్తం పురస్కార గ్రహీత బంగారు ఝాన్సీకి ప్రతిభా పురస్కారం



విశాఖపట్నం, జనవరి26, ప్రభాతవార్త

రైతునేస్తం పురస్కార గ్రహీత బంగారు ఝాన్సీకి భారత గణతంత్ర దినోత్సవం రోజున ప్రతిభా పురస్కారం అందుకున్నారు. మిద్దెతోట, ఆర్గానిక్ పంటల ప్రాచుర్యం, పురోగతిలో అత్యంత కీలక భూమిక పోషిస్తున్న బంగారు ఝాన్సి భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో వాలంటరీ విభాగంలో అభినందన (ప్రశంస) పత్ర-పురస్కారానికి ఎంకవ్వడం అభినందనీయం. విశాఖ నగర మధురవాడకు చెందిన మిద్దెతోట నిర్వాహకురాలు బంగారు ఝాన్సీని విశాఖ జిల్లా యంత్రాంగం ఎంపిక చేసింది. శుక్రవారం పోలీస్ బ్యారెక్స్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ మల్లికార్జున్, పోలీస్ కమిషనర్ రవిశంకర్ చేతుల మీదుగా బంగారు ఝాన్సీ పురస్కారాన్ని అందుకున్నారు. సేంద్రియ పద్దతిలో మిద్దెతోటను నిర్వహిస్తూ విప్లవాత్మక విజయాలను సాధించడంతో పలు అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి పత్రికలు, ఛానెళ్లలో ఈమె కోసం కథనాలు ప్రసారం చేశారు. ఇందుకు గాను గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వాలెంటరీ విభాగంలో బంగారు ఝాన్సీని పురస్కారగ్రహీతగా జిల్లా యంత్రాంగం ప్రకటించారు.

# కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి

## ఏపీ పీసీసీ అధ్యక్షురాలుగా షర్మిల విజయసాధిస్తారు....

విశాఖసిటీ, జనవరి 26 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే రాష్ట్రం అభివృద్ధిచెందుతుందని నమ్మకంతోనే తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని ఆ పార్టీ నాయకులు కమలాకర్ తెలిపారు. శుక్రవారం ఒక హోటల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం పాటు పడే రాజకీయ పార్టీలో చేరుతానని కొద్ది రోజుల క్రితం తాను ప్రకటించినట్లు తెలిపారు. వైఎస్ షర్మిల ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తరువాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను అభివృద్ధిని తిరిగి పేదలకు అందించగలిగిన వ్యక్తి అని కాంగ్రెస్‌లో చేరానని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందని రాష్ట్రం విడిపోయిన తరువాత అధికారం లోకి రాకముందు ప్రత్యేక హోదా తెస్తామని అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రజలను ప్రభుత్వం మోసం చేసి ప్రత్యేక హోదా కోసం పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి పదంలో నడుస్తూందని యువతకు ఉద్యోగాలు, ఉపాధి లభిస్తూందని ఆయన తెలిపారు. తమ నాయకురాలు షర్మిలకి మంచి నాయకత్వం ఉందని రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆమె కష్టపడుతున్నారని ఆయన తెలియజేశారు. పీసీపీ అధ్యక్షురాలు షర్మిల పర్యటనలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ వచ్చిందని ప్రజలలోనుండి వస్తూన్నా మద్దతును బరించలేక వైసీపీ నాయకలు సజ్జల రామకృష్ణారెడ్డిపై ఆరోపణలు చేస్తూన్నారని ఆయన అన్నారు. షర్మిలా ను ఆయన ఎన్నో సంత్సరాలుగా తెలుసునని ఆయన కూడా ఆవిధంగా మాట్లాడటం పై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. షర్మిల పర్యటనలో రాష్ట్ర అభివృద్ధి కోసం ఆమె ప్రశ్నించిన ప్రశ్నిలకు సమాధానం చెప్పాలేకే ఇటువంటి ప్రచారం చేస్తూన్నారని ఆయన దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వ హైయాంలో రాష్ట్రం 30 సంత్సరాలు వెనక్కి వెళ్ళిపోవడంతో పాటు లక్షల కోట్లు అప్పులు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన అప్పులు ఏమిచేసారో ప్రజలకు తెలపగలరా అని ఆయన ప్రశ్నించారు. రానున్న రోజుల్లో రాష్ట్రానికి ఎవరి పరిపాలన కావాలో ప్రజలు నిర్ణయిస్తారని చెప్పారు. ఇప్పటికే ప్రజలు రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని బటన్‌నొక్కుతున్నామని సోమ్ములు ఇస్తున్నామని అనుకుంటున్నారు కానీ నిత్యవసర వస్తూవులు పెరగడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఏపీపీసీసీ అధ్యక్షురాలు షర్మిలాను పావుగా వాడుకుంటున్నారని వైసీపీ నాయకులు ఆరోపిస్తూన్నారని ఆమె రాజకీయా లకు కొత్తకాదని ఆమె తండ్రి రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పనిచేసిన వ్యక్తి అని ఆయన చెప్పారు. గతంలో జగన్‌మోహన్‌రెడ్డి 19 నెలలు జైలులో ఉన్న వ్పుడు షర్మిల తన భుజాన బాధ్యతలు పెట్టుకొని రాష్ట్రం అంతా పాదయాత్ర చేసి జగన్‌ను అధికారంలోకి తీసుకొని రావటానికి ప్రధాన కారణం అయిందని గుర్తు చేసారు. షర్మిలా ఆశయాలు ప్రజలలోకి తీసుకొని వెళ్ళతామని గడడడపకి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Mohideen Pitchai Haza Mohideen S/o Mohideen Pitchai R/o 19-69-41, Dairy Quarters, 12 APHB Colony, Pedagantyada, Vizag changing my name from Mohideen Pitchai Haza Mohideen to Haza Mohideen S/o Mohideen Pitchai henceforth being called as Haza Mohideen, for all purposes.
(Ro.No.46529)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



శ్రీహరిపురంలో పీవీఎస్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆడారి

8లో

## మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో గణతంత్ర వేడుకలు



6లో

# నేడు ముఖ్యమంత్రి రాక



### బహిరంగ సభలో పాల్గోనున్న ముఖ్యమంత్రి

విశాఖసిటీ, జనవరి 26 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం అనే పేరుతో ఉత్తరాంధ్ర సంగివలసలో నిర్వహిస్తూన్నా సభకోసం శుక్రవారం నగరానికి రానున్నారు. మధ్యాహ్నం 1.45గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరనున్నారు. విశాఖ విమానాశ్రయంకు 2.15 గంటలకు చేరుకొని అక్కడ నుండి హెలికాప్టర్‌లో సంగివలస ఎన్ఆర్ఐ కళాశాల గ్రౌండ్‌కు చేరుకుంటారు. అక్కడనుండి రోడ్డుమార్గాన 3.30 గంటల నుండి 5 గంటల వరకు సభాస్థలానికి చేరుకొని ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రంగిస్తారు. సాయంత్రం 5 గంటలనుండి రోడ్డు మార్గం గుండా ఎన్ఆర్ఐ కళాశాల గ్రౌండ్ కు చేరుకొని 5.25 గంటలకు విశాఖవిమానాశ్రయం కు చేరుకొని అక్కడ నుండి గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరి వెళ్ళనున్నారు.



## ఈపీడీసీఎల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా సంస్థ చైర్మన్ అండ్‌మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీతేజ్ ఇమ్మడి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంతం విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని 11 జిల్లాల్లో నున్న సుమారు 70లక్షల వినియోగదారులకు విద్యుత్ ను పంపిణీ చేసేందుకు అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో నిరంతరాయంగా విద్యుత్ సేవలందిస్తూ విద్యుత్ ప్రసార, పంపిణీ నష్టాలను తగ్గించుకోంటూ కేవలం 6శాతం కంటే తక్కువగా నమోదు చేయడం ద్వారా దేశంలోని విద్యుత్ పంపిణీ సంస్థలన్నింటిలో ఉన్నత స్థానంలో మిగతా 8లో

## వాసుపల్లి జానకీరామ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



8లో

## 23వ వార్డులో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ఎంపి తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి



8లో

## అధికారం కోల్పోతాం అని ఒప్పుకున్న జగన్‌రెడ్డి

### మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి



విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

అధికారం కోల్పోతాం అని ఒప్పుకున్న జగన్‌రెడ్డి అని మాజీ శాసన సభ్యులు దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గండి బాబ్జి అన్నారు శుక్రవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ 2021లో నా వెంట్రుక కూడా ఎవడు పీకలేడు అని చెప్పావు 2022 వచ్చేసరికి మీరు నన్ను నమ్మండి రాష్ట్రాన్ని బాగు చేస్తాను అన్నారు. బెస్ట్ ముఖ్యమంత్రిగా అనిపించుకుంటానని చెప్పిన మనిషివి 2023వచ్చేసరికి నేను ఎంతో కష్టపడుతున్నాను నన్ను నమ్మండి అన్నావు, అని ఎద్దేవా చేశారు. నవరత్నాలు అని చెప్పి నవమోసాలు చేయడం మొదలు పెట్టావు 2024 వచ్చేసరికి గెలుస్తానో లేదో అని అపనమ్మకంతో ఇంటర్వ్యూలో వేసిన ప్రశ్నలు మిగతా 8లో

## సీఎం జగన్ సారధ్యంలో చెట్టాపట్టాలు కట్టి సాగుతున్న అభివృద్ధి సంక్షేమం

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



8లో

### విశాఖ, అనకాపల్లి, పాడేరు జిల్లాలో

# అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



4,5లో

## భారత రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథం

### చట్టబద్ధంగా సవరణలు చేసుకుంటు భవితరాలకు అందించాలి : గణతంత్ర దినోత్సవంలో ఎంపి విజయసాయిరెడ్డి



8లో

## ఐదేళ్ల పాలన నచ్చితేనే ఓటు వేయమని అడిగే సీఎం జగన్

### నేడు భీమిలిలో జరిగే సభలో అవినీతికి తావు లేకుండా చేసిన పాలనకు వివరణ : ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి వైవి సుబ్బారెడ్డి





విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

పక్క రాష్ట్రల నుంచి వచ్చిన దుష్ట శకవం సభగా అభివర్ణిస్తూ సిద్ధం అనే టైటిల్ పోస్టర్ ను మంత్రి బొత్స సత్యనారాయణ వైఎస్ఆర్సీపీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి వైవి సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. దాంతో పాటు సిద్ధం థీమ్ సాంగ్ కూడా విడుదల చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల మిగతా 8లో

### పవిత్రమైన ఆశయం కోసం 2021లో

## ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాను

### స్వయంగా స్పీకర్‌ను కలసి రాజీనామా లేఖను సమర్పించాను -స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామ -మాజీ మంత్రి టీడీపీ నాయకులు గంటా కామెంట్స్



8లో

## రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం

### గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో మంత్రి అమర్నాధ్ వెల్లడి

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ వెల్లడించారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించకొని ఎండాడలోని వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద దేశమైన భారతదేశానికి రాజ్యాంగ నిర్మాణం చేసిన బాబాసాహెబ్ మిగతా 8లో



## నేడు ఉత్తరాంధ్ర పార్టీ కేడర్ సభ

### 17 ఎకరాల సువిశాల సభ ప్రాంగణంలో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకట రెడ్డి



4లో

## నటుడు హీరో చిరంజీవికి అభినందనల వర్షం కురిపించిన గంటా

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

నిత్యం కృషీవలుడి కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది దేశంలోని రెండో అత్యున్నత పురష్కారమైన పద్మవిభూషణ్ పురస్కారాన్ని కేంద్రం ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది ఆయన స్థాయి వేరు, ఆయన స్థానం వేరు, ఆయన ప్రయాణం, ఓ ప్రభంజనం ఆయన వెయ్యని పాత్ర లేదు...చెయ్యని సేవ లేదు...కోట్లాదిమంది అభిమానుల గుండెల్లో మోగాస్టార్, మా అన్నయ్య హీరో చిరంజీవికి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, టీడీపీ నాయకులు గంటా శ్రీనివాసరావు అభినందనలు వర్షం కురిపించారు.



## ఘనంగా క్రెడాయ్ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### రక్తదానం చేసిన క్రెడాయ్ సభ్యులు



జగదాంబ, జనవరి 26, ప్రభాతవార్త

విశాఖపట్న ం క్రెడాయ్ విశాఖపట్నం అధ్యాయం సభ్యులు ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం క్రెడాయ్ సంస్థ కార్యాలయంలో మాజీ చైర్మన్ జివివిఎస్ నారాయణ ఇతర ప్రముఖులు జాతీయ జెండాను ఎగురవేసి త్రివర్ణపతాకానికి వందనం చేసి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంను పురస్కరించుకుని కెఎస్ఆర్ కార్యక్రమంలో రక్తదాన శిబిరంను మిగతా 8లో

## ప్రధాని మోడీ పని విధానమే యువభరత్‌కు ఆదర్శం

### 400 మీటర్ల పొడవైన జాతీయ జెండాతో అబ్బురపరచిన 'కలర్స్‌వాక్' : ఎంపి జివిఎల్ నరసింహం



8లో

## శ్రీహరిపురంలో పీవీఎస్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

శ్రీహరిపురంలో పీవీఎస్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ముందుగా ఆడారి ఆనంద్‌కుమార్ జెండా ఎగరవేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం బలమైన దేశంగా ముందుకు సాగడానికి ఈరోజు మనందరికీ స్ఫూర్తినిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేయడంలో కృషి చేసిన గొప్ప వ్యక్తులను మనం స్మరించుకోవాలని అన్నారు. పీవీఎస్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఇలాంటి రోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈసందర్భంగా రక్తదానం చేసిన సభ్యులకు మెమెంటోలను సర్టిఫికెట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో 60వ వార్డు కార్పొరేటర్ పీవీసురేష్, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు గుండపు నాగేశ్వరరావు, పొట్టి మూర్తి అంగరాంప్రసాద్ గొర్లె అప్పలస్వామి వంటి పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పని విధానమే యువభారత్‌కు ఆదర్శం



జగదాంబ, జనవరి 26, ప్రభాతవార్త

ఆర్కేబీచ్‌లో రిపబ్లిక్ డే సందర్భంగా బీజేపి ఎంపి జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన 'జీవీఎల్ రిపబ్లిక్ డే ఉత్సవం' శుక్రవారం ఉదయం బీజేపి ఎంపి జీవీఎల్ నరసింహారావు 'వైబ్రంట్ వైజాగ్' కోసం 400 మీటర్లపొడవైన జాతీయ జెండాతో 'కలర్స్ వాక్' అత్యంత వైభవంగా నిర్వహించారు. నాలుగు వందల మీటర్లజాతీయ జెండా భూ సమాంతర ఆవిష్కరణతో రిపబ్లిక్ డే ఉత్సవంను ఆయన ప్రారంభించారు. కేరింతలు కొడుతూ, జాతీయ గీతాలు పాడుతూ వందే భారత్ నినాదాలతో యువతరం అంతా ఆ జెండాను సముద్రపు ఒడ్డున ఆకాశ దిశగాచూస్తూ ఇసుకలో కిలోమీటరు దూరం నడుస్తూ నినదించారు. శుక్రవారం తెల్లవారుజాము నుండే బీచ్‌లో వేలాదిమంది నగర వాసులు, విద్యార్థులు క్రమశిక్షణతో జీవీఎల్ రిపబ్లిక్ ఉత్సవంలో పాల్గొని త్రివర్ణపతాక రంగు టీషర్టులు ధరించి సముద్రతీరాన్ని జాతీయ వేడుకగా ఆనందింపచేశారు. వివిధ రా ష్ట్రాలకుచెందిన వేలాదిమంది అక్కడ వంచబడిన 'జీవీఎల్4 వైజాగ్' జెండా రంగు టీ షర్టులు ధరించి జెండా వందనం చేసారు. ఎంపి జీవీఎల్ దంపతులు వారితో కలిసి మొత్తం సభికులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జీవీఎల్ అందరికీభారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. వేలాది జెండాలు చేపట్టిన్న చేసిన ప్రదర్శన, నృత్యాలతో సముద్రతీరం పులకించిపోయింది. ఈ కార్యక్రమంలో భాజపా మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, మాజీ సైనికులు, వీర మహిళలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా క్రెడాయ్ గణతంత్ర దినోత్సవ వేడుకలు

7వ పేజీ తరువాయి..

నిర్వహించారు. క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్, రోటరీసభ్యులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేసి మొత్తం 60 యూనిట్లు రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ ఛైర్మన్ కె.వి.ఆర్‌కె రాజు, వైస్‌ప్రెసిడెంట్‌లో సహసభ్యులు గోవిందరాజు, గౌరవ కార్యదర్శి వి.శ్రీను, కోశాధికారి కెవిఆర్ రాజు (రమేష్), జాయింట్ సెక్రటరీలు కె.శ్రీనివాస్, పి.నరసింహారావు, కమిటి సభ్యులు కృష్ణమోహన్‌రావు, సిఐడబ్ల్యు కో ఆర్డినేటర్, వి.వి.శ్రీధర్, ఇతర సిఐడబ్ల్యు సభ్యులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథం

జగదాంబ, జనవరి 26, ప్రభాతవార్త

రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా మార్పులు,చేర్పులు, సవరణలు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థని మరింత పటిష్టం చేసుకోవడానికి అస్కారం ఏర్పడిందని వైఎస్సార్సీపి జాతీయ ప్రధానకార్యదర్శి, ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు. తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేసారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, స్వాతంత్ర్య సమరయోధులు, మేధావులు వంటి మహనీయుల మార్గదర్శకత్వంలో రూపొందిన రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని కొనియాడారు. కాలక్రమేణా రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా మార్పులు చేర్పులతో మరింత పటిష్టం చేసుకోవడానికి అస్కారం ఏర్పడిందన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ, ఏ కూటమి అధికారంలోకి వచ్చినా, ఎటువంటి దుష్టశక్తులు, శత్రువులు ఎవరూ ఏమి చేయలేని విధంగా మన రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు జరుగుతుందన్నారు. మన పక్కదేశం పాకిస్తాన్‌తో పోల్చి చూస్తే మన రాజ్యాంగం గొప్పదనం ఎటువంటిదో అర్థమవుతుందన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించిన స్వాతంత్ర్య సమర యోధులు ,నాయకులు, మేధావులు, డా.బిఆర్ అంబేద్కర్ వంటి వారు మనకుమార్గదర్శకులుగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, రామచంద్రారెడ్డి, పార్టీ అధికార ప్రతినిధులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, రవిచంద్రారెడ్డి, ఆంకారెడ్డి నారాయణమూర్తి, కాకుమానురాజశేఖర్, పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు,పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం

7వ పేజీ తరువాయి..

అంబేద్కర్‌ను అనునిత్యం భారతీయులు స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రపంచంలో అతిపెద్దదైన 206అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. అణగారిన బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ ఆశాజ్యోతిగా నిలిచారని కొనియాడారు. రాష్ట్రంలో బడుగుబలహీన వర్గాలకు సంక్షేమాన్ని అందజేస్తూ పేదల గుండెల్లో గూడుకట్టుకున్నారని మంత్రి వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు చెప్పని అనేక కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి బాటలు వేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈకార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈపీడీసీఎల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

7వ పేజీ తరువాయి..

నిలిచిందన్నారు. సమగ్ర సర్వేలో గుర్తించి 2,924వివిధ గిరిజన ఆవాసాల్లో సుమారు 18,620 ఇళ్లకు ఫిబ్రవరి నాటికి ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించనున్నామని ఇప్పటికే 1450ఎళ్లకు విద్యుత్ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు ప్రైవేటు ఎలక్ట్రీషియన్లకు లారి యూనియన్లుకు విద్యార్థులకు సంస్థ ఉద్యోగులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన సదస్సులను విస్తృతంగా నిర్వహించామన్నారు. ఈసందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ చూపించిన 94మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను సిఎండి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి రమేష్‌ప్రసాద్, డి చంద్రం, ఏవివి సూర్యప్రతాప్, సంస్థ ఛీఫ్ విజిలెన్స ఆఫీసర్ ఏ వి ఎల్ ప్రసన్నకుమార్, సీజీఎంలు, ఎం రామకృష్ణ, విజయలలిత, సుమన్‌కళ్యాణి, సింహాద్రి, అచ్చిరవికుమార్ రవీంద్ర, హరిబాబు, కార్పొరేట్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వాసుపల్లి జానకీరామ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

విశాఖదక్షిణ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వాసుపల్లి జానికిరామ్ ఆధ్వర్యంలో థాంక్యూ సీఎం సార్ భారీ బైక్ ర్యాలీ ఏర్పాటు జరిగింది. విశాఖ షిఫింగ్ హార్బర్ అగ్నిప్రమాదం ఘటనలో బాధితులకు ఏడు కోట్ల యాభై లక్షల రూపాయలు నష్టపరిహారం అందించి మత్స్యకారులను ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వస్తున్న తరుణాన్ని పురష్కరించుకొని ముఖ్యమంత్రి రాకను స్వాగతిస్తూ కార్యక్రమం భారీ బైక్ ర్యాలీ ఏర్పాటు చేసినట్లు వాసుపల్లి జానకీరామ్ మీడియాకు తెలిపారు. రేపు జరగబోయే భీమిలి నియోజకవర్గం తగరపువలస లో జరగబోయే వైయస్సార్ పార్టీ క్యాడర్ కు దిశా నిర్దేశం కోసం సిద్ధం కార్యక్రమానికి ముఖ్యమంత్రి రాకను స్వాగతిస్తూ రేపు కూడా వేలాది మందితో కార్యక్రమంలో పాల్గొంటామని మీడియాకు తెలియజేశారు. మత్స్యకారులు బడుగు బలహీన వర్గాలు మైనారిటీలు సంక్షేమానికి కృషి చేస్తూ అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి 2024లో రెండోసారి అధికారం చేపట్టడానికి యువత అంతా సిద్ధంగా ఉన్నారనే సంకేతాన్ని ఇచ్చి ప్రజల్లో విశ్వాసాన్ని పెంచడానికి వేలాదిమంది యువతతో ఈరోజు థాంక్యూ సీఎం సార్ అనే భారీర్యాలీ ని ఏర్పాటు చేసినట్లుగా జానకిరామ్ తెలియజేశారు. విశాఖఫిషింగ్ హార్బర్ గేట్ నుంచి ప్రారంభమైన ర్యాలీనో హోటల్ మీదుగా గ్రీన్ పార్కు జైలు రోడ్డు కాన్వెంట్ జంక్షన్, కొబ్బరి తోట, టౌన్‌కొత్త రోడ్డు పాత పోస్ట్ ఆఫీస్ మీదుగా తిరిగి జగదాంబ జంక్షన్ దగ్గర ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద ముగిసింది.

## ఐదేళ్ల పాలన నచ్చితేనే ఓటు వేయమని అడిగే సీఎం జగన్

7వ పేజీ తరువాయి..

ఎన్నికలలో భాగంగా 34 నియోజకవర్గాల కార్యకర్తలు గృహసారథులు పాల్గొంటారని వైవిసుబ్బారెడ్డి తెలిపారు. శనివారం జరిగే సభలో ఈ నాలుగున్నర ఏళ్లల్లో ఎలాంటి అవినీతికి తావు లేకుండా చేసిన పాలనను కార్యకర్తలకు తెలియజేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల తరుణంలో సీఎం పై ప్రభుత్వంపై పక్క రాష్ట్రల నుంచి ఇక్కడికి వచ్చి చేస్తున్న కుట్రలను కార్యకర్తలకు తెలియజేయడానికి ఈసభలను ఏరా ్పటు చేస్తున్నామని అన్నారు మొదటి సభను ఉత్తరాంధ్రాలో ఏర్పాటు చేస్తున్నామని ఎస్సీలు ఎస్టీలు, బీసీలు ఎక్కువ ఉన్న ప్రాంతంలో బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్వయంగా సీఎం వచ్చి క్యాడర్ ని ఎన్నకల సమయానికి సిద్ధం చేస్తారని అందుకే ఈ సభకు సిద్ధం అని పేరు పెట్టామని తెలిపారు. 2.5లక్షల నుంచి 3లోల కు పై కార్యకర్తలు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. ఈ సభలో ఉత్తరాంధ్రలో 34 అసెంబ్లీ నియోజకవర్గా ల నుంచి అయిదువేల వంతున రెండున్నర లక్షల మంది కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గృహా సారధులు హాజరవుతారన్నారు. ఇలాంటి సభలు రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగచోట్ల నిర్వహిస్తామన్నారు. వైయస్ఆర్ చనిపోయినప్పుడు ఉన్న పరిస్థితులు అందరికీ తెలుసు అలాంటి పార్టీలో షర్మిల ఉందని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. అలాంటి కాంగ్రెస్ లో ఉండి విమర్శలు చేయడం సరైనది కాదనిహితవు పలికారు. కుటుంబ విషయాలను ఇలా మీటింగుల్లో పెట్టడం ఆమెకే తెలియాలని చంద్రబాబు స్క్రిప్ట్ చదవి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు.

## విశాఖలో ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తొలి శాఖ ప్రారంభం

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త



ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో తన కొత్త శాఖను ప్రారంభించినట్లు ప్రకటిం చింది. డిజిటల్ బ్యాంకింగ్ ప్రాధాన్యత ఇవ్వడం ఆదాయ మార్గాలను వైవిధ్యపరచడం ద్వారా విభిన్న సుస్థిరమైన కస్టమర్ బేస్‌ను నిర్మించడం బ్యాంక్ లక్ష్యం అని ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎండీ ఇట్టీరా డేవిస్ తెలిపారు. ఉజ్జీవన్ ఎస్ఎఫ్ బి తన విస్తృత బ్రాంచ్ డిజిటల్ నెట్‌వర్కుల ద్వారా ఆకర్షణీయమైన వడ్డీ రేట్లుకు టర్మ్ డిపాజిట్లను అందిస్తుందన్నారు. అత్యధిక ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను అందించే వాటిలో ఈ బ్యాంక్ కొటనీ రెగ్యులర్ ఎన్ఆర్ఇ ఎన్ఆర్ఓ కస్టమర్లకు 8.25శాతం సీనియర్ సిటిజన్‌లకు 8.75 శాతం రేట్లను 12నెలల కాల వ్యావధి, 80వారాల కాలవ్యవధికి అందిస్తుందన్నాఉ. నాన్ కాలబుల్ ప్లాటినా ఎఫ్‌డి ఇదే కాలానికి 8.75శాతం అందిస్తుంది ఉజ్జీవన్ ఎస్ఎఫ్‌బి అందించే సేవింగ్స్ ఖాతా మాక్సిమా ప్రివిలేజ్ సేవింగ్స్ ఖాతాలని కలిగి ఉందని చెప్పారు.

## ఘనంగా పాపాహోమ్ 24వ వార్షికోత్సవం



జగదాంబ, జనవరి 26, ప్రభాతవార్త

సూర్యాబాగ్‌లో గల పాపాహోమ్ 24వ వార్షికోత్సవం శుక్రవారం పాపాహోమ్ ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ అస్లాం ఆరిఫ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన సభిఖులను ఉద్దేశించి మాట్లాడుతూ కమిటి సభ్యులు, దాతల సహకారంతో నడుస్తున్న పాపాహోమ్‌లో ఆశ్రయం పొందుతున్న ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎ.సుమిత శంకర్ పాపాహోమ్ పనితీరును ప్రశంసించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ అస్లాంఆరిఫ్, ఛైల్డ్‌వెల్ఫేర్ ఛైర్‌పర్సన్ ఎంఆర్ఎల్ రాధ పాల్గొని ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందచేసారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. పాపాహోమ్ అధ్యక్షులు డి.సూర్యప్రకాశరావు, సం యుక్త కార్యదర్శి వివిఎస్.ప్రకాశరావు, కోశాధికారి ఆర్‌సి జైన్, ఉపాధ్యక్షులు పంపాన వెంకేశ్వరరావు, పాపా హోమ్‌మీడియా ఇన్‌చార్జి ఎం.వి.రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు, కమిటిసభ్యులు, దాతలు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 23వ వార్డులో గణతంత్ర దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

విశాఖ స్థానిక జీవీఎంసీ 23వ వార్డు మద్దిలపాలెం బాబా రీడింగ్ రూమ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్య నారాయణ ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి జెండా వందనం చేయడం జరిగింది. కార్యక్రమంలో 23వ వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయిసత్యారెడ్డి, 24వ వార్డు కార్పొరేటర్ సాడిపద్మారెడ్డి, జెసిఎస్ శ్రీనివాస్ రెడ్డి రామకృష్ణరెడ్డి బాబా రీడింగ్ రూం కమిటీ సభ్యులు బిఎల్‌ఏలు కన్వీనర్లు గృహ సారథులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారం కోల్పోతాం అని ఒప్పుకున్న జగన్‌రెడ్డి

7వ పేజీ తరువాయి..

వేటికి ఆత్మవిశ్వాసంతో సమాధానం చెప్పలేకపోయావు ఓ జాతీయ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గెలవననే పరోక్షంగా చెప్పావు తదాస్తు దేవతలు వున్నారు. నీ మాటలనే నిజం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అని చెప్పారు బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు అన్యాయం చేశావు రెండు ప్రాథమిక పాఠశాలలను కలిపేసి పేద పిల్లలకు చదవును దూరం చేశావు సగం మంది ఉపాధ్యాయులకు పనిలేకుండా చేశారు. అని అన్నారు. ఎంతో మంది ఉపాధ్యాయులను హింస పెట్టారు. నీశాషనసభ్యులు నీ వెనకాల తిట్టుకుంటూ నీ పరిపాలన పట్ల దుమ్మెత్తి పోస్తున్నారు. అని చెప్పారు. అటువంటి దుస్థితి తెచ్చుకున్నావు ఏపీ ని పదిలక్షల కోట్లకు అప్పుల ఊబిలో నెట్టావు అని దుయ్యబట్టారు. ఎడ్యుకేషన్‌లో ఏపీ 29వ స్థానానికి దిగజారి పోయిందన్నారు. భూముల టైటిల్ డీడ్‌ల తీసుకువచ్చిన చట్టం పూర్తిగా మోసపూరితం రాజ్యసభ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఓటు హక్కు లేకుండా చేస్తున్నావు ఇది దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా పేర్కొన్నారు.

## సీఎం జగన్ సారధ్యంలో చెట్టాపట్టాలు కట్టి సాగుతున్న అభివృద్ధి సంక్షేమం

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త


వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో అందిస్తున్నాం కాబట్టే ప్రజల ఆదరణం ప్రభుత్వానికి మెండుగా ఉందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. చీడికాడ గ్రామంలో గడపగడపకు రెండవ రోజు పర్యటించిన ఆయన రెండు రోజులు కలిపి 1,565 గృహాలను సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు వివరించి ప్రభుత్వం పనితీరుపై ఆరా తీశారు. ప్రభుత్వం ఏర్పడికన నాటి నుంచి నేటి వరకు సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యేక్ష పరోక్ష ప్రజయోజనంతో గ్రామానికి రూ.35,79,56,586కోట్ల రూపాయల లబ్ది చేకూరిందని అబివృద్ధి పనుల నిమిత్తం రూ.9,93,24,000 కోట్ల రూపాయల గ్రామానికి ఖర్చు చేశామని మంత్రి తెలిపారు. అనంతరం నిర్మాణం పూర్తి చేసుకున్న పలు రోడ్ల శిలపలకాలను ఆవిష్కరించారు అప్పలరాజు పురం నుంచి చీడికాడ వరకు 1.70 కోట్ల రూపాయల పిఎంజిఎస్‌వై నిధులతో నిర్మించిన తారురోడ్డను శిలఫలకానలు ఆవిష్కరించారు. చీడికాడ గ్రామం డొకలవారి పాకల దగ్గర వేచలపు పాలవెల్లి కోనాం రిజర్వాయర్ ప్రాజెక్ట్ సూపర్ నిధులతో చేపట్టనున్న పనులకు శంఖుస్థాపన చేశారు. మండల జెడ్పిటీసీ లాలం జానకి ఎంపిపి కురచా జయమ్మ పార్టీ అధ్యక్షులు రాజబాబు యువజన విభాగం అధ్యక్షులు స్వామి నాయుడు, గ్రామ మండల స్థాయి నాయకులు అధికారులు అభిమానులు తదితరు పాల్గొన్నారు.

## 44వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కెకె రాజు

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వ వార్డు ముస్లిం తాటిచెట్లపాలెంలో 2కోట్ల 1లోల 50వేల రూపాయలు వ్యయంతో సీసీ రోడ్లు పలు అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డులో పార్కు అభివృద్ధి పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం ఏఈ రమణమ్మ, 44వ వార్డు నాయకులు హబీబ్ గోపి సీతారాములు, హీరో కాయల రామారావు తిరుపతి ముస్తఫా, శ్రీను వెంకట ప్రసాద్ ఆసోసియషన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



విఎస్ఈజెడ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏపిసెజ్ జెటి డెవలప్‌మెంట్ కమిషనర్ ఆర్.ఎ.ప్రవీణ్‌కుమార్, ఎస్‌జెఎన్‌హెచ్‌కె వరప్రసాద్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రమైన ఆశయం కోసం 2021లో...

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

పవిత్రమైన ఆశయం కోసం 2021ఫిబ్రవరి 12న ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసాను అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. స్వయంగా స్పీకర్ తమ్మినేని సీతారాంని కలిసి రాజీనామా లేఖను సమరి ్పంచాను వ్యక్తి గతంగా కలిసి మాట్లాడును అని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసాను రాజీనామా తరువాత స్పీకర్ ను ఎన్నిసార్లు కలిసిన రాజీనామ ను ఆమోదించలేదు అని నా రాజీనామా లేఖను కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచారన్నారు. ఇప్పుడు కుట్ర కోణం తో ఆమోదించారు. నన్ను అడగకుండా రాజీనామా ను ఆమోదించారు. మేము చేసిన పోరాటానికి అప్పటి ఉత్తరాంధ్ర వైసీపీ ఇంచార్జి విజయసాయిరెడ్డి వైసీపీ నాయకులు మద్దతు తెలిపి పోరాటం చేసి ఉంటే కేంద్రం స్టీల్ ప్లాంట్ పై ఆలోచన చేసేదేమో స్టీల్ ప్లాంట్ ఉద్యమంపై సీఎం జగన్ కన్నెత్తి చూడలేదు. సీఎం జగన్ విశాఖ అనేక సార్లు పర్యటనకు వచ్చిన దీక్ష శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపలేదు సీఎం జగన్ కేంద్రం వద్ద మెడలు వంచుతున్నారు. మోదీకి మసాజ్ చేస్తున్నారు. తన కేసులు కోసం కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో నా రాజీనామా ను నిబంధనలకు విరుద్ధంగా ఆమోదించారు. నేను రాజకీయ కు కట్టుబడివున్నాను అని అన్నారు. ఎమ్మెల్యే పదవులు కాదు స్టీల్ ప్లాంట్ కోసం ఏ త్యాగాలకు అయిన సిద్ధంగా ఉన్నాము. స్టీల్ ప్లాంట్ ప్రేటీకరణ విషయం లో సీఎం జగన్ కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. పార్లమెంట్ సమావేశాలలో స్టీల్ ప్లాంట్ ప్రేవేటీకరణ కు వ్యతిరేకంగా వైసీపీ ఎంపీలు ప్లకార్డులు ప్రదర్శించగలరా? వైసీపీ పార్టీని అనేక మంది విడుతున్నారు. త్వరలో జరుగుతున్న ఎన్నికలలో ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. రాజీనామ ను ఆమోదించి జగన్ రాజకీయంగా పాతాళానికి పడిపోయారు ఉద్యోగులు నిర్వాసితులు తో మాట్లాడి స్టీల్ ప్లాంట్ పోరాటం భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తాము.

### మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి కామెంట్స్....

రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలోనే గంటా శ్రీనివాసరావు రాజీనామాను ఆమోదించారు. రాజీనామా చేసి మూడు సంవత్సరాలు అయితే ఇప్పుడే రాజీనామా ను ఎందుకు ఆమోదించారు.? స్పీకర్ కార్యాలయం వారు ఇప్పటివరకు గాడిదలు కాస్తున్నారా అని ప్రశ్నిం చారు. గంటా రాజీనామా ఆమోదంపై న్యాయపోరాటం చేస్తాం మంత్రి రోజా అవినీతికి పాల్పడ్డారని వైసీపీకి చెందిన ఛైర్మన్ సాక్ష్యాలుతో సహా బయటపడితే ఎందుకు భర్తరఫ్ చేయలేదు? అవినీతి మంత్రులను జగన్ కొమ్ముకాస్తున్నారు. మంత్రి రోజా అవినీతిపై విచారణ జరిపి మంత్రి పదవి నుంచి తొలగించానలి డిమాండ్ చేశారు. జగన్‌కు మూడు రాజ్యసభ స్థానాలలో ఒక రాజ్యసభ స్థానం జరిపోవడం ఖాయం అని అన్నారు కోడి గుడ్డు మంత్రి దావోస్ వెళ్లకుండా పైన తిరుగుతున్నారు. సీఎం జగన్ దావోస్ వెళ్లకుండా తాడేపల్లిలో దుప్పటి కప్పుకుంటున్నారు.

## కూనవరంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కూనవరం, జనవరి 26, ప్రభాతవార్త

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కూనవరం మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల నందు, వాణిజ్య బ్యాంకుల నందు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల యందు, అన్ని సచివాలయాల నందు పతాకావిష్కరణలు జరిగాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనసూయ, అటవీశాఖ కార్యాలయంలో రేంజ్ అధికారిణి మోహిణి విజయలక్ష్మి, ఎంపిడీఓ కార్యాలయంలో ఈఓపీఆర్డీ రామాంజనేయ ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి సురేష్, గ్రంథాలయంలో లైబ్రేరియన్ గోవింద రాజులు పతాకావిష్కరణలు గావించారు.

## అరకు పర్యాటకంలో విషాదం - లోయలోకి దూసుకెళ్ళిన ఇన్నోవా జీపు

### ఒకరు మృతి - ముగ్గురికి గాయాలు

అరకులోయ, జనవరి 26, ప్రభాతవార్త



అరకులోయ పర్యాటకంలో శుక్రవారం విషాదం నెలకొంది. అరకులోయ అందాలను తిలకించడానికి విశాఖ నుండి ఎంతో ఆనందంగా ఇన్నోవా వాహనం లో వచ్చిన పర్యాటకుల జీపు ప్రమాదవశాస్తు లోయలోకి దూసుకుపోవడంతో ఓ మహిళ మృతి చెందగా, ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాద సంఘటనకు సంబందించిన వివరాలిలా ఉన్నాయి. విశాఖ లోని ఓ షాపింగ్ మాల్ పనిచేస్తున్న వివిద ప్రాంతాలకు చెందిన 11 మంది పర్యాటకులు ఇన్నోవా వాహనం లో అరకులోయ అందాలను తిలకించడానికి ఉదయం భయలు దేరి వచ్చారు. అరకు పర్యాటకం లో ముందుగా కటికి జలపాతం తిలకించడానికి వెళ్తున్న పర్యాటక జీపు కు ప్రమాదవశాస్తు బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. దీంతో జీపు లోయలోకి దూసుకెళ్ళగా, ప్రమాదంలో అన్నపూర్ణ అనే మహిళ మృతి చెందగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. అలాగే జీపు లో ఉన్న మిగిలిన



పర్యాటకులు కొద్ది పాటి గాయాలతో బైటపడ్డారు. విషయం తెలుసుకున్న సమీప ప్రాంతవాసులు క్షతగాత్రులను అరకు ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అయితే ఈ ప్రమాద సంఘటనలో మహిళ మృతి చెందగా, గాయాలతో బైటపడిన వారికి చికిత్స అందించినట్లు వైద్యాదికారులు తెలిపారు. కాగా జీపు లో తాము పదిమంది, డ్రైవర్ తో కలిసి 11 మంది ఉన్నామని, ప్రమాదవశాస్తు జరిగిన సంఘటనలో జీపు లోయలోకి వెళ్ళగా మాలో ఒకరిని కోల్పోయామని ప్రమాదంలో గాయపడిన క్షతగ్రాతులు ఈ సందర్భంగా విలేకరులకు తెలియజేసారు. అరకులోయ అందాలను తిలకించడానికి విచ్చేసిన తమకు ఘోర సంఘటన ఎదురవడం తేరుకోలేకపోతున్నామని విలపించారు. ఇటువంటి సంఘటన మరెవరికి ఎదురవ్వకూడదన్నారు. ప్రమాద సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎందరో 'ఉత్తములు'..వారందరికీ వందనాలు..!

### 'రిపబ్లిక్‌డే'లో ఉన్నతాధికారులచే అవార్డులందున్న మండలాధికారులు



కొయ్యూరు, జనవరి26, ప్రభాతవార్త

సక్రమంగా విధులు నిర్వర్తించినందుకుగానూ మండలానికి చెందిన పలువురు అధికారులు రిపబ్లిక్‌డే సంధర్భంగా పాడేరులో జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా ఎస్పీ తుహీన్‌సిన్హా, ఐటిడిఏపిఒ అభిషేక్ తదితరుల చేతులమీదుగా ఉత్తమ అవార్డులందుకున్నారు. రెవెన్యూశాఖకు చెందిన పలుకార్యక్రమాలు సంభంధించి ఉత్తమ పనితీరు కనబర్చినందుకుగాను తహశీల్దార్ సిహెచ్.తిరుమలరావు ఉత్తమ అవార్డు అందుకోగా, మండలంలోని నాడు-నేడు, తదితర ఇంజనీరింగు పనులను సక్రమంగా, సకాలంలో నిర్వహించినందుగాను మండల ఇంజనీరింగుఅధికారి రామకృష్ణ (జెఇ)ను స్వయంగా జిల్లాకలెక్టర్ ఉత్తమఅవార్డుకు ఎంపికచేసి అందించారు. అలాగే మారుమూల యు.చీడిపాలెం పిహెచ్‌సి వైద్యాధికారిగా స్థానికంగా నివాసముంటూ గిరిజనులకు సకాలంలో సక్రమంగా వైద్యం అందిస్తున్నందుకుగాను డా.జయప్రకాష్‌కు ఉత్తమ అవార్డు వరించింది. అలాగే హౌసింగ్‌శాఖ నుండి ఉత్తమపనితీరు కనబర్చినందుకు డౌనూరు ఇంజనీరింగు అసిస్టెంటు గాదిరాజు పాపాయమ్మను రాష్ట్రస్థాయి అవార్డు వరించింది. అలాగే మంప హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు ఉత్తమ అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. కాగా ఈ ఉత్తమ అధికారులను పలువురు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## పాపాహోంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథి డిసిపి క్రైమ్ టి.వెంకటరత్నం



జగదాంబ, జనవరి 26, ప్రభాతవార్త

సూర్యాబాగ్‌దరి పోలీస్‌క్వార్టర్స్‌లో గల పాపాహోం ప్రాంగణంలో గణతం దినోత్సవ వేడకలు నంగా రిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిపి క్రైమ్ టి.వెంకరత్నం హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆమె గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించరు. పాపాహోమ్ విదాయర్థని విదాయ ర్థులకుఉజ్వలమైన భవిషత్ దిశగా అడుగులు యాలన్నారు. కార్యక్రమంలో డి.సూర్యప్రకాశరావు, ఉపాధ్యక్షుఉ పి.వెంకటేశ్వర రావు, సంయుక్తకార్యదర్శి వివిఎస్. ప్రకాశరావు, మీడియా ఇన్‌చార్జి ఎంవి రాజశేఖర్, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త సుప్రో ప్రాఫిట్‌ట్రక్ ఎక్సెల్‌సిరీస్ విడుదల

జగదాంబ, జనవరి 26, ప్రభాతవార్త

భారత దేశంలో స్మాల్‌కమర్షియల్ వెహికల్స్ (ఎస్‌సివి)లులో మార్కెట్ లీడర్‌గా ఉన్న మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ డీజిల్ సిఎన్‌జి డ్యుయో వేరియంట్‌లలో లభ్యమయ్యే కొత్తసుప్రో ప్రాఫిట్‌ట్రక్ ఎక్సెల్‌సిరీస్‌ను విడుదల చేస్తున్నట్టు సంస్థ సిఇఒ నళినీకంత్ వెల్లడించారు. సుప్రో ఫ్లాట్‌ఫారమ్ యొక్క విజయంపై ఆధాపడి తీర్చిదిద్దిన, ప్రాఫిట్ ట్రక్‌ఎక్సెల్ సిరీస్ దాని అత్యుత్తమ శక్తి, అసాధారణమైన శైలి, అసమానమైన భద్రత చాలాగొప్ప సౌకర్యాలతో చివరి-మైలుకనెక్టివిటీని పునర్నిర్వచించటానికి రూపొందించబడింది. సుప్రోను తొలుత 2015లో విడుదల చేసారు. సుప్రో ప్రాఫిట్‌ట్రక్ ఎక్సెల్ సిరీస్ సరసమైన ధరలలో లభిస్తుంది. బ్రాండ్ వాల్యూమ్‌లో ఆరు రెట్లు పెరుగుదలకుదోహదపడిన సుప్రో సిఎన్‌జి డ్యుయో విజయం తర్వాత, కొత్త మహీంద్రా సుప్రో ప్రాఫిట్ ట్రక్ ఎక్సెల్‌బహుళ ఇంజిన్ ఇంధన ఎంపిలు, ఆధునిక శైలి, అధునాతన భద్రతను కల్పిస్తుందని సంస్థ సిఇఒ నళినీకాంత్ తెలిపారు.

ప్రభాత వార్త

సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం సిటిలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న రిపోర్టర్లకు సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– ఇంటర్ లేదా డిగ్రీ
– స్థానికంగా నివాసం
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

జీవీఎంసీ, వీఎంఆర్‌డిఎ, కలెక్టర్ ఆఫీస్

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 05-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

డోర్ నెం.50-1-16/10/బి, దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం -530016

## విశాలాంధ్ర భీమిలి జోన్ ఇంచార్జి గా రౌతు నాగరాజు



విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త

విశాలాంధ్ర పత్రికను భీమిలి నియోజకవర్గంలో విస్తృతంగా అభివృద్ధి చేయడంలో ఎనలేని కృషి చేస్తున్న ఆనందపురం విశాలాంధ్ర రిపోర్టర్ రౌతు నాగరాజు ను భీమిలి ఇన్‌చార్జి గా నియమించారు. శుక్రవారం మాకిక వలస ఎడిషన్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన సమితి పాలకవర్గ సభ్యులు పి కామేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన విశాఖజిల్లా విలేకరుల సమావేశం లో బ్యూరో చీఫ్ రిపోర్టర్ పి రామకృష్ణ నాగరాజుకు నియమిస్తూ ప్రకటించారు. ప్రజా ప్రతినిధులను కదిలిస్తున్న నాగరాజుసేవల మరింత పత్రికకు అందించాలన్న లక్ష్యంలో భాగంగానే జోన్ ఇన్చార్జిగా నిమించినట్లు తెలిపారు. విశాఖ ఎడిషన్ మేనేజర్ ఎస్ నరసింహులు సబ్ ఎడిటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం

విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవ వేడుకలు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతిలో యువత పాలు పంచుకోవాలని దేశానికి అందించదానికి ప్రజాకాంక్షయుతంగా కృషి చేస్తోందని ఛాన్సలర్ పేర్కొన్నారు. దేశం గర్వించ తగ్గ పరిశోధనలను జరపడానికి దాదాపు వంద కోట్ల రూపాయలతో ఆధునాతన ప్రయోగశాలలను నెలకొల్పామని తెలిపారు అత్యున్నత నిపుణులను పరిశోధనలకు పర్యవేక్షకులుగా నియమించామని అలాగే నూతన అవిష్కరణలను ప్రోత్సహిస్తున్నామన్నారు. గీతంను దేశంలో అత్యుత్తమ విశ్వవిద్యాలయంగా నిలపడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ జీఎస్ఆర్ ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాలక్ష్మి, గీతం సైన్స్ డీన్ ఎస్ కృష్ణ గీతం దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. డి సీతారామారాజు గీతం స్పోర్ట్స్ డైరెక్టర్ యు విజయకుమార్ ఎన్‌సిసి అధికారులు డా. శ్రీనివాస్, డా.పరిమళ వేణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి ఆయన సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులకు దేశ భక్తి గీతాలతో పాటు దేశభక్తిని ప్రభోదించే సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు.

## అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

**జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ**



అనకాపల్లి, జనవరి 26, ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ క్యాంప్ ఆఫీస్, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ జాతీయ పతాకావిష్కరణ చేసి సిబ్బందికి గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నామన్నారు. స్వాతంత్ర్యం పొందిన అనంతరం భారతదేశంలో పరిపాలన కొరకు అత్యంత ఆవశ్యకత కలిగిన తన సొంత రాజ్యాంగం అమలు చేయాలని నిర్ణయించుకుని రాజ్యాంగ ముసాయిదా కమిటీని ఏర్పాటు చేసారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ రూపొందించిన భారత రాజ్యాంగం 1950జనవరి 26న అమలులోకి వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన బి విజయభాస్కర్ అదనపు ఎస్పీ పి సత్యనారాయణరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ వి సుబ్బరాజు, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ అదనపు ఎస్పీ ఆపరేషన్ సింగ్‌జా పరవాడ సబ్ డివిజన్‌డిఎస్పీ సత్యనారాయణ ఎఆర్‌డిఎస్పీ పి నాగేశ్వరావు బి శారద, ఇన్స్పెక్టర్ అల్లు లక్ష్మణమూర్తి చంద్రశేఖర్ పైడపు నాయుడు, అప్పలనాయుడు, రామకృష్ణరావు వెంకట్రావు సతీష్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మురళీకృష్ణ వారి సమక్షంలో జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

## ఈఎన్‌సీలో రిపబ్లిక్ డే వేడుకలు

విశాఖసిటీ, జనవరి 26 ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవం సందర్భంగా వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా ఈఎన్‌సీ పరేడ్ గ్రౌండ్ జరిగిన సెరిమోనియల్ పెరేడ్‌ను సమీక్షించారు. కమాండ్‌కు చెందిన ఓడలు, జలాంతర్గాములు, సంస్థలు,డిఫెన్స్ సెక్యూరిటీ కార్ప్స్,సీ క్యాడెట్ కార్ప్స్ నుండి 600 మంది సిబ్బంది ఈ కవాతులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ ఆఫ్ స్టాఫ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంగా దేశం యొక్క అభివృద్ధి తోపాటు ప్రాముఖ్యతను అందరికీ గుర్తు చేసారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతతోపాటు ముందున్న సవాళ్ల గురించి స్పష్టంగా ఆయన వివరించారు. ఈస్టర్న్ నేవల్ కమాండ్ యొక్క అధిక టెంపో కార్యకలాపాలు కార్యాచరణ సంసిద్ధతను నిర్వహించడంలో ధృఢమైన శక్తిని ఆయన అభినందించారు. ఈఎన్‌సీ యొక్క నైపుణ్య, విమానాలు కార్యకలాపాలను చేపట్టి మద్దతు ఇవ్వగల తూర్పు నౌకాదళ కమాండ్ యొక్క సామర్థ్యాన్ని ప్రదర్శించాయని ఆయన తెలిపారు. మిలాన్ -24 భారీ స్థాయి లో జరగనున్నాయని ఏర్పాట్లు వేగవంతమాలతో సహా సమీప భవిష్యత్తులో అనేక కార్యకలాపాలు నిర్వహించాలని కూడా చీఫ్ ఆఫ్ స్టాఫ్ తెలియజేశారు. తూర్పు నావికాదళం యొక్క 20 నౌకలు తోపాటు 50 విమానాలతో 50 దేశాలకు చెందిన ప్రతినిధులు డెస్టినీ నగరాన్ని సందర్శిస్తారని ఈవెంట్ గొప్ప విజయం అని ఆయన తెలిపారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే విశాఖనుంచి పోటీచేయాలి

**ఉత్తరాంధ్ర ప్రజలు అమరావతిని ఏకైక రాజధానిగా కోరుకుంటున్నారు.విశాఖ ఉక్కుతోపాటు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారు**



విశాఖసిటీ, జనవరి 26 ప్రభాతవార్త

విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ బారి నుంచి కాపాడకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వోట్లు చూస్తున్నారని తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ ఆరోపించారు. ఇదే విషయమై ఆయన విజెఎఫ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలు అమరావతిని ఏకైక రాజధానిగా కోరుకుంటున్నారని తెలిపారు. విశాఖ ఉక్కు తోపాటు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారన్నారు. ఉమ్మడి ఏపి విడిపోయిన తర్వాత మిగిలిన ఏకైక భారీ పరిశ్రమ విశాఖ పరిశ్రమ అని అన్నారు. ఎంతో మంది ప్రాణత్యాగం చేసిన ఉక్కు పరిశ్రమని దాని పై ముఖ్యమంత్రి వైఖరి చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. ఉత్తరాంధ్రలో ఒక్క అభివృద్ధి పనిని చేయలేకపోయారని అభివృద్ధి చేసామని చెప్పుకుంటున్నా పై ఆయన మండిపడ్డారు. మరో సారి ప్రజలను మోసం చేసేందుకు భీమిలీలో ఎన్నికలకోసం బహిరంగ సభను పెట్టారని ఉత్తరాంధ్రకోసం పట్టించుకోలేని సీఎం ఏ ముఖంపెట్టుకొని వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. త్రాగునీటి ప్రాజెక్టు సృజల స్రవంతిని అటకెక్కించారని తాను సీఎం చేసిన అభివృద్ధిపై అదే వేదిక పై మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. శారదాపీఠం స్వరూపనంద్రేంద్ర సరస్వతితో కలసి హిందువుల ఓటు బ్యాంకు కోసం కుట్రలు చేసారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడెపూడి దొరబాబు, డాక్టర్ పపూర్ నికుంజ్, 31వ డివిజన్ మహిళా అధ్యక్షురాఇలు బసరమాని రమాదేవి. గుడ్ల హేమలత పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం వేడుకలు

విశాఖసిటీ, జనవరి 26 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో గణతంత్రదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ జిల్లా అధ్యక్షులు పాల్గోని జెండా ఆవిష ్కరించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రజలకు ముందుగా గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్రం తీసుకొన్ని మహనీయులను మరవకూడదని వారి త్యాగాలను భావితరాలకు తెలియజేస్తూండాలని తెలిపారు. అనంతరం కోలాగురువులు విశాఖపట్నం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేసారు.

## హుకుంపేట జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్



**కొట్టగుల్లి సింహాచలం నాయుడుకు ఉత్తమ ప్రశంసా పత్రం**

పాడేరు, జనవరి26, ప్రభాతవార్త

ఉత్తమ పనితీరు..ఉత్తమ సేవలు అందించిన హుకుంపేట ప్రభుత్వ జూనియర్‌కళాశాల ప్రిన్ పాల్‌కొట్టగుల్లి సింహాచలంనాయుడుకు ఇంటర్మీడియెట్ విద్యాశాఖ తరుపున ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం పాడేరు గణతంత్రదినోత్సవ వేడుకల్లో అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్స్‌పాల్ కొట్టగుల్లి సింహాచలంనాయుడు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఉత్తమ ప్రశంసా పత్రాన్నిఅందజేసిన జిల్లా కలెక్టర్,పిఓ,ఎస్పీ ఉన్నతధికారులకు ప్రత్యేక కృతతలు తెలియజేసారు.

## అదనపు రద్దీ కోసం ప్రత్యేక రైళ్లు



విశాఖసిటీ, జనవరి 26 ప్రభాతవార్త

పండగ సందర్భంగా అదనపు రద్దీని కోసం ప్రత్యేక రైళ్లు నడుపుతున్నాట్లు రైల్వే అధికారులు తెలిపారు. న్యూ జల్‌పైగరి - కోయంబత్తూర్ తో పాటు షాలిమార్ - ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ వన్ వే ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించామని తెలియజేశారు. 05795 న్యూ జల్‌పైగరి - కోయంబత్తూరు ప్రత్యేక రైలు ఈనెల 29 సోమవారం 21.15 గంటలకు న్యూజల్‌పైగురిలో బయలుదేరి మరుసటి రోజు 23.10 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరిగి 23.35 గంటలకు బయలుదేరి బుధవారం 20.30 గంటలకు కోయంబత్తూరు చేరుకుంటుంది.

**షాలీమార్ -ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ (02841) స్పెషల్ ...**

రైలు నెంబరు 02841 షాలిమార్ -ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ వన్‌వే స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 29 సోమవారం 14.35 గంటలకు షాలీమార్ లో బయలుదేరి మరుసటి రోజు 3.50 గంటలకు విశాఖ చేరుకుని 4.10 గంటలకు బయలుదేరి ఎమ్‌జీఆర్ చెన్నై సెంట్రల్‌కు బయలుదేరి వెళ్ళనుంది. ఈ ప్రత్యేకరైళ్ల ను ప్రయాణికులు వినియోగించుకోవాలని రైల్వే అధికారులు కోరారు.

## అంగరంగ వైభవంగా ఘనంగా గణతంత్ర వేడుకలు

జగదాంబ, జనవరి 26, ప్రభాతవార్త



వన్‌టౌన్‌లో గల శ్రీస్వామివివేకానంద సంస్థలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగాసంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్,రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మక్సుద్ అహ్మద్ పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం అంటే భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చిన రోజు, సర్వసత్తాక, మ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా మన భారత దేశం అవతరించింది.ఈ సందర్భంగా సంస్థ నుండి లక్ష్మీ టాకీస్ వరకు భారీ జెండార్యాలీని ప్రదర్శించారు. ఈ కార్య క్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు, మహిళా సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## ఉన్నతాధికారుల చేతులుమీదుగా ఉత్తమ సేవా ప్రశంసాపత్రం



విశాఖసిటీ, జనవరి 26 ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అందత్వనివారణ సంస్థ ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో పారా మెడికల్ ఆఫతల్మిక్ అధికారి గా పనిచేస్తున్న ఆర్ సురేష్ సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లిఖార్జున, పోలీసు కమిషనర్ రవిశంకర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసాపత్రం అందజేశారు. 2010వ సంత్సరంలో ఉద్యోగం లో చేరినప్పటినుంచి అనేక విధములుగా జిల్లా అందత్వ నివారణ సంస్థ నిర్వహించిన ఉద్యోగ సేవల్లో భాగంగా 2017 లోనూ 2019 లోనూ జిల్లా కలెక్టర్ వారి చే ప్రశంసా పత్రాలను అందుకొని మరలా వారి సేవలను గుర్తించి మూడువ సారి ఉత్తమ సేవా ప్రశంసాపత్రం ను అందుకున్నారు. జిల్లా ప్రోగ్రాం మేనేజరు గా పనిచేసే ప్రమోహన్ పైన బదిలీ అయిన డాక్టర్ పి.విశ్వమిత్ర ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరిటెండెంట్‌గా నూతన బాద్యతలు తీసుకున్న డాక్టర్ వి.మీనాక్షి వైద్య వైద్య సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ప్రపంచంలోనే భారత రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు-తహశీల్దార్ ప్రసాద్




మాకవరపాలెం జనవరి 26 ప్రభాతవార్త

ప్రపంచంలోనే భారతరాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని పలుదేశాలు రాజ్యాంగ ప్రాధమిక అంశాలు క్రోడీకరించి పొందుపరచిన సువిశాల రాజ్యాంగం మనదని తహశీల్దార్ ఎంవివి ప్రసాద్ అన్నారు. ఈమేరకుశు క్రవారం 75వ గణగంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కార్యాలయ సముదాయంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను అయన విస్కరించారు.ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల విధ్యార్థులు జాగీతగాలతో అప్రాంతమంతా మారుమ్రోగింది. అనంతరం తహశీల్ధార్ ప్రసాద్ మాట్లా డుతూ సువిశా భారతావణి పరిపాలకు అనువుగా ప్రాధమిక హక్కులు ప్రతీ షౌరుడు స్వేచ్ఛగా అనుభవించే విదంగా భారత రాజ్యాంగాన్ని బాబురాజేంద్రప్రసాద్ అధ్య క్షతన డాక్టర్ బి.అర్. అంభేధ్కర్ ముసాయిదాను అమోదించడం జరిగిందన్నారు. సువిశాల భారతదేశంలో రాజ్యాంగంలో పొందుపరచిన అంశాలు అధారంగా పాలన సాగుతుందన్నారు. ఎంతదో మహనీయులు తమ త్యాగాల ఫలితంగా వచ్చిన రాజ్యాంగం మనం అనుభవిస్తున్నామన్నారు. ప్రతీ వ్యక్తి తన వృత్తిలో ప్రజలు అవసరమైన సేవలు అందిచండమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళిగా ప్రసాద్ అభివర్ణించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ధార్ శంకర్‌రావు రెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అదే విదంగా మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్చి ఎంపిడిఓ సీతామహలక్ష్మి ప్రాధమిక అరోగ్యకేంద్రంలో డాక్టర్ సీతామహలక్ష్మి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పి.రామకృష్ణారావు ఇమ్మానియేల్ సంస్థలో అధినేత కె.జీవన్‌రాయ్ అవంతి కళాశాలలో ప్రిన్సిపాల్ మోహన్‌రావు జాతీయ జెండాను అవిస్కరించారు. ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ అవార్డులు అందుకున్న పలువురు అధికారులు

మాకవరపాలెం జనవరి 26 ప్రభాతవార్త




మాకవరపాలెం మండలంలోని పలువురికి వృత్తిపరంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేసారు. ఈమేరకు శుక్రవారం అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జరిగిన కార్యక్రమంలో వృత్తిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాకవరపాలెం ప్రాదమిక అరోగ్యకేంద్రం పరిదిలో పనిచేస్తున్న సీనియర్ అరోగ్యకార్యకర్త అడిగర్ల జయలక్ష్మి జిల్లా ఎస్.సి మురళీకృష్ణ సమక్షంలో జిల్లాకలెక్టర్ రవిపటాన్‌శెట్టి చేతులమీదగా అవార్డును అందకున్నారు. అదే విధంగా ఇన్‌చార్చి ఎంపిడిఓ సీతామహలక్ష్మి మండల సర్వేయర్ శ్రీరామూర్తి పైడిపాల సచివాలయ సర్వేయర్ బాను ప్రసాద్ తదితరులు కలెక్టర్ అవార్డు తీసుకున్నవారిలో ఉన్నారు.

## జిల్లాకలెక్టర్ చేతులు మీదుగా పురస్కారాన్ని అందుకున్న డిప్యూటీ తహశీల్దారు

రాజవొమ్మంగి, జనవరి 26, ప్రభాతవార్త



శుక్రవారం 75వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కేంద్రమైన పాడేరులో జరిగిన కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ చేతులు మీదుగా రాజవొమ్మంగి మండల డిప్యూటీ తహశీల్ధారు అల్లు సత్యనారాయణ ఉత్తమ విధి నిర్వహణలో ప్రసంశాపత్రాన్ని అందుకున్నారు .అంకితభావంతో విధి నిర్వహణలో విశిష్టసేవలకు ఈప్రసంశాపత్రాన్ని పొందారు. రాజవొమ్మంగి మండల డిప్యూటీ తహశీల్ధారుగా 2019సం.జూలైలో విధుల్లోకి చేరిన సత్యనారాయణ 3,000కు పైగా ప్రజాసమస్యలను పరిష్కరించడానికి కృషి చేసారు. 2021 సం.లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అప్పటి ఐటిడిఎ పిఓ ప్రవీణ్‌ఆదిత్య చేతులుమీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. ఉమ్మిడి తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో 2022సం.లో జనవరి 26 సందర్భంగా అప్పటి జిల్లాకలెక్టర్ హరికిరన్ చేతులు మీదుగా ప్రసంశాపత్రాన్ని పొందారు. 75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాజవొమ్మంగి తహశీల్ధారు కార్యాలయకంప్యూటర్ ఆపరేటర్ త్రినాద్ ప్రసంశాపత్రాన్ని పాడేరు పిఓ అభిషేక్, జిల్లాఎస్పీ తుహిన్‌సిన్హా చేతులు మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకోవడం జరిగింది, చెరుకుంపాలెం పంచాయతీ బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు బొంకు ఎర్రాజాశాస్త్రి జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ చేతులు మీదుగా ఉత్తమ విధి నిర్వహణ ప్రశంసాపత్రాన్నిఅందుకొన్నారు.

## సిఎం బహిరంగ సభను విజయవంతం చేయండి

**సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షురాలు కొర్ర రాధిక**



అరకులోయ, జనవరి 26, ప్రభాతవార్త

విశాఖ జిల్లా భీమిలి, సందివలసలో నేడు జరగబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభకు అరకులోయ నియోజకవర్గం నుండి పార్టీ కార్యకర్తలు, కన్వీనర్లు, గృహ సారధులు, అభిమానులు అదిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని మండల సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు కొ ర్ర రాధిక విజ్ఞప్తి చేసారు. శుక్రవారం మండలంలోని కొత్తభల్లుగుడ గ్రామం లో సిఎం సభను విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుతో ఆమె మాట్లాడుతూ బీమిలి సందివలస లో నేడు జరిగే సిఎం బహిరంగ సభ కు పార్టీ కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. రానున్నది వైసిపి ప్రభుత్వమని, సందివలసలో జరిగే ఎన్నికల శంఖారావం కు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ప్రజలు జగన్న పాలనను మరో సారి కోరుకుంటున్నారని, వైసిపి హయంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనించిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రజలు ఓటు తో ఆశ్వీరదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వైస్ సర్పంచ్ ఏలేశ్వరావు, నగేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 'సేవాకార్యక్రమాలతో..ఇకపై 'ఆరోగ్యపరిరక్షణ'..!

**గిరిజను'మది'లో పాదిగిన 'ఆర్ట్ఆఫ్‌లివింగ్'-30న విశాఖకు గిరిజనులు**

కొయ్యూరు, జనవరి26, ప్రభాతవార్త




ఇంతవరకు మైదాపప్రాంతంతోపాటు ఏజన్సీ లో అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించిన 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' సంస్థ ఇకపై ఆరోగ్యపరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించే లక్ష్యంగా ఈనెల30న విశాఖపట్నంవిచ్చేస్తున్న సంస్థ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్‌తో మమేకమయ్యేందుకు ఏజన్సీ నుండి తరలివెళ్లేందుకు గిరిజనులు పెద్దఎత్తున సమాయత్తమవుతున్నారు. ఒత్తిడి,హింసలేని సమాజనిర్మాణ లక్ష్యంగా శ్రీశ్రీ రవిశంకర్ 1981సం.లో బెంగులూరు కేంద్రంగా స్థాపించడం జరిగింది. దేశంలోనేకాక 170దేశాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ యోగా,ధ్యానం. వ్యక్తిగత వికాసం, అభివృద్ధికి ఎంతో కృషిచేయడంతోపాటు విపత్తులు సంభవించినచోట సేవాకార్యక్రమాలు చేపడుతూనే, యుద్ధసమయాల్లో శాంతి నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటుంది. అలాగే విద్యుత్,తాగునీరు,విద్య తదితర మౌళికవసతులు లేని గ్రామాల్లో వాటి కల్పనకు సంస్థ తనవంతు సాయమందిస్తుంది.పలుగ్రామాల్లో పాఠశాలలు కూడా నెలకొల్పింది. కోవిడ్‌సమయంలో ఏజన్సీలోని అనంతగిరి, ముంచంగిపుట్టు, జి.మాడుగుల, సీలేరు, రాజేంద్రపాలెం, కంతారం, డౌనూరు, కేడిపేట పిహెచ్‌సిలకు రూ.12లక్షల విలువైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు ఇవ్వడమేకాకుండా, మండలంలోని పలువురు ఎఎన్‌ఎంలకు పల్స్ ఆక్సీమీటర్లు అందజేసింది. మండలంలోని కొమ్మిక ఆశ్రమపాఠశాల విద్యార్థులకు రూ.3లక్షల దుస్తులు ఇచ్చిన సంస్థ కోవిడ్‌లో 200మంది బాధితకుటుంబీకులకు రూ.1లక్ష నిత్యావసరసరుకులు అందించింది. డి.కొత్తూరులో గిరిజనులు మూత్రపిండాల వ్యాధికి గురవుతున్నందున గ్రామంలో రూ.2.5లక్షలతో ఆర్ఓ ప్లాంట్ నెలకొల్పడం జరిగింది. అలాగే 2019 సం.లో పెందుర్తి వైటిసి, పోస్టుమెట్రిక్ హాస్టల్‌నందు 200మంది గణిత,ఆంగ్ల ఉపాధ్యాయులకు వ్యక్తిగత వికాసం, యోగాపై శిక్షణనివ్వడం జరిగింది. మండలంలోని తాటిమానుపాలెం, కొత్తపల్లి గ్రామాల అగ్నిబాధితులను సంస్థ ఆదుకోవడం జరిగింది. డౌనూరు ఆశ్రమ విద్యార్థి ప్రైవేటు మెడికల్‌సీటు సాధించడంతో ఆ విద్యార్థికి రూ.80వేలు అందించడం జరిగింది. అలాగే క్యాన్సర్‌తో బాధపడుతున్న రాజేంద్రపాలెం బాలుడు గోకిరి శ్యాంప్రకాష్‌ను ఆర్థికంగా ఆదుకోవడం జరిగింది. ఇకపై ఆరోగ్యపరిరక్షణపై దృష్టి సారించనున్న సంస్థ గిరిజన మహిళల రుతుక్రమ సమస్యలు, అపోహలపై అవగాహన కల్పించేందుకు తదితర ఆరోగ్యపరిరక్షణ చర్యల నిర్వహణకై సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నేపధ్యంలో ఈనెల30 విశాఖపట్నం సంస్థ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ రానుండటంతో సంస్థ టీచర్ జెవిగిరిబాబు ఏజన్సీనుండి గిరిజనులను తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## అంగన్వాడిపోస్టుల భర్తీకై ధరఖాస్తులు ఆహ్వానం



**కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి**

కొయ్యూరు, జనవరి26, ప్రభాతవార్త

మండలంలోని వివిధ పంచాయితీల్లో ఖాళీగాఉన్న అంగన్వాడిపోస్టుల భర్తీకై స్థానికులైన అర్హులనుండి ధరఖాస్తులు కోరుతున్నట్టు కొయ్యూరు సిడిపిఓ విజయకుమారి తెలిపారు. మండలంలోని కినపర్తి పంచాయితీ, భీమవరంలో మినిఅంగన్వాడి కార్యకర్త, అలాగే మూలపేట పంచాయితీ, మర్రిపాలెం అంగన్వాడి ఆయా, అలాగే ఎం.భీమవరం పంచాయితీ, జెర్రిగొంది అంగన్వాడి ఆయా, మంప పంచాయితీ, ఆర్.దొడ్డవరం ఆయా పోస్టుల భర్తీకై ధరఖాస్తులు స్వీకరించనున్నట్టు సిడిపిఓ వివరించారు. ఈనెల26నుండి ఫిబ్రవరి 19వ తేదీ సాయంత్రం 5గంటలలోపు స్వయంగా కొయ్యూరు ఐసిడిఎస్ కార్యాలయానికిగాని, లేదా పోస్టుద్వారా గాని ధరఖాస్తులు అందజేయాలని తెలిపారు. గడువు తరువాత వచ్చిన ధరఖాస్తులు తిరస్కరించబడతాయన్నారు. విద్యార్హతనుబట్టి పోస్టులను కేటాయించనున్నట్టు సిడిపిఓ వివరించారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## మండలంలో ఘనంగా గణతంత్రవేడుకలు

కొయ్యూరు, జనవరి26, ప్రభాతవార్త



శుక్రవారం మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో, ఆసుపత్రుల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని మండలపరిషత్, తహశీ ల్దార్‌కార్యాలయం, కొయ్యూరు,మంప పోలీసు స్టేషన్లలోనూ, అలాగే వ్యవసాయ, జిసిసి, ఐసిడిఎస్, పిఎసిఎస్, వెటర్నరీ తదితర కార్యాల యాల్లోనూ, పాఠశాలల్లోనూ గణతంత్రవేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా జాతీయజెండాలను ఎగురవేసిన తరువాత విద్యార్థులు జాతీయగీతాలను ఆలపించారు. స్వాతంత్ర్యం అందులో గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. దేశనాయకులు, స్వాతంత్ర్యసమరయోధుల జీవితాలను, వారి పాత్రను వివరించారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ప్రతీఒక్కరూ జాతీయభావం, దేశభక్తి కలిగియుండాలని, దేశనాయకులు చేసిన త్యాగాలను గుర్తెరిగి నడుచుకోవాలన్నారు.

## అంగన్‌వాడీ హెల్పరు పోస్టుకు అర్జీలు స్వీకరణ : సిడిపిఓ యల్.దేవమణి

రాజవొమ్మంగి, జనవరి 26, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలోగల బడదనాంపల్లి అంగన్‌వాడీ కేంద్రం సహాయకురాలు (హెల్పరు) పోస్టుకుపిబ్రవరి 10 తేదీ సాయంత్రం ఐదు గంటలు లోపు కార్యాలయానికి గిరిజన మహిళా అభ్యర్థులు మాత్రమే అర్జీలను ఇవ్వాలని సిడిపిఓ యల్.దేవమణి తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణత పొంది, 35సం.లోపు వయస్సు, ఆధార్, రేషన్, ఎస్టీ కులధ్రువపత్రాల జిరాక్సు కాఫీలపై గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ చేయించాలన్నారు. ఆగ్రామకోడలు అయ్యి స్థానికంగా నివాసం ఉంటున్నట్లు తహశీల్ధారు ధ్రువీకరణతో బాటురెండు పోటోలు, పోస్టల్ కవరుపై రూ.5లు స్టాంప్‌ను అంటించి పైన చెప్పిన అన్ని వివరాలను అందించాలన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయ పనిచేసే వేళల్లో సంప్రదించాలని సిడిపిఓ యల్.దేవమణి తెలియజేస్తున్నారు.

## ఘనంగా 75 వగణతంత్ర్య దినోత్సవ వేడుకలు



రాజవొమ్మంగి, జనవరి 26, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద యంపిపి గోము వెంకటలక్ష్మి శుక్రవారం జరిగిన 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను యంపిడిఓ విజయరంగారావు ఎగురవేసారు. ఈసందర్భంగా యంపిపి మాట్లాడుతూ గణతంత్ర్య దినోత్సవ విశిష్టతనుతెలిపారు. ఈకార్యక్రమంలో యంఇఓలు కె.తాతబ్బాయిదొర, సూరయ్యరెడ్డి, సిఆర్పీలు విష్ణువర్ధన్, మంగరాజు, శ్రీనివాస్, సతీష్, ఆదినారాయణరెడ్డి, యంపిడిఓ, ఉపాధిహామీ కార్యాలయాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి తహశీల్ధారు కార్యాలయంలో తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, జిసిసి కార్యాలయంలో మేనేజర్ విజయలక్ష్మి, ఐసిడియస్ కార్యాలయంలో సిడిపిఓ ఎల్.దేవమణిలు జాతీయ జెండాలను ఎగరువేసాశారు.రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకయ్య, రాజవొమ్మంగి పిహెచ్‌సిలో డా.నాగార్జున, డా.సుష్మ ఆద్వర్యంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలుజరిగాయి. జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ టి.రఘునాధరావు, జెడ్డంగి పిహెచ్‌సిలో డా.యామినిప్రియ, జెడ్డంగి ఆశ్రమపాఠశాలలో హెచ్‌ఎం,.వారాతి శైలజ, సింగంపల్లి ఆశ్రమపాఠశాలలో హెచ్ఎం సుబ్రమణ్యేశ్వరిలు జాతీయ జెండాలను ఎగురవేసారు. చెరుకుంపాలెం పంచాయతీ బోర్నగూడెం ఆశ్రమపాఠశాలలో పూర్వ విద్యార్థులు దేశనాయకులు విగ్రహాలను ఏర్పాటు చేసారు. ఈకార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, పొట్టబోయిన రమణ, పైడిమల్లి, సతీష్, రమేష్, రాంబాబు, పెంటయ్య, కురుపల్లి రాజు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



శృంగవరపుకోట, జనవరి 26 ప్రభాతవార్త

75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు శుక్రవారం మండలంలోని ఘనంగా జరిగాయి. ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయులు ప్రాణాలర్పించిన మన దేశంకు స్వాతంత్ర్య తీసుకొచ్చారని ఆ మహనీయులను ఎల్లప్పుడూ గుర్తించుకోవాలని తెలిపారు. అలాగే మన దేశ రాజ్యాంగం ప్రపంచలోనే అతి పెద్దదని అన్ని రకాల సంస్కృతి సంప్రదాయాలు కలిగిన మనదేశంలో జన్మించినందుకు గర్విద్దామని తెలిపారు. అలాగే ఎంపిడిఒ, పోలీస్‌స్టేషన్, కోర్టు, ఫైర్, ఎస్‌ఈబీ స్టేషన్ ఇలా పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు మండల పరిధిలో కిల్తంపాలెం జవహర్ నవోదయ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



భోగాపురం, జనవరి 26 ప్రభాతవార్త

75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నెల్లిమర్ల నియోజవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి లోకం మాధవి భోగాపురం జనసేన పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా వందన కార్యక్రమం నియోజకవర్గజనసేన నాయకులు, జనసైనికులు, వీరా మహిళలతో నిర్వహించడం జరిగింది.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



విజయనగరం అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త

భారతదేశంలో భారత రాజ్యాంగాన్ని 1950 జనవరి 26 ఆమోదించారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరగడ రమేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం తోటపాలెంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని ఎంతో గౌరవించే పరిస్థితి ఉందన్నారు. మరి గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి రక్షణ లేకుండా చేసిందని ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.శ్రీనివాసరావు, స్టేట్ మైనారిటీ ఉపాధ్యక్షులు షరీఫ్, కరీం వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో గణతంత్ర దినోత్స వేడుకలు



విజయనగరం అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త

విజయనగరం జిల్లా బిజెపి కార్యాలయంలో 75 గణతంత్ర దినోత్స వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు పార్టీ శ్రేణులు జరుపుకొన్నాయి. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మనదేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న వచ్చిందన్నారు. అయినా మన దేశంలో భిన్నమతాలు, బిన్న కులాలు, బిన్న వర్గాల వారికి సమాన స్థాయిలో దేశ ఫలాలు అందించే క్రమంగా భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని తెలియజేస్తూ ఆ రాజ్యాంగం 1950 జనవరి 26న పార్లమెంటులో ప్రవేశపెట్టడం వెంటనే ఆమోదించి అప్పటి నుంచి అమలు చేశారన్నారు. ఆ రోజు నుంచి రాజ్యాంగంలో పొందుపరిచిన వివిధ చట్టాలను, ఆదేశిక సూత్రాలను పౌర హక్కలను పాటించడం ఆనవాయితీగా వచ్చిందన్నారు. ఈ రోజునే రిప్లబిక్‌డే గా ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీను, ఉప్పలపాటి రాజేష్‌వర్మ, విజయనగరం అసెంబ్లీ కన్వీనర్ ఇమంది సుదీర్, కుసుమంచి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



విజయనగరం అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తన స్వగృహంలో త్రివర్ణ పతకాని న్న ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గణతంత్ర ఔన్నత్యంతో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ముచ్చు లయయాదవ్, ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్, జోనల్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పాచిపెంట, జనవరి 26 ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. సందర్భంగా జాతీయ గీతాన్ని విద్యార్థులు ఆలపించి మరి జాతీయ గీతాన్ని తహశీల్దార్ ఎం.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. అలాగే తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అదిరోహించే విధంగా కృషి చేయాలని విద్యార్థులను కోరారు. ఉపాధ్యాయులు స్వాతంత్ర్య ప్రాధాన్యతను అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు బహుమతులు అందజేశారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకొని జాతీయ జెండా ఆవిష్కరించారు. మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెలజెండా



దత్తిరాజేరు, జనవరి 26 ప్రభాతవార్త

మండలంలో తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారి రమేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అధికారి వాణిశ్రీ మువ్వన్నల జెండా ఎగురవేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఆనంద్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలో అన్ని సచివాలయంలో ప్రభుత్వ పాఠశాలలో అధికారులు జెండాను ఎగురవేశారు. విద్యార్థులతో జాతీయ గీతాలాపన పాడించారు. ముందుగా ప్రజా, ప్రతినిధులతో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ వారు మనదేశాన్ని పరిపాలించే వారిని దేశ నాయకులు కృషి వల్ల మనకు 1947 ఆగస్టు 15 అర్ధరాత్రి స్వతంత్ర్యాన్ని తీసుకొచ్చారని అప్పటి నుంచి మన స్వేచ్ఛగా జీవించగలుతున్నారన్నారు. 1950 భారత రాజ్యాంగాన్ని రచించారని జనవరి 26 గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగా గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. స్వేచ్ఛాయుత భారతదేశంలో అభివృద్ధి అన్ని వర్గాలకు చేరువ కావాలని రాజ్యాంగ స్ఫూర్తిగా పరిరక్షించేలా ప్రజలందరూ బాధ్యత తీసుకోవాలని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, మజ్జి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



బలిజిపేట, జనవరి 26 ప్రభాతవార్త

మండలంలో వివిధ కార్యాలయాల్లో అంగరంగ వైభవంగా వేడుకలు జరిగాయి. గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా మహనీయులైనటువంటి జాతిపిత గాంధీజీ డాక్టర్ బి.ఆర .అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గుర్తు తెచ్చుకుని ఎంరో మహనుభావుల త్యాగఫలమే ఈ గణతంత్ర వేడుక జరుపుకోవడానికి కారణమని కొనియాడారు. స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎస్.ఐ అప్పారావు జెండా ఎగురవేశారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ అప్పలరావు జెండా ఎగురవేశారు. మండల పరిషత్ ఎంపిపి గుడివాడ నాగమని జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖలో ఉన్నటువంటి సర్పంచ్ రాగలత, ఎంపిడిఒ విజయలక్ష్మి, ఏవో భాను, పూర్తి శ్రావణ్‌కుమార్, ఎంఈఓ పాముల సింహాచలం, ఏపీవో కేశవరావు, స్థానిక వైఎస్సార్ సిపి సీనియర్ నాయకులు గుడివాడ జగన్, స్థానిక జడ్పీహైస్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కురుపాం, జనవరి 26 ప్రభాతవార్త

కురుపాం ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో న్యాయమూర్తి ఎ.రమేష్ మూడు రంగుల ముచ్చటైన జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చంద్రమౌళి, అశోక్‌కుమారస్వామి పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో అప్పారావు, తాలూకా ఆఫీసులో తహశీల్దార్ రమేష్‌కుమార్, పోలీస్‌స్టేషన్లో ఎస్.ఐ షణ్ముఖరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శంకరరావు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, ఎంపిటిసిలు బంగారునాయుడు, స్వామియాజులు, జిల్లా పరిషత్ కోప్షన్ సభ్యుడు నిషార్, మండల ఆప్షన్ సభ్యుడు జిలాని, కురుపాం మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్‌క ఆదిల్ పాల్గొన్నారు.

## గరివిడిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



గరివిడి, జనవరి 26 ప్రభాతవార్త

గరివిడిలో 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల పతకాలు రెపరెపలాడాయి. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ గొర్లె భాస్కరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, ఎఎంసి మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు,వైస్ఎంపీపీ జివి శ్రీరాములూయుడు తదితరులు పాల్గొన్నారు.గరివిడి సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా జయప్రసాద్ జెండాను ఆవిష్కరించగా కార్యక్రమంలో పరిపాలన అధికారి జి.అనిల్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ పాల్గొన్నారు. అలాగే స్థానిక పశువైద్య కళాశల వద్ద అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ షేక్ మస్తాన్‌భీ తదితరులు పాల్గొన్నారు. శ్రీరామ్‌నగర్ ఎఐఎస్‌డిఎస్ స్వయంప్రతిపత్తి కళాశాల వద్ద, శ్రీరామ్ జూనియర్ కళాశాల వద్ద లెఫ్టినెంట్ సురేష్‌కుమార్ జెండాను ఆవిష్కరించి ఎన్‌సిసి క్యాడెట్ లనుంచి గౌరవ వందనం స్వీకరించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక రైల్వే వంతెన దిగువన ఉన్న పొట్టి శ్రీరాములు, గాంధీ విగ్రహాల వద్ద ఆ సంఘం ప్రతినిధులు వివిఎస్ఎస్ఎన్ గుప్తా తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఐతంవలస పాఠశాల ప్రాంగణంలో హెచ్‌ఎం బాబ్జీ జెండాను ఎగుర వేయగా సర ్పంచ్ లక్ష్మి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. శ్రీవేద కళాశాల వద్ద ప్రిన్సిపాల్ డాక్టర్ చుక్క రమేష్‌నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను అధికారులు,ప్రజా ప్రతినిధులు వివరించారు. కార్యాలయాల వద్ద ప్రదర్శిత మైన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.

## నెల్లిమర్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నెల్లిమర్ల, జనవరి 26 ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ జి.రామారావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములు నాయుడు, ఎంఇఒలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ధర్మరాజు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.ఈ కార్యక్రమంలో హెచ్‌డిటి డి.శైలజ, ఎలక్షన్ డిటి ఎంవివిఎస్ మూర్తి,సిఎస్‌టిడి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సెంచూరియన్ యూనివర్శిటీ వద్ద వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రామగణేష్, సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ,సతివాడ జెటిఎన్ఎం కళాశాల వద్ద సత్యం నాయుడు ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.సిహెచ్‌సి ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ డాక్టర్ వినోద్ లాల్వాణి సెంచూరియన్ విశ్వవిద్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి,డీన్ పిఎస్‌వి రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్ ఎస్ వర్మ పాల్గొన్నారు.అలాగే నెల్లిమర్ల నగరపంచాయితీ కార్యాలయం వద్ద కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైసిపి నగర పంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్‌చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు,సచివాలయాల కన్వీనర్ మజ్జి గణేష్, కౌన్సిలర్లు, కార్యాలయ మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, ఆర్ఐ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గాంధీనగర్ కాలనీ సచివాలయం వద్ద రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జనా ప్రసాద్‌తో పాటు కౌన్సిలర్ జనా సంధ్యారాణి, కన్వీనర్ జనా రమణమ్మ, వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. జరజాపుపేటలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు పతాకావిష్కరణచేశారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల వద్ద ప్రిన్సిపాల్ ఉషారాణి, జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల కళాశాల వద్ద ప్రిన్సిపాల్,మత్స్య ్యకార బాలుర గురుకుల పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ ఈశ్వరరావు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయుడు కర్రి సూర్యనారాయణ తదితరులు పతాకావిష్కరణ చేశారు.మండలంలోని కొండవెలగాడ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎపిఎస్‌ఆర్‌టిసి విజయనగరం రీజనల్ చైర్‌పర్సన్ గదల బంగారమ్మ పాల్గొన్నారు.

## సీనియర్ అక్కౌంటెంట్ దొరకు ఉత్తమ ఉద్యోగి అవార్డు

నెల్లిమర్ల, జనవరి 26 ప్రభాతవార్త



స్థానిక ఉప ఖజానా కార్యాలయంలో సీనియర్ అక్కౌంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పాగి వీరన్నదొరకు ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. విజయనగరంలో శుక్రవారం జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దొర ఈ అవార్డును జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్ చేతుల మీదుగా అందుకున్నారు. శృంగవరపు కోట మండలం కిల్తంపాలెం గ్రామానికి చెందిన దొర తొలుత 2010 నుంచి 2018 వరకు గంట్యాడ మండలం పెదమదుపాడలో ఎస్‌జిటి ఉపాధ్యాయుడుగా పనిచేశారు. 2018లో గ్రూప్ 2 పరీక్షలో ఎంపికయి నెల్లిమర్ల ఉప ఖజానా కార్యాలయంలో సీనియర్ అక్కౌంటెంట్‌గా ఉద్యోగంలో చేరారు. అప్పటినుంచి ఇదే స్థానంలో పనిచేస్తున్నారు. ఉద్యోగులకు, పింఛను దారులకు అంకిత భావంతో సేవలు అందిస్తుండడంతో అందరి నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈయనకు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసి అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందజశారు.దొరకు ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించడం పట్ల ఉప ఖజానాధికారి టి.వెంకటరావు, సహచర ఉద్యోగులు అభినందించారు. ఉత్తమ ఉద్యోగి అవార్డుకు తన పేరును సిఫార్సు చేసిన జిల్లా ఖజాన అధికారి ఆర్.ఎ,ఎస్ కుమార్‌కు దొర ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఖేలో ఇండియా పోటీల్లో భావనకు రజతం.. నీరజకు కాంస్యం



నెల్లిమర్ల, జనవరి 26 ప్రభాతవార్త

తమిళనాడు రాజధాని చెన్నైలో జరుగుతున్న ఖేలో ఇండియా యూత్ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో మండలంలోని కొండవెలగాడ గ్రామానికి చెందిన రెడ్డి భావన పాల్గొని స్నాచ్‌లో 63 కిలోల క్లీన్ అండ్ జర్క్‌లో 84కిలోలు మొత్తం 147 కిలోలు ఎత్తి రజత పతకం సాధించింది.అలాగే మండలంలోని కొండవెలగాడ గ్రామానికి చెందిన బెల్లాన నీరజ 40 కిలోల కేటగిరీలో పాల్గొని స్నాచ్‌లో 52 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 62 కిలోలు మొత్తం 114 కిలోలు బరువు ఎత్తి కాంస్య పతకం సాధించినట్లు కోచ్, జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి చల్లా రాము వెల్లడించారు. ఈ సందర్భంగా భావనను,నీరజను జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు బెల్లాన లక్ష్మినాగేంద్ర, కార్యదర్శి రాము, అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి థింసాబాబు, బడేటి వెంకటరామయ్య ప్రతినిధులు అభినందించారు

## టిడిపి నియోజక వర్గ మీడియా ఇన్‌చార్జ్‌గా వర్మ

### ఉత్తర్వులు జారీ చేసిన అధిష్టానం



నెల్లిమర్ల, జనవరి 26 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ మీడియా ఇన్‌చార్జ్‌గా భోగాపురం మండల ం సవరవిల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు శిరువూరి మౌళి వర్మను పార్టీ అధిష్టానం నియమించింది.ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీ చేసింది. వర్మ గత పదేళ్ల కాలంగా టిడిపి లో కీలకంగా పనిచేస్తున్నారు. తన తండ్రి గత 25 సంవత్సరాలుగా పారీ ్టలో కొనసాగుతూ సేవలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను శత శాతం విజయవంతంగా నిర్వర్తించేందుకు కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ పదవి రావడానికి సిఫార్సు చేసిన పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, పార్టీ నాయకులకు కృతజ ్రతలు తెలుపుతున్నట్లు చెప్పారు. పార్టీ నాలుగు మండలాలకు చెందిన సీనియర్ నాయకుల సహకారంతో పార్టీ అధిష్టానం అప్పగించిన లక్ష్యాల సాధనకు కృషిచేస్తానని వర్మ అన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## షర్మిలను భారతంలో శిఖండిగా వాడుకొంటున్నా రా....



బొబ్బిలి,జనవరి26ప్రభాతవార్త

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబంలో కళంకితగా మిగిలిపోవద్దు అని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు విలేకర్లసమావేశం లో అన్నారు. ఇటీవల ఆమే ప్రవర్తించేతీరు చూస్తే ఆమే ఇలా మాట్లాడుతున్నదా.. లేక ఆడించేవారు ఆ ఇద్దరా అని అనుమానం వ్యక్తంఅవుతుందని అన్నారు.ఈమే ప్రవర్తన చూస్తే కురుక్షేత్రంలో శికండి మాదిరిగా తయారయిందని అనడంలో సందేహంలేదన్నారు. జగన్‌మోనరెడ్డి ప్రతిక్షణం రాష్టానికి ప్రత్యేక హోదా సంపాదించాలని కోరుకొన్న వ్యక్తిఅని అన్నారు.దేశంలో ఎక్కడ ఇలాంటి పరిపాల సాగించని ముఖ్యమంత్రి అనికొనియాడారు.నీవు చేసినవాఖ్యానాలు వలన మాపార్టీ మరింత బలపడి 175స్థానాలు గెలవడానికి సిద్దపడుతుందని అన్నారు. ఉమ్మడి రాష్టంలో దమ్మున్నవ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అతని ఇంటిలో ఇలాంటి వ్యక్తి ఉండడం చాలా బాదాకరంగా ఉందని అన్నారు. ఎన్నికలు దగ్గరిపడుతున్న సమయంలో ఇలాంటి రాజకీయపార్టీలు పుట్టుకొస్తాయని అన్నారు. మన ఆంధ్రప్రదేశ్‌కు కాంగ్రెస్‌పార్టీతీవ్ర నష్టం కలిగించి విభజన చేసిందని ప్రజలు ఆపార్టీనాయకులను, పార్టీని ఎట్టిపరిస్థితిలో నమ్మరని అన్నారు.ఆమే పార్టీపెట్టిక కనీసం ఒక్క ఎన్నికలో పాల్గొనకుండా నట్టేటముంచేసి కనుచూపు మేరలో కనిపించని పార్టీలో చేరి రోజుకోమాటాడడం సమంజసంగా లేదని అన్నారు. సొంతఅన్నపై ద్వోజమెత్తి సిఎం స్థానం సంపాదించుకొలేవు అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీ కృష్ణారావు, పట్టణపార్టీ అధ్యక్షుడు చోడిగంజిరమేషనాయుడు, శంబంగిసోదరుడు వేణుగోపాల నాయుడు, పాలవలస ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు స్థలం ఇచ్చేయందకు చర్యలుతీసు కొంటా



బొబ్బిలి, జనవరి26ప్రభాతవార్త

నియోజకవర్గమాజీ సైనికులు 75వ గణతంత్ర దినోత్సవం గౌరవ అధ్యక్షులు మరడ అప్పారావు కోశాదికారి విన్ శర్మ ఐఓబి బ్యాంకు మేనేజర్ బదరీ నారాయణ జాతీయ జండా ఆవిస్కరించారు. ఈకార్యక్రమంకు అధ్యక్షులు రెడ్డిదామోదరరావు, హనరీ కెప్టెన్ జిపుల్లయ్య మనమంతా ఐక్యంగా ఉండి దేశ సేవ చేసామో ఇప్పుడు మన కుటుంబాలతో హాయగాఉండాంటే మనమంతా కలిసికట్టుగా మన హక్కులు సాదించాలని అన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు కు జాతీయ జండాబహుకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మీకార్యలయ స్థలం ఇచ్చేయందుకు నావంతు శతవిధాల కృషిచేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో శంబంగి వేణుగోపాలనాయుడు , ఇతర మాజీ సైనిక సోదరులు పాల్గొన్నారు.

## 75 గణతంత్ర దినోత్సవంలో బొబ్బిలి

బొబ్బిలి, జనవరి26ప్రభాతవార



75గణతంత్ర దినోత్సవం బొబ్బిలి తాహాశీల్దార్ కార్యాలయంలో ................ తాహాశీల్దార్ దోలరాజేశ్వరావు ఆవిస్కరించారు, ముఖ్యఅతిదిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో త్యాగదనులు పుణ్యఫలమే నేటి గణతంత్ర దిననోత్సవ శోబ అన్నారు. మనకు ముందు ప్రభుత్వం అన్ని సమస్యలు ఎప్పటికప్పుడు పర్కిరించే మన ముఖ్యమంత్రి ప్రజల కోసం ఎంతో సేవస్తేన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో డిటి సాయుకృష్ణ, ఆర్ కళ్యాణి చక్రవర్తి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వఆసుపత్రిలో......

ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరడెండెంట్ గేదిలశశిభూషనరావు జాతీయ జండా ఆవిస్కరించి వందన సమర్పణ చేసారు. ముఖ్యఅతిగా విచ్చేన ఎమ్మెల్యే గణతంత్రయ యొక్క విషిష్టతను తెలియజేసి ఆసుపత్రి అభివృద్ధి డాక్టర్లు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో డాక్టర్ గుల్ల రామనరేష్, ఇతర డాక్టర్లు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఆఫీసులో .....

కమీషనర్ ఎస్ శ్రీనివాసరావు జాతీయ జండా ఆవిస్కరించారు.అనంతరం ముఖ్యఅతిగా విచ్చేన చైర్మన్ సావు వెంకట మురళీకృస్ణారావు, వైస్‌చైర్మన్ చెలికానిమురళీకృష్ణా మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపిడిఓ ఆఫీసులో ఎంపిడిఓ రవికుమార్ జాతీయ జండా ఆవిస్కరించారు. అనంతరం ముఖ్యఅతిగా విచ్చేసిన ఎంపిపి శంబంగి లక్ష్మి మాట్లాడుతూ గణతంత్రదినోత్సవం యొక్క ప్రాదాన్యత తెలియజేసారు. మండలం అభివృద్దికి మీరంతా కష్టపడి పనిచేయాలఅని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో ఇఓఆర్‌డి అల్లు బాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.


## తాను టిక్కెట్ రేసులో ఉన్నానంటున్న సవరపు జయమని

పార్వతీపురం, జనవరి 26 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లాలో నేటి వరకు ఎమ్మెల్యే టిక్కెట్లు ఖరారు కాకపోవడంతో రోజు రోజుకి రాజకీయ వేడి పెరిగిపోతుందని చెప్పవచ్చు. అలాగే సిట్టింగ్‌ల్లో ఆందోళన ఆశావహుల్లో ఉత్సాహం పెరుగుతుండటాన్ని నియోజవర్గ ఓటర్లు ఆసక్తికరంగా గమనిస్తున్నారు. అన్నది చెప్పకోక తప్పదు. టిడిపి విషయానికొస్తే సాలూరు, పాలకొండలపై ఇంకా చర్చలు ఒక కొలిక్కి రాలేదన్నది నిజం. వైసిపి విషయానికొస్తే నాలుగు నియోజవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేకే టికెట్ ఇచ్చే అవకాశం ఉన్న అధికారికంగా ఏ ప్రకటన వెలువడల ఏదు. కాబట్టి ఆశావాహులు తమకి అవకాశం ఉందని దీనిని ఎవరు కాదనలేరని అంటున్నారు. వీటిన్నింటిలో వైసిపికి సంబంధించి పార్వతీపురం నియోజకవర్గంలో ఆశావహులు మధ్య పోటీ ఎక్కువగా ఉండటంతో ప్రస్తుతానికి జిల్లాలో ఇదే విషయం హాట్ టాఫిక్‌గా మారింది. అభ్యర్థుల విషయానికొస్తే ప్రస్తుత ఎమ్మెల్యే అలజంగి జోగారావు తనకే టికెట్ అని సోషల్ మీడియాలోల కనిపిస్తున్న అదిష్టానం ఇంతవరకు అతని పేరు ఖరారు చేయకపోవడంతో ఆశావహులు తమకు ఎందుకు టిక్కెట్ ఇవ్వాలో గట్టిగా తమ వాదనని అదిష్టానానికి వినిపించాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తుంది. అభ్యర్థులు విషయానికొస్తే ఇటీవలే టిట్కోచైర్మన్ జమ్మాన ప్రస్నకుమార్ విలేకర్ల సమావేశంప ఎట్టి 2019 ఎన్నికల్లో అదష్టానంతనకి 2024లో తప్పక టిక్కెట్ ఇస్తారని మాట ఇచ్చిందని చెప్పిన విషయం తెలిసిందే. ఇకపోతే పార్వతీపురం మన్యం జిల్లా విజిలెన్స్ మానటరింగ్ కమిటీ, ప్రేవేన్స్ ఆఫ్ అట్రాసిటీ యాక్ట్ మెంబర్ సవరపు రామారావు బార్య మాజీ ఎమ్మెల్యే సవరపు జయమని మాట్లాడుతూ తాను వైసిపి ఎమ్మెల్యే టిక్కెట్‌కు అర్హురాలేనని అంటున్నారు. తాను గతంలో పార్వతీపురం ఎమ్మెల్యేగా పార్వతీపురానికి ఎంతో చేశానని, అది ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకున్నారని తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎటువంటి అవినీతికి పాల్పడలేదన్నారు. జగనన్న ప్రభుత్వ ఎస్.సి పక్షపాతి అన్న విషయం అందరికీ తెలుసునని ఎస్సీ మహిళగా తాను టిక్కెట్ ఆశించడంతో తప్పులేదని అన్నారు. చివరిగా అదిష్టానం మాటే తనకు శిరోధార్యమన్నారు. టిక్కెట్ ఎవరికిచ్చినా అందరం కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామన్నారు.

## ఎన్నికలకు సమాయత్తం కండి



గజపతినగరం, జనవరి 26 ప్రభాతవార్త

రాబోయే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలకు బిజెపి శ్రేణులు సమాయత్తం కావాలని బిజెపి జల్లా పార్టీ ఇన్‌చార్జి రామరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన సామవేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మనం ఒంటరిగా ఎన్నికల బరిలో దిగనున్నామని, ఇందుకు పార్టీ అధిష్టానం కూడా సిద్దపడుతుందని తెలపిఆరు. ఈ ఒంటరి పోరాటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉండాలన్నారు. పార్టీ నాయకులు సూచన మేరకే ఒంటరి పోరాటానికి అదిష్టానం మండల అధ్యఒఉడు నానిబాబు, గజపతినగరం మండల అధ్యక్షుడు ఏడుకొండలు, జిల్లా ఎస్సీ మోర్చ వైస్ ప్రెసిడెంట్ పోగిరి గౌరీ, కో కన్వీనర్ దుర్గాప్రసాద్, జిల్లా యువ మోర్చ అధ్యక్షుడు నవీన్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రామారావు, మండలాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా 75వ గణతంత్ర దినోత్సవ రెపరెపలు



ఇచ్ఛాపురం, జనవరి 26 ప్రభాతవార్త

వాడవాడలా 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలు రెపరెపలాడాయి. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ ఎన్.రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, కౌన్సిలర్లు మధుమూర్తి, జగన్, తేజ, తదితరులు పాల్గొన్నారు. బాపూజీ ఒరియా లైబ్రరీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో 6వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి పరపటి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రవీంద్రభారతి స్కూల్‌లో కెజిహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉలాల కోదండరాం జాతీయ జెండా ఆవిష్కరించారు. 7వ వార్డు మున్సిపల్ ఒరియా పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి పాల్గొన్నారు. ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం విశ్వనాధం జాతీయ జెండా ఆవిష్కరించారు. 69 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్‌లో బ్రాంచ్ మేనేజర్ ఎంఎస్ఆర్ మూర్తి జెండా ఆవిష్కరించారు. కె.శాసనాం పాఠశాలలో ఎంపీపీ బోర పుష్ప జెండా ఆవిష్కరించారు. కారంగి మోహనరావు తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ ఈశ్వరరావు జెండా ఆవిష్కరించారు. వి.కె.పి ఫంక్షన్ హాలు వద్ద బిజెపి జిల్లా కార్యదర్శి వి.కె.ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ జెండా ఆవిష్కరించారు. జనసేన పార్టీ కార్యాలయంలో దాసరి రాజు జెండా ఆవిష్కరించారు. మాజీ సైనికోద్యుగుల కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో టౌన్ ఎస్సై కె.గోవిందరావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం జోహార్‌ఖాన్, సయ్యద్ సుల్తానా, ట్రస్టీ రమణమూర్తి, మేనేజర్ ప్రమోద్, పాల్గొన్నారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. టౌన్ ఎస్సై కె.గోవిందరావు విజేతలకు బహుమతులు అందజేశారు. స్టేట్‌బ్యాంక్ వి.కె.పేట బ్రాంచ్ వద్ద బ్రాంచ్ మేనేజర్ సాహు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐ ఇమ్మాన్యుయెల్ రాజుకు పోలీస్ సేవాపతకం

ఇచ్ఛాపురం, జనవరి 26 ప్రభాతవార్త



స్థానిక సిఐ టి.ఇమ్మాన్యుయెల్ రాజుకు రాష్ట్ర పోలీస్ సేవాపతకం లభించింది. ఆయన గతంలో విశాఖపట్నంలో ఉత్తమ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా సేవలందించినందుకు గాను ఇటీవల అవార్డు పొందారు. మరోసారి రిపబ్లిక్‌డే సందర్భంగా సేవాపతకం లభించింది. విశాఖ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టర్ మల్లికార్జున్, నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యర్‌లు ఈ పతకాన్ని అందజేశారు. స్థానిక సర్కిల్ పోలీసులు, సిబ్బంది, అధికారులు, స్థానికులు కృతజ్ఞులు తెలియజేశారు.

## మాజీ సైనికోద్యోగి ఔదార్యం



ఇచ్ఛాపురం, జనవరి 26 ప్రభాతవార్త

స్థానిక దక్కతవీధికి చెందిన రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్ దక్కత సుమన్‌రెడ్డి సురంగిరాజా మైదానంలో సుమారు 4లక్షల రూపాయల వ్యయంతో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ జిమ్‌ను అంతర్‌రాష్ట్ర క్రికెట్ క్రీడాకారిణి దట్టి నిఖితసాయి చేతుల మీదుగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికోద్యోగులు అనపాన నారాయణస్వామిరెడ్డి, ఎం.హరి, జనసేన నాయకులు దాసరి రాజు, బత్తుల వెంకటరమణ, చాట్ల లోహిదాసు, తిప్పన లక్ష్మణరెడ్డి, నాగరాజు, మురళి, ఎఇ గోవిందరావు, న్యాయవాది భగవాన్‌దాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ అప్పారావుకు మరోసారి అవార్డు

ఇచ్ఛాపురం, జనవరి 26 ప్రభాతవార్త



స్థానిక ఎంఈఓగా పని చేస్తున్న కురమాన అప్పారావుకు మరోసారి అవార్డు వరించింది. రిపబ్లిక్‌డే దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో కలెక్టర్ శ్రీకేష్‌బి లాఠ్కర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంఈఓగా అవార్డు అందుకున్నారు. గతంలో ఒకసారి ఉత్తమ ఎంఈఓ అవార్డు అందుకున్న ఎంఈఓను ఉపాధ్యాయులు కృతజ్ఞులు తెలియజేశారు.



## ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

సీతంపేట,జనవరి 26 ప్రభాతవార్త

భారతదేశ 75వ గణతంత్ర వేడుకలను ఐటిడిఎ కార్యాలయంలో ఎంతో ఘణంగా నిర్వహించారు.ఐటిడిఎ పీవో కల్పనకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం ఐటిడిఎ కారా ్యలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఐటిడిఎ పీవో కల్పనకుమారి జాతీయజెండాను ఎగరవేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర ్భంగా వివిధ పాఠశాలలకు చెందిన గిరిజన విద్యార్ధిని,విద్యార్ధులు దేశభక్తి గీతాలకు ప్రదర్శనలిచ్చారు.అనంతరం ఐటిడిఎ పరిధిలోని పలు శాఖల్లో పనిచేస్తున్న 96మంది ఉద్యోగులకు పీవో ప్రశంసాపత్రాలు అందజేసారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఏపీవో రోస్‌రెడ్డి,డిడి అన్నపూర్ణ,టిడబ్ల్యు ఇఇ శ్రీనివాసరావు,డిప్యూటీ డిఇఒ లిల్లీరాణి పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

సీతంపేట,జనవరి 26 ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలని పాలకొండ తెదేపా నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయకృష్ణ అన్నారు.శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో యూనిట్ ఇన్‌ఛార్జ్,క్లస్టర్, బిఎల్ఎలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలన్నారు.ప్రతీ ఒక్క బూత్‌పరిధిలో గల కెఎస్ఎస్‌లు త్వరగా నమోదుచేయాలన్నారు.ఓటర్‌లిస్ట్‌లో ఉన్న ఫేక్ ఓట్ల తప్పుల్ని గుర్తించి వెంటనే వాటిని సరిచేసేందుకు పార్టీ ఆఫీస్‌కు,ఈఆర్ఓకు తెలియజేయాలన్నారు.ఈ సమావేశంలో మండలపార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం,ప్రధాన కార్యదర్శి అప్పారావు,క్లస్టర్ ఇంచార్జ్ చంద్రశేఖర్,సుబ్బారావు పాల్గొన్నారు.

**తెదేపా అధికారంలోకి రావడం ఖాయం..**

రానున్న ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని పాలకొండ తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ అన్నారు.శుక్రవారం మండలంలోని దేవానాపురం పంచాయతీ పరిధిలోని బంబదుగూడ గ్రామంలో బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తెదేపా విడుదల చేసిన మినీ మేనిఫెస్టో పై గ్రామంలోని గిరిజనులకు వివరించారు.ఈ సందర ్భంగా జయకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రం మళ్లీ అభివృద్ధి చెందాలంటే విజనరీ లీడర్ నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.వైకాపా ప్రభుత్వం వలన రాష్ట్రం అభివృద్ధిలో మరో ఐదేళ్ల ఏళ్లు వెనుకకు వెళ్లిందన్నారు.గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే బాబు అధికారంలోకి రావాలన్నారు.వైకాపా ప్రభుత్వతీరు పై ప్రజలు విసిగివేసారిపోయారన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాకు విదిర ఎన్నికల్లో,ప్రజలు ఓటు అనే ఆయుధంతో జగన్ ప్రభుత్వా ్నికి తగిన బుద్దిచెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగంలోని చట్టాలను గౌరవించాలి

### మండల పరిషత్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవం

మెళియాపుట్టి, జనవరి 26 ప్రభాతవార్త



భారత రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించే విధంగా ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీడీఓ చంద్రకుమారి అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఎంతో మంది అమరవీరులు త్యాగాలు చేశారని వారిని స్మరించుకోవడం మన ధర్మం అని అన్నారు. విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో ఎంఈఓ దేవేంద్రరావు, ఎంఈఓ 2 పద్మనాభరావు, పీఆర్ ఏఈ ఆనంద్, ఈవోపీ ఆదినారాయణ, పలువురు అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా తహశీల్దార్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవం తహశీల్దార్ సరోజిని జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాలు పిల్లల ద్వారా పాడించి ఈనాటి పిల్లలు రేపటి భావి భారత పౌరులని అన్నారు. ఎందరో మహనీయుల త్యాగఫలము ఈ గణతంత్ర దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## చింతాడ సంత ప్రధాన కేంద్రంగా గుట్టుగా పశువులు అక్రమ రవాణా!

### చోద్యం చూస్తున్న అధికారులు



ఆముదాలవలస, జనవరి 26 ప్రభాతవార్త

ప్రస్తుతం ఆవుల విక్రయాలకు గిరాకీ ఉండడంతో కొందరు గుట్టుగా వాటి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. వీటిని వివిధ ప్రాంతాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించి రూ.లక్షల్లో ఆదాయం పొందుతున్నారు. ఈ అక్రమంగా తరలిస్తున్న ఆవులను విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వీటిని అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ వ్యాపారం పెద్ద ఎత్తున జరుగుతున్నా అధికారులు చూసి చూడనటుగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు గాను వీరికి భారీగా ముడుపులు అందుతతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఆమదాలవలస మండలంలోనిరామచంద్రాపురం, వంజంగి, కె.మన్నయ్యపేట, శ్రీకాకుళం మండలంలో అలికాం, ఎఫ్‌సిఐ గోదాం, సిలగాం, సింగివలస, వాకలవలస, మందగిరిపేటతోపాటు సరుబుజ్జిలి మండలంలో రొట్టవలస, పురుషోత్తపురం,పాలవలస, బూర్జ మండలం కొల్లివలస, మదనాపురం తదితర గ్రామాల్లో తక్కువ ధరలకు కొనుగోలు చేసి చింతాడ సంత ప్రధాన కేంద్రంగా రాత్రి వేళల్లో లారీల్లో, వ్యాన్‌లలో రోజు వందల సంఖ్యలో తరలిస్తున్నారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆవులను చింతాడ సంతలో ఉంచుతున్నారు. అనంతరం సుదూర ప్రాంతాల్లోని వ్యాపారులతో ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. చింతాడ సంత నుంచి రాత్రి వేళల్లో లారీలు, వ్యాన్‌లలో తరలిస్తున్నారు. ఈ ఒప్పందం మేరకు రూ.లక్షల్లో నెలకు ఆదాయం పొందుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఈ చింతాడ సంత ప్రధాన కేంద్రంగా పశువుల అక్రమ రవాణా జరుగుతున్నా సంబంధిత అధికారులు అటుగా చూడడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. శనివారం చింతాడ సంతత జరుగుతుండడంతో హైదరాబాద్, కర్నూలు, విశాఖపట్నం, విజయవాడ పలువురు వ్యాపారస్తులు ఆమదాలవలస, శ్రీకాకుళం లాడ్జీల్లో ఉండి వ్యాపారస్తులతో ఒప్పందాలు చేసుకుని పశువులను అక్రమ రవాణా చేస్తున్నారు. ఈ పశువుల అక్రమ రవాణాకు సూత్రధారి చింతాడ గ్రామానికి చెందిన వ్యక్తి. చింతాడ సంతకు వచ్చిన వ్యాపారస్తులందరు సిండికేట్‌గా ఏర్పడి పశువులకు తక్కువ ధరకు కుదుర్చుకుని పాడి రైతులను మోసం చేస్తున్నారని పలువురు పరిసర ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. శనివారం జరిగిన చింతాడ సంతలో మున్సిపల్ అధికారులు సంతలో ఆవులకు, మేకలకు, కోళ్లకు ఆశీలు వసూలు చేస్తుంటారు. అలాగే చింతాడ సంతకి కూతవేటు దూరంలో వార్డు సచివాలయం అధికారులు ఉంటారు. ఇంత మంది ఉన్నప్పటికి శనివారం వేకువజామున 5 గంటల నుంచి 10 గంటల్లోపు సుమారు 50 వ్యానులలో అధికంగా ఆవులు తరలిస్తున్నారు. మిగతా వాటిని కొనుగోలు చేసి అర్ధరాత్రి 12 గంటల తర్వాత చింతాడ సంతలో చెట్లు కింద ఉంచి వేకువజామున ఈ పశువుల అక్రమ రవాణా గుట్టుగా జరుగుతుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు ఇక్కడ జరుగుతున్న పశువుల అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలని భజరంగ్‌దళ్ సభ్యులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## భారత గణతంత్ర వేడుకల్లో కూన శ్రీలత ప్రదర్శన

ఆమదాలవలస, జనవరి 26 ప్రభాతవార్త



75వ గణతంత్ర వేడుకలలో భాగంగా దేశ రాజధాని న్యూఢిల్లీ నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణ వేడుకలలో ఆమదాలవలస పట్టణానికి చెందిన కూన శ్రీలత కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. కూచిపూడి నృత్య విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం నృత్యంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చదువుతున్న శ్రీలత అక్కడ నాట్యాచార్యులు డాక్టర్ యేలేశ్వరపు శ్రీనివాసులు నృత్య సారధ్యంలో ఈ ప్రదర్శనకు ఎంపికయ్యారు. గణతంత్ర వజ్రోత్సవ వేడుకలలో భాగంగా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రముఖ నృత్య కళాకారిణులతో ఢిల్లీలో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన కూన శ్రీలత ఈ ప్రదర్శనలో పాల్గొనడం పట్ల శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఇతర ప్రముఖులు అభినందించారు.

## అర్హులందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు : సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు



ఆమదాలవలస, జనవరి 26 ప్రభాతవార్త

గ్రామాల్లో ఉన్న అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఉచితంగా ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయడం జరుగుతుందని కట్టచార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. శుక్రవారం గ్రామంలో ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజలందరికీ ఆరోగ్యశ్రీ కార్డులతో పాటు కార్పోరేట్ వైద్యం అందించారని అన్నారు. వైకాపా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో ముందుకు పోతుందన్నారు. శాసనసభాపతి తమ్మినేని సీతారాం మండలంను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, తమ్మినేని పాపారావు, సుందరరావు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీకి నీటి సౌకర్యం

సంతబొమ్మాళి, జనవరి 26 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం లక్ష్మిపురం హుదూద్ ఇళ్లు సముదాయం సమీపంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీకి నీటి సౌకర్యం శుక్రవారం కల్పించారు. ఈ కాలనీ నిర్మాణానికి నీరు లేక లబ్ధిదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు దృష్టికి లబ్ధిదారులు తీసుకు రాగా సర్పంచ్ వెంటనే స్పందించారు. ఈ మేరకు రూరల్ వాటర్ స్కీమ్ జెఈ మధుతో సంప్రదించి ఆయన సహకారంతో వెంటనే నీటి సౌకర్యం కల్పించారు. దీంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

## గూనభద్ర ఆర్అండ్ఆర్ ఉపాధి క్షేత్ర సహాకునికి జిల్లా ఉత్తమ అవార్డు

కొత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త




కొత్తూరు మండలం గూనభద్ర ఆర్అండ్ఆర్ ఆపోజిట్ కాలనీ (పాడలి) పంచాయతీకి చెందిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్షేత్ర సహాయకులు పెదకోట ప్రసాదరావు ఉపాధిహామీ పనుల్లోను వేతనదారుల వేతనాల చెల్లింపులోనూ అందించిన సేవలకు గాను జిల్లా ఉత్తమ క్షేత్ర సహాయకులుగా పురస్కారం అందుకున్నట్లు గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖలకు చెందిన పలువురు అధికారులకు, సిబ్బందికి అవార్డులు, రివార్డులు, ప్రశంసాపత్రాలు అందిస్తున్న సంగతి పాఠకులకు తెల్సిందే. ఈ మేరకు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం డ్వామా పీడీ చేతుల మీదుగా జిల్లాస్థాయి ఉత్తమ క్షేత్ర సహాకులుగా ప్రశంసాపత్రం అందుకోవడం జరిగింది. పంచాయతీకి చెందిన పూర్వ గ్రామమైన పాడలి మిగులు భూముల్లో రైతులందరి పొలాల్లో పని చేయించడంతో పాటు పంచాయతీలో ఉన్న ఉపాధి కూలీలందరికీ వంద రోజులు పని కల్పించడంలో కీలకపాత్ర పోషించి అవార్డు అందుకున్న ప్రసాదరావును సర్పంచ్ పెదకోట సాధుబాబు గ్రామస్తులు అభినందించారు. ప్రశంసాపత్రం అందజేసిన జిల్లా అధికారులకు పంచాయతీ తరపున సర్పంచ్ సాధుబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వృత్తిలో చేరిన మొదటి సంవత్సరంలోనే అవార్డు అందుకోవడం పట్ల ఉపాధి సిబ్బంది, గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు నుంచి సర్వత్రా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## జ్ఞానజ్యోతి పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం




నరసన్నపేట, జనవరి 26 ప్రభాతవార్త

స్థానిక శ్రీజ్ఞానజ్యోతి స్కూల్ మారుతినగర్ 2 వారు నిర్వహించిన గణతంత్ర వేడుకలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా 400 అడుగుల భారీ జాతీయ పతాకంతో నరసన్నపేటలో ర్యాలీ నిర్వహించారు. 400 అడుగుల జాతీయ పతాకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో శ్రీజ్ఞానజ్యోతి స్కూల్ ప్రిన్సిపాల్ వెలమల భాస్కరరావు, కరస్పాండెంట్ బోర రామారావు, సెక్రటరీ తర్ర సత్యన్నారాయణ, డైరెక్టర్ పాగోటి లక్ష్మితో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పతాక ఆవిష్కరణతో ఘనంగా నిర్వహించారు.

## సమాచార శాఖలో పతాకావిష్కరణ చేసిన డిఐపిఆర్ఓ చెన్నకేశవరావు



శ్రీకాకుళం, జనవరి 26 ప్రభాతవార్త

75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవరావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ కె.బాలమాన్‌సింగ్, డివిజనల్ పిఆర్ఓ సత్యప్రసాద్, ఎఐఈ పుణ్యావతి, ఏవిఎస్ మురళీమోహన్ తదితర సిబ్బంది పాల్గొని జాతీయ పతాకానికి వందన సమర్పణ చేశారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం, జనవరి 26 ప్రభాతవార్త



వైభవంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ముఖ్యఅతిథిగా హాజరై పతాకావిష్కరణ చేసి పోలీసు దళాలు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని నివేదించారు. కార్యక్రమంలో కోటబొమ్మాళి మండలం తిలారు గ్రామానికి చెందిన స్వతంత్ర సమర యోధురాలు మంత్రి అప్పలరామయ్య భార్య అప్పల నరసమ్మకు దుశ్శాలువతో సత్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రవాణా, మత్స్య, వ్యవసాయ, పశుసంవర్ధక, విద్య, మహిళ, శిశు అభివృద్ధి సంస్థ విపత్తు స్పందన, అగ్నిమాపక, నీటిపారుదల, ఉద్యానశాఖ, గిరిజన సహకార సంస్థ, సీతంపేట సేంద్రీయ అటవీ వ్యవసాయ ఉత్పత్తులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏర్పాఉ చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను తిలకించారు. అనంతరం వివిధ శాఖల సంక్షేమ, అభివృద్ధి పథకాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన 254 మంది అధికారులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు జిల్లా కలెక్టర్ అందజేశారు.

**ప్రగతిని చాటి చెప్పిన ప్రగతి శకటాల ప్రదర్శన:**

పౌరసరఫరాలు, గృహనిర్మాణ, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, వైద్య ఆరోగ్య, 104, 108, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి సంస్థ, విద్య, జలవనరులు, జలజీవన్ మిషన్, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ విపత్తులు, అగ్నిమాపక శాఖలు ఆయా విభాగాల ప్రగతిని తెలియజేస్తూ శకటాల ప్రదర్శన అందరినీ ఆకర్షించాయి. శకటాల ప్రదర్శనలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ శకటానికి మొదటి స్థానం, గ్రామీణ అభివృద్ధి సంస్థ శకటానికి ద్వితీయ స్థానం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. సంబంధిత శాఖాధికారులకు కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. అలాగే టి.నీరజ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన నృత్య ప్రదర్శనలో ఆరు పాఠశాలలు పాల్గొనగా శ్రీకాకుళం న్యూ సెంట్రల్ స్కూల్ మొదటి బహుమతి, థింసా నృత్యానికి శ్రీకాకుళం సాంఘిక సంక్షేమ పాఠశాల ద్వితీయ స్థానం, కేజీబీవి పోలాకి తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.ఆర్.రాధిక, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, సీతంపేట ఐటిడిఎ పీఓ కల్పనాకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సెబ్ ఎస్పీ ఎన్.వి.మణికంఠ, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, ఎఎస్పీ తిప్పేస్వామి, టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్ అహ్మద్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, డివిజనల్ రెవెన్యూ అధికారి సిహెచ్ రంగయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి : ఎంజీఆర్

### పాతపట్నం సబ్ జైలులో జెండా ఎగురవేసిన మెజిస్ట్రేట్ ఎం.రోషిణి, ఎంజీఆర్



పాతపట్నం, జనవరి 26 ప్రభాతవార్త

పాతపట్నం సబ్‌జైల్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మెజిస్ట్రేట్ ఎం.రోషిణి, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు పాల్గొని ముందుగా జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఖైదీలను ఉద్దేశించి ఎంజీఆర్ మాట్లాడుతూ పరిస్థితుల ప్రభావం బట్టి ఏ ఒక్కరైనా తప్పులు చేస్తారని, ఇకనైనా సత్ప్రవర్తనతో మెలిగి కుటుంబం కోసం, దేశం కోసం పాటుపడాలని తెలిపారు. అనంతరం సబ్‌జైలులో క్రీడల్లో పాల్గొని గెలుపొందిన ఖైదీలకు బహుమతులు అందజేసి మిఠాయిలు పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఖైదీలకు పౌష్టికాహారం అందించడం కొరకు ఎటువంటి సహాయం కావాలన్నా తనను సంప్రదించాలని తెలిపారు. ఆయనతో పాటు పాతపట్నం తెదేపా మండల అధ్యక్షులు పైల బాబ్జితో పాటు నాయకులు, కార్యకర్తలు, ఎంజీఆర్ శ్రేణులు పాల్గొన్నారు.

## విక్టరీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

పాతపట్నం, జనవరి 26 ప్రభాతవార్త



విక్టరీ పాఠశాలలో 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు శంకరనారాయణ జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశ సంస్కృతి గొప్పదనం గురించి నాయకుల త్యాగాలు గురించి వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని హితవు పలికారు. డైరెక్టర్ అప్పారావు మాట్లాడుతూ మానసికంగా ధృడంగా వుండాలంటే శారీరక బలం అవసరం గనుక చిన్నతనం నుండే వ్యాయామం అలవాటు చేసుకోవాలని చెప్పారు. మరో డైరెక్టర్ తారకేశ్వరరావు ఆధ్యాత్మిక చింతన అందరూ అలవర్చుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. చిన్న పిల్లలు జాతీయ నాయకులు వేషధారణలో ఆకట్టుకున్నారు. ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పైల సుబ్బారావుకు నివాళులు

పాతపట్నం, జనవరి 26 ప్రభాతవార్త

స్వర్గశ్రీ పైల సుబ్బారావు 39వ వర్ధంతి కార్యక్రమం పాతపట్నం టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి మరియు తెలుగుదేశం కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులు పాల్గొని పైల సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్న క్యాంటీన్ వద్ద ఉచిత భోజనాలు పంపిణీ చేశారు.

## బ్యాంక్ మేనేజర్ వీరబాబుకు అవార్డు

బూర్జ, జనవరి 26 ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా శుక్రవారం శ్రీకాకుళంలో ఏపీజీవీబి బ్యాంక్ మేనేజర్ డి.వీరబాబుకు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్ చేతుల మీదుగా అవార్డు లభించింది. మండలంలోని గుత్తావల్లి బ్రాంచ్ మేనేజర్‌గా వీరబాబు బాధ్యతలు చేపట్టిన నుంచి ప్రజలకు వివిధ పథకాలపైన అవగాహన కల్పించారు. అంతేగాకుండా బీమా పథకంపై ప్రజలకు చైతన్యపర్చి బీమా పరిహారాన్ని అందించడంలో ప్రథమస్థానంలో నిలిచారు. బ్యాంకు ద్వారా ప్రజలకు రుణాలను అందించడం బీమా పథకాలలో ప్రజలకు భాగస్వామ్యం చేయడం తదితర కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నందుకు గాను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. అవార్డు రావడంతో బ్యాంకు సిబ్బంది, బ్యాంకు ఖాతాదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

# రెండోరోజు చెలరేగిన రోహిత్‌సేన



## ఆటముగిసే సమయానికి 421/7

## 175 పరుగుల ఆధిక్యంలో భారత్

**ఉప్పల్(హైదరాబాద్):** ఇంగ్లండ్‌తోజరుగుతున్న తొలిటెస్టులో భారత్ పట్టుబిగించింది. రెండోరోజు ఆటపూర్తయ్యేసరికే ఏడు వికెట్ల నష్టానికి 421 పరుగులుచేసిన భారత్ స్పష్టమైన ఆధిక్యం సాధించింది. మొత్తంగా తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది మంది బ్యాటింగ్‌చేయగా అందులో అశ్విన్‌మినహా మిగతా వారంతా రెండంకెల స్కోరుచేసారు. ముగ్గురు బ్యాటర్లు 80కిపైగా రన్స్‌చేసారు. భారత పిచ్‌లపై సత్తాచాటే లక్ష్యంతో ఏకంగా ముగ్గురు స్పెషలిస్టు స్పిన్నర్లను బరిలోకి దించిన ఇంగ్లీష్‌జట్టు రెండోరోజు పూర్తిగా తేలిపోయింది. పార్ట్‌టైమ్ స్పినర్ జోరూట్ ఆజట్టుకు ప్రధాన బౌలర్‌గా మారాడు. యశస్విజైస్వాల్, శ్రీకర్‌భరత్‌ను ఔట్‌చేసాడు. మిగిలిన బౌలర్లు వికెట్లకోసం తీవ్రంగాశ్రమించారు. తామ్ హార్టీ 25 ఓవర్లలో 131 పరుగులు సమర్పించుకున్నాడు. రెహాన్ అహ్మద్ 23 ఓవర్లలో 105 పరుగులు ఇచ్చాడు. ఓవర్‌నైట్ స్కోరు 119/1తో రెండో రోజు ఆటప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది.

వన్డే తరహాలో బ్యాటింగ్‌చేస్తున్న యశస్విజైస్వాల్ 80 పరుగులుచేసాడు. మరొక నాలుగు పరుగులు మాత్రమే జోడించి రూట్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు వెళ్లాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెఎల్ రాహుల్ ఆచితూచి ఆడాడు. క్రీజులో ఉన్నంతసేపూ గిల్ పేలవమైన ఫామ్ కొనసాగించాడు. 66 బంతుల్లో 23పరుగులుచేసి ఔట్ అయ్యాడు. తర్వాత రాహుల్,శ్రేయస్ అయ్యర్, ఇంగ్లండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. అయితే లంచ్‌నుంచి వచ్చిన కాసేపటికే భారత్‌కు మరోషాక్ తగిలింది. భారీషాట్‌కు యత్నించి అయ్యర్ 35 పరుగులకు ఔట్ అయ్యాడు. తర్వాత రవీంద్ర జడేజా వీలుచిక్కినపుడల్లా బౌండరీలు కొడుతూ స్కోరు బోర్డు పరుగులు పెట్టించాడు. టీబ్రేక్‌కంటే ముందే భారత్ ఇంగ్లండ్ స్కోరును దాటేసి ఆధిక్యంలోకి వచ్చింది. టీబ్రేక్‌కు ముందు రాహుల్ 86 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. భారత్ 309/5 తో నిలిచింది.

ఈస్థితిలో జాగ్రత్తగా బ్యాటింగ్‌చేసిన రవీంద్రజడేజా శ్రీకర్‌భరత్ 41తో కలిసి ఆధిక్యం మరింత పెంచాడు. ఈక్రమంలోనే జడ్డూభయ్యా అర్థశతకం చేసాడు. స్వల్ప వ్యవధిలోనే భరత్, అశ్విన్ రనౌట్ కావడంతో భారత్ ఒకదశలో ఏడు వికెట్లనష్టానికి 358 పరుగులుచేసింది. ఇక జడేజాకు తోడయిన అక్షర్‌పటేల్ ఇంగ్లీష్ బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఇద్దరూ8వ వికెట్‌కు అజేయంగా 63 పరకుగులుజోడించారు.

దీనితో భారత్ రెండోరోజు ఆటముగిసేసమయానికి 421/7తో నిలిచింది. క్రీజులో రవీంద్రజడేజా 81, అక్షర్ పటేల్35 పరుగులతో ఉన్నారు. ప్రస్తుతం భారత్‌జట్టు 175 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో టామ్ హార్టీ రెండు, జోరూట్ రెండు, జాక్ లీచ్‌ఒకటి, రెహాన్ అహ్మద్ ఒకటి వికెట్లుతీసారు.



## సెమీస్‌లో జకోవిచ్‌కు షాక్

### ఇటలీ యువకెరటం జన్నిక్‌సిన్నర్ గెలుపు

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో మరోసంచలనం నమోదయింది. ప్రపంచ నంబర్‌వన్ నొవాక్ జకోవిచ్‌కు ఊహించని షాక్ తగిలింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్‌లో ఇటలీ కెరటం జన్నిక్ సిన్నర్ చేతిలో డిఫెండింగ్ ఛాంపియన్ అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. మెల్‌బోర్న్ పార్కులో జరిగిన హోరాహోరీపోరులో ఇటలీ యువకెరటం జన్నిక్‌సిన్నర్ చేతిలో ఓటమి చెందాడు. 6–1, 6–2, 6–7 స్కోరుతో సిన్నర్ గెలుపొందాడు. దాంతో ఈగ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెర్బియా స్టార్ జైత్రయాత్రకు బ్రేక్‌పడింది. సిన్నర్ దెబ్బతో 2195 రోజుల తర్వాత జకో తొలి ఓటమి ఎదుర్కొన్నాడు. పదిసార్లు ఛాంపియన్ అయిన జకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓ పెన్ ఆటగాడిగా 22 ఏళ్ల సిన్నర్ చరిత్ర సృష్టించాడు. రెండో సెమీఫైనల్ డానిల్ మెద్వెవేద్ అలెగ్జాండర్ జ్వెరేవ్‌లు తలపడతారు. ఈ మ్యాచ్ విజేతతో సిన్నర్ టైటిల్‌పోరులో తలపడతాడు. దాంతో ఈసారి కొత్త ఛాంపియన్‌ట్రోఫీ తీసుకోవడం ఖాయమయిపోయింది. ప్రతిష్టాత్మక డేవిస్‌కప్ టోర్నీలో కూడా సిన్నర్ జకోవిచ్‌కు ముచ్చెమటలు పట్టించాడు. అప్పుడుకూడా సెమీస్‌లోనే నంబర్‌వన్ నొవాక్ జకోవిచ్‌ను ఈస్టార్‌ప్లేయర్ ఓడించాడు. తద్వారా ఐటిపి ఫైనల్స్‌లో జకోచేతిలో ఎదురయిన ఓటమికి సిన్నర్ ప్రతీకారం తీర్చుకున్నాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్‌లో ఇటలీని విజేతగా నిలిపాడు. దాంతో నలభై ఏండ్ల తర్వాత ఇటలీ డేవిస్‌కప్ ఛాంపియన్‌గా అవతరించింది.

## షోయబ్ మాలిక్‌పై ఫిక్సింగ్ ఆరోపణలు!



**కరాచి:** పాకిస్థాన్‌మాజీ క్రికెటర్ షోయబ్‌మాలిక్ వివాదాల్లో చిక్కుకుంటున్నాడు. మ్యాచ్‌ఫిక్సింగ్ ఆరోపణలతో బంగ్లాదేశ్ ప్రీమియర్‌లీగ్ కాంట్రాక్టును నష్టపోయాడు. షోయబ్‌మాలిక్‌తో ఒప్పందాన్ని రద్దుచేసుకుంటున్నట్లు ఫ్రాంచైజీ ఫార్చ్యూన్ బరిషల్‌ప్రకటించింది. బంగ్లా లీగ్‌లో బరిషల్ ఫ్రాంచైజీ తరపున మాలిక్‌ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఖుల్నా రైడర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో షోయబ్ మాలిక్ ఆటపై తీవ్ర విమర్శలు వచ్చాయి. స్పిన్ బౌలింగ్‌లో ఆతడు ఒకే ఓవర్‌లో మూడు నోబాల్స్‌వేశాడు. దీనితో ఆతడు మ్యాచ్‌ఫిక్సింగ్‌తో ఇలాచేసి ఉంటాడనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. సాధారణంగా స్పిన్నర్లు నోబాల్స్ వేయడం చాలా అరుదుగా ఉంటుంది. కానీ ఒకే ఓవర్‌లోమూడు నోబాల్స్ వేయడం బంగ్లా ప్రీమియర్‌లీగ్‌లో కలకలం సృష్టించింది. నోబాల్స్ వివాదం నడుస్తున్న సమయంలో షోయబ్‌మాలిక్‌మెల్లగా జారుకున్నాడు. వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటున్నట్లు ప్రకటించి దుబాయ్‌కు వెళ్లిపోయాడని చెపుతున్నారు. మరోవైపు ఫార్చ్యూన్ ఆతడి కాంట్రాక్టును రద్దుచేసింది. షోయబ్ మాలిక్ ఆటపరంగానే కాకుండా వ్యక్తిగత నిర్ణయాలతోనూ విమర్శల పాలయ్యాడు. ఇటీవల మాలిక్ మూడో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇటీవలే సానియా మీర్జాను 2010లో ప్రేమించి పెళ్లిచేసుకున్న షోయబ్‌కు అప్పటికే రెండో వివాహం. తొలిభార్య ఆయేషా సిద్ధికితో విడాకుల తర్వాత సానియాను పెళ్లిచేసుకున్నాడు. ఇపుడు మళ్లీ పాక్‌ప్రముఖనటి సనాజావేద్‌ను మాలిక్ పెళ్లిచేసుకున్నాడు. ఆమెకు సైతం ఇది రెండో వివాహం కావడం గమనార్హం.



## వెస్టిండీస్ వుమన్ క్రికెటర్లకు ఫీజులు పెంపు!

**పోర్ట్ ఆఫ్ ప్రిన్స్:** వెస్టిండీస్‌క్రికెట్‌లో కొత్తశకం మొదలయింది. ఇకపై మహిళా క్రికెటర్లకు పురుషులతో సమానంగా మ్యాచ్‌ఫీజు చెరల్లిస్తారు. శుక్రవారం వెస్టిండీస్‌క్రికెట్‌బోర్డు, వెస్టిండీస్‌ప్లేయర్లఅసోసియేషన్ చరిత్రాత్మక ఒపనపందంచేసుకున్నాయి. రానున్న నాలుగేళ్లలో ఇరువురికీ సమానంగా సొమ్ములు చెల్లించేందుకు వెస్టిండీస్ బోర్డు సిద్ధమైంది. 2023 అక్టోబరు ఒకటినుంచి 2027 సెప్టెంబరు 30వరకూ ఈ ఒప్పందం అమలులో ఉంటుంది. జాతీయ అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడే మహిళా క్రికెటర్లకు ఇకపై సమాన ఫీజు చెల్లిస్తాం. కెప్టెన్లకు ఇతర సౌకర్యాలు కల్పిస్తాం. అంతర్జాతీయ వేదికలపై గెలిచిన ప్రైజ్‌మనీ, ప్రాంతీయ టోర్నీల్లో వచ్చిన నగదు బహుమతికి కూడా ఈ నియమం వర్తిస్తుంది. విండీస్ క్రికెట్‌లో ఇది చరిత్రాత్మకరోజు అని క్రికెట్‌పురోగతి దిశగా కీలకమైన అడుగు వేసామని, ఇకపై పురుష క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు ఒకే ఫీజు అమలుచేస్తామని, విండీస్‌బోర్డు అధ్యక్షుడు కిశోర్ షాల్లో అన్నాడు. భారత్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్‌బోర్డులు ఈక్వల్ పే రూల్‌ను అమలుచేస్తున్నాయి.

## సంతోషంతో కెవిన్ సింక్లెయిర్ గాల్లో పల్టీలు!



**బ్రిస్బేన్:** అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం మ్యాచ్ అంటే ఎవరికైనా స్పెషల్. బ్యాటర్ అయినా, బౌలర్ అయినా అందరికి మంచి ఉత్తేజం ఇస్తుంది. అర్ధసెంచరీ కొడితే హిటు. బౌలర్ అయితే వికెట్‌పడితే పట్టలేనంత సంతోషంతో ఉంటాడు. వెస్టిండీస్ బౌలర్లు అయితే తమదయిన స్టైల్‌లో సెలబ్రేట్ చేసుకుంటారు. తాజాగా కరీబియన్ యువ స్పిన్నర్ కెవిన్ సింక్లెయిర్ అచ్చం అదేచేసాడు. ఉస్మాన్ ఖవాజాను టెస్టుల్లో తొలివికెట్‌గా ఔట్‌చేసాడు. సంతోషంతో గాల్లో రెండు పల్టీలు కొటి సంబరాలుచేసుకున్నాడు. అర్థసెంచరీతో జోరుమీదున్న ఖవాజా 75 పరుగులవదనద కెవిన్ బౌలింగ్‌లో స్లిప్‌లో అలిక్ అథనాజే చేతికి చిక్కాడు. ఆక్షణం కెవిన్ గాల్లో తేలిపోయాడు.మైదానంలో పల్టీలు కొడుతూ సెలబ్రేట్‌చేసుకోవడం కెమేరాలో రికార్డయింది. ఆసీస్ గడ్డపై జరుగుతున్న తొలి టెస్టులో చిత్తుగా ఓడిన వెస్టిండీస్ రెండో టెస్టులో పోరాటంచేస్తోంది. రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ ఓపెనర్లు క్రెగ్ బ్రాత్‌వైట్, నరైన్‌చందర్‌పాల్‌లు ఆచితూచి ఆడుతున్నారు. ఒకరు మూడు మరొకరు నాలుగుపరుగులేచేసారు. ప్రస్తుతం విండీస్ 35 పరుగుల ఆధిక్యంలో ఉంది. అంతకుముందు ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఆధిక్యానికి మరో 22 పరుగులమొందే తొలి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసాడు. రెండోరోజు మూడో సెషన్‌లో 289 పరుగులవదనద నాథన్ లియాన్ తొమ్మిదవ ఇకెట్‌గా వెనుదిరగ్గానే ఆతడు ఇన్నింగ్స్ డిక్లేర్‌చేస్తున్నట్లు తెలిపాడు. ఇంకా 14 ఓవర్ల ఆట ఉన్నందున రెండుమూడు వికెట్లుతీసి విండీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాలని కమిన్స్ ఆలోచన. తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ 311 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే.

## పన్నుపరిమితి ఐదు లక్షలకు పెంచాలన్న డిమాండ్

### కొత్తబడ్జెట్‌లో నిర్మలమ్మ తాయిలాలపై ఆశలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ 2024–25ను సమర్పించనున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్రం ఈ సారి మధ్యంతర బడ్జెట్‌పై ఆచితూచి వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టిసారించడంతో పాటు పన్ను ప్రయోజనాల రూపంలో కొంత ఉపశమనాన్ని ప్రకటించాలని ప్రజలు భావిస్తున్నారు. ద్రవ్యలోటు, ద్రవ్యోల్బణాన్ని ఎలా నియంత్రిస్తారు అనే దానిపై అందరి దృష్టి ఉంది. ఈ సారి బడ్జెట్‌లో వీటిపై నిర్ణయాలు తీసుకుంటే సామాన్యులకు మేలు జరుగుతుందని చాలా మంది అభిప్రాయపడుతున్నారు అవేంటో చూద్దాం. ప్రస్తుత పన్ను శ్లాబ్‌లో వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు రూ.3 లక్షల ప్రాథమిక మినహాయింపు పరిమితి ఉంది. దీని అర్థం ఈ పరిమితి కంటే తక్కువ ఆదాయం ఉన్న వ్యక్తులు ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయవలసిన అవసరం లేదు. రాబోయే బడ్జెట్‌లో ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని కేంద్రం రూ.5 లక్షలకు పెంచాలని కోరుతున్నారు. ప్రభుత్వం స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.50వేలనుంచి రూ.లక్ష వరకు రెట్టింపు చేయాలని పన్ను చెల్లింపుదారులు భావిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పెరుగుతున్న జీవన వ్యయం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం కోసం ప్రామాణిక మినహాయింపు పరిమితిని రెట్టింపు చేయాలని వాదన కూడా ఉంది. భారత్ తన ఆర్థిక లోటు లక్ష్యాన్ని 50.7 బేసిస్ పాయింట్ల మేర అంటే దాదాపు రూ.9.07 లక్షల కోట్లు తగ్గించుకోవచ్చని అంచనా. కేంద్ర ప్రభుత్వం మూలధన వ్యయాన్ని కొనసాగిస్తూ సంక్షేమ వ్యయాన్ని పెంచడంతో పాటు గ్రామీణ ఉపాధి, గృహనిర్మాణంపై దృష్టిపెట్టే అవకాశం ఉన్నట్లు ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. అయితే ఈ సారి మధ్యంతర బడ్జెట్ కావడంతో ఈ మేరకు నిర్ణయాలపై కొంత సందిగ్ధం ఏర్పడనుందని కొందరు చెబుతున్నారు.




## 40శాతం వాటా సాధించిన బైజూస్ రంజన్..

**ముంబై, జనవరి 26:** బైజూస్‌కు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో పాటు చట్టపరమైన చర్యలు కంపెనీ విలువను అమాంతం పాతాళానికి తీసుకొచ్చాయి. కరోనా కాలంలో స్కూళ్లు మూతపడడం పెద్ద వ్యాపార అవకాశాన్ని కల్పించడంతో కంపెనీ విపరీతంగా కొత్త కొనుగోళ్లకు దిగింది. విదేశాలకు కూడా విస్తరించిన వేళ కంపెనీ లాభదాయకతను అందుకోవడంలో మాత్రం వెనక పడింది. దీంతో వేల సంఖ్యలో ఉద్యోగులను కూడా తొలగించిన విషయంవిదితమే. కొన్ని నెలల కిందట ఉద్యోగుల వేతనాలు చెల్లించేందుకు వ్యవస్థాపకుడు ఏకంగా తన సొంత ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టాల్సిన పరిస్థితికి కంపెనీ దిగజారింది. కంపెనీ వ్యాపారాన్ని నడిపించేందుకు అవసరమైన ఫండ్స్ లభించకపోవడంతో బైజూస్ అల్లాడిపోతోంది. ఈ వారం కంపెనీ తన 2022 ఆర్థిక ఫలితాలను అత్యంత జాప్యం తర్వాత ప్రకటించింది. వేగంగా విస్తరించాలని, మార్కెట్ విలువను పెంచుకోవాలని చేసిన అడ్వర్టైజింగ్, ప్రమోషన్ ఖర్చులు కంపెనీ వద్ద ఉన్న నగదు నిల్వలను వేగంగా కరిగించేశాయి. ఇలాంటి క్రమంలోనే మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్‌గ్రూప్ ఛైర్మన్ రంజన్‌భాయ్ రంగంలోకి దిగారు. వివాదంలో ఉన్న యుఎస్ ఆధారిత డేవిడ్‌సన్ కెంప్‌నర్ కేపిటల్ మేనేజ్‌మెంట్ ఆకాష్ ఎడ్యుకేషన్‌లో కలిగి ఉన్న నాన్–పెర్ఫార్మింగ్ బాండ్‌లను కొనుగోలు చేయడానికి బైజూస్ 2023లో దాదాపు రూ.1,400 కోట్లు పెట్టుబడిగా పెట్టారు. ఈ పెట్టుబడి ద్వారా ఆకాష్ షేర్లలో రంజన్ భాయ్ 40 శాతం వాటాను పొందారు. ప్రస్తుతం బైజూస్ క్యాష్ కౌ అయిన ఆకాష్ కంపెనీలో కీలక వాటాదారుగా మారడం మణిపాల్ సంస్థకు కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. వాస్తవానికి 2021లో ఆకాష్ ఇన్‌స్టిట్యూట్‌ని బైజూస్‌కు చెందిన బైజు రవీంద్రన్ 950మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. కానీ ఇప్పుడు రంజన్ భాయ్‌తో 750 మిలియన్ డాలర్ల విలువ అంచనా విలువతో షేర్ల మార్పిడి జరిపారు. ప్రస్తుతం రంజన్‌భాయ్ ఆకాష్ ఇన్‌స్టిట్యూట్‌లో 40శాతం వాటాతో అతిపెద్ద పెట్టుబడిదారుగా ఉన్నారు.




## వంటనూనె ధరలు తగ్గింపు దిశగా కేంద్రం..

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఉక్రెయిన్–రష్యా యుద్ధం తర్వాత పెరిగిన వంటనూనె ధరలు ఇప్పటికీ అధికంగానే కొనసాగుతున్నాయి. దేశ ప్రజలపై ధరల భారాన్ని తగ్గించేందుకు కేంద్రం రంగంలోకి దిగింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా కుక్కింగ్ ఆయిల్స్ రేట్ల తగ్గుదలకు అనుగుణంగా తమ ఉత్పత్తుల ధరలను తగ్గించాలని భారత ప్రభుత్వం వంట నూనె తయారీ సంస్థలను ఆదేశించింది. అయితే ఇది వెంటనే సాధ్యం కాదని వంట నూనెల కంపెనీలు ప్రభుత్వానికి వెల్లడించినట్లు నివేదిక ద్వారా తెలుస్తోంది. ఆవాల పంట కోతలు ప్రారంభమయ్యే మార్చి వరకు చిల్లర ధరల తగ్గింపు సాధ్యం కాదని పరిశ్రమల నిర్వాహ కులు పేర్కొన్నారు. అలాగే ప్రపంచంలోనే అత్యధికంగా వెజిటబుల్ ఆయిల్స్ దిగుమతి చేసుకునే దేశం భారత్ కావడం విశేషం. శుద్ధి చేసిన సోయాబీన్ ఆయిల్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై ప్రాథమిక దిగుమతి సుంకాన్ని గతేడాది జూన్‌లో 17.5శాతం నుంచి 12.5శాతానికి తగ్గించారు. ఇండియా ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా నుంచి పామాయిల్ దిగుమతి చేసుకుంటుంది. అర్జెంటీనా నుంచి సోయాబీన్‌తో సహా తక్కువమొత్తంలో క్రూడ్ సాఫ్ట్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటుంది. అలాగే దేశం ఉక్రెయిన్, రష్యా నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటోంది. సోయాబీన్, సన్‌ఫ్లవర్, పామాయిల్ వంటి నూనెలపై ఎంఆర్‌పిని అంతర్జాతీయంగా ధరలు తగ్గినంతగా తగ్గించలేదని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.



## విద్యుత్ వాహన రంగంపైనే చైనా కంపెనీల ఫోకస్: మస్క్

# వాణిజ్యం

**శాన్‌ఫ్రాన్సిస్కో, జనవరి 26:** అంతర్జాతీయ వాణిజ్యంపై నియంత్రణలు లేకపోతే, చైనా వాహన తయారీ సంస్థలు ఇతర దేశాల వ్యాపారాన్ని పూర్తిగా కొల్లగొడతాయని టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. పరోక్షంగా విద్యుత్ వాహన రంగంలో బివైడి వంటిచైనా సంస్థల నుంచి ఎదురవుతున్న పోటీని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు బివైడి ప్రణాళికలు రచిస్తున్న తరుణంలో ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. టెస్లాతో పోలిస్తే బివైడి తక్కువ ధరకే విద్యుత్ కార్లను తీసుకొస్తోంది. గత త్రైమాసికంలో టెస్లాను అధిగమించి అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించిన సంస్థగా నిలిచింది. పోటీని తట్టుకునేందుకు టెస్లా భారీస్థాయిలో ధరల్ని తగ్గించినప్పటికీ, అగ్రస్థానాన్ని నిలబెట్టుకోలేకపోయింది. చైనా కార్ల కంపెనీలు ఆ దేశం వెలువల మంచి విజయాన్ని అందుకుంటాయని అనలిస్ట్‌లతో జరిగిన సమావేశంలో మస్క్ అన్నారు. అంతర్జాతీయంగా వాణిజ్య నియంత్రణలు లేకపోతే ప్రపంచవ్యాప్తంగా ఇతర కంపెనీల వ్యాపారాన్ని అవి పూర్తిగా కొల్లగొడతాయని అభిప్రాయపడ్డారు. ఇతర సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకునేందుకు ఇప్పటికీ తమకు ఎలాంటి అవకాశాలు కనిపించడం లేదని మస్క్ అన్నారు. తమ



సూపర్‌ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ఇతర కంపెనీలతో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పూర్తిస్థాయి సెల్ఫ్ డ్రైవింగ్ టెక్నాలజీని సైతం ఆఫర్ చేయడానికి సుముఖంగా ఉన్నామన్నారు. తమకు మాత్రమే ప్రత్యేకమైన ఇతర సాంకేతికతల లైసెన్స్ ఇవ్వడానికీ వెనుకాడబోమని స్పష్టం చేశారు. స్వచ్ఛ ఇంధన విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కావాల్సిన సహకారం అందిస్తామన్నారు. టెస్లా కార్లకు చైనాలో క్రమంలో గిరాకీ క్షీణిస్తోంది. నాయకులు, అధికారులు ఈ కార్లను వాడడంపై ప్రభుత్వం ఆంక్షలు విధించడమే అందుకు కారణం. ఫలితంగా టెస్లా పలు దఫాల్లో ధరల్ని గణనీయంగా తగ్గించింది. అయినప్పటికీ బివైడి నుంచి ఎదురవుతున్న పోటీని మాత్రం అధిగమించలేకపోయింది. ఐరోపా దేశాల్లోనూ ధరల్ని కుదించాల్సి వచ్చింది.

## లక్ష అమ్మకాలు దాటిన 'మారుతి ఫ్రాంక్స్'

**ముంబై, జనవరి 26:** దేశీయ దిగ్గజ ఆటోమొబైల్ తయారీ కంపెనీ మారుతి సుజుకి ఇండియా తన ఫ్రాంక్స్ మోడల్ అమ్మకాలలో కీలక మైలు రాయికి చేరుకుంది. ఫ్రాంక్‌మోడల్ విడుదల చేసిన 10 నెలల కాలంలో రికార్డు స్థాయిలో దాదాపు ఒక లక్ష కంటే ఎక్కువ అమ్మకాలను నమోదు చేసినట్లు తాజాగా ప్రకటించింది. ఈ మోడల్‌ను కంపెనీ ఏప్రిల్ 24, 2023న ఇండియా మార్కెట్లోకి విడుదల చేసింది. కేవలం 10నెలల్లో లక్ష కంటే ఎక్కువ అమ్మకాలను జరిపి ఇండస్ట్రీ రికార్డుగా నిలిచిందని అధికారులు తెలిపారు. సెమీ కండక్టర్ కొరత ఉన్నప్పటికీ కూడా కస్టమర్లకు సమయానికి డెలివరీ చేశామని, ఈ మోడల్ కస్టమర్లలో ఎక్కువగా 35యేళ్ల లోపు వారే ఎక్కువగా ఉన్నారని కంపెనీ తెలిపింది. ఫ్రాంక్ ప్రస్తుతం ఎస్‌యువి మార్కెట్లో 12శాతం వాటాను కలిగిఉంది. ప్రారంభంలో మార్కెట్ వాటా 17 ఉండగా, ఇది 30 శాతానికి చేరుకుంది. ఇప్పటి వరకు కంపెనీ దాదాపు 9వేల యూనిట్ల ఫ్రాంక్ మోడళ్లను లాటిన్ అమెరికన్, ఆఫ్రికన్ మార్కెట్లకు ఎగుమతి చేసింది. అలాగే బాలెనో మోడల్‌అమ్మకాలు కూడా ఐదు శాతానికిపైగా పెరిగాయని అధికారులు పేర్కొన్నారు.




## అదానీపై హిండెన్‌బర్గ్ ఆరోపణలకు యేడాది

**ముంబై, జనవరి 26:** అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతోందంటూ అమెరికాకు చెందిన షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసి యేడాది గడిచింది. దేశ స్టాక్ మార్కెట్‌లో తీవ్ర కుదుపునకు కారణమైన ఈ ఉదంతంతో అదానీ గ్రూప్ కంపెనీ షేర్లు భారీ పతనాన్ని చవిచూశాయి. పదింటిలో ఇప్పటికీ ఏడు సంస్థల షేర్లు మునుపటితో పోలిస్తే దిగువనే ట్రేడవుతున్నాయి. స్టాక్ ఎక్స్ఛేంజీల డేటా ప్రకారం, హిండెన్‌బర్గ్ ఆరోపణలకు ముందు రూ.19.23 లక్షలకోట్ల వద్ద అదానీ గ్రూప్ మార్కెట్ విలువ రికార్డు గరిష్టానికి చేరింది. 2024 జనవరి 24న స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి ఈ విలువ రూ.14.52 లక్షల కోట్లుగా ఉంది. అంటే గరిష్టం నుంచి ఇంకా 24 శాతం పుంజుకోవాల్సి ఉంది. అదానీ గ్రూప్‌లోని మొత్తం పది నమోదిత సంస్థల్లో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ పవర్, అంబుజా సిమెంట్స్ షేర్ల ధరలు మాత్రమే మునుపటి స్థాయికి చేరాయి. గత యేడాది వ్యవధిలో అదానీ పవర్ 89శాతం, అదానీ పోర్ట్స్ 47శాతం, అంబుజా సిమెంట్స్ షేర్లు 5శాతం రాణించాయి. మిగిలిన కంపెనీల షేర్లన్నీ ఇంకా దిగువ స్థాయిల్లోనే ట్రేడవుతున్నాయి. 2024 జనవరి 24 ముగింపు ధరలను పరిగణనలోకి తీసుకుంటే అదానీ టోటల్ గ్యాస్ షేర్లు 74శాతం, అదానీ విల్మర్ 38శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 15శాతంచ అదానీ గ్రీన్ ఎనర్జీ 14శాతం, ఎన్‌డిటివి 6శాతం, ఎసిసి 4శాతం మేర పుంజుకోవాల్సి ఉంది. హిండెన్‌బర్గ్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన అదానీ గ్రూప్, ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడం కోసం పలు చర్యలు చేపట్టింది. రుణ వాయిదాలను ముందస్తుగానే చెల్లించింది. కొత్తగా నిధులను సమీకరించుకుంది. మరోవైపు హిండెన్‌బర్గ్ ఆరోపణలపై సెబి దర్యాప్తు, ఆరోపణలపై ఇతర సంస్థల విచారణ అవసరం లేదంటూ ఇటీవల సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యల వంటి పరిణామాలూ షేర్లు కనిష్టాల నుంచి పుంజుకోవడానికి దోహదం చేశాయి. హిండెన్‌బర్గ్ ఆరోపణలు గత యేడది వ్యవధిలో తమని మరింత దృఢంగా మార్చాయని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు. ఈ అనుభవం తమకు విలువైన పాఠాలు నేర్పిందని తాజాగా ఒక నివేదిక పేర్కొన్నారు. సాధారణంగా షార్ట్ సెల్లర్ల ఆరోపణలు కేవలం ఫైనాన్షియల్ మార్కెట్లకు మాత్రమే పరిమితమవుతాయన్నారు. కానీ అదానీ గ్రూపుపై వచ్చినవి మాత్రం రాజకీయ రంగు కూడా పులుముకున్నాయని ఆరోపించారు. నిరాధార ఆరోపణల వల్ల వేలాదిమంది రిటైల్ ఇన్వెస్టర్లు నష్టపోవడం తనను తీవ్రంగా బాధించిందని గౌతమ్ అదానీ అన్నారు. తమపై ఆరోపణలు గుప్పించిన వారి ప్రణాళికలు పూర్తిస్థాయిలో విజయవంతం కాలేదన్నారు. లేదంటే దేశంలో చాలా కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, విద్యుత్ ప్రాజెక్టులపై పెను ప్రభావం ఉండేదని వ్యాఖ్యానించారు. ఇలాంటి దాడులు తమకు కొత్త కాదని, ఇకపై

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.